ప్రజాస్వామ్యానికి చేటు కాలం
చట్టసభల్లో నియంతృత్వ పోకడలు
- ప్రభుత్వ జేబు సంస్థలుగా ఈసీ, కాగ్
- బీజేపీలోనూ పెరుగుతున్న సీల్డ్ కవర్ సంస్కృతి

వివరాలు 3లో..

హైదరాబాద్ 'షాన్' నుమాయిష్ షురూ
తొలిసారి ఎగ్జిబిషన్‌లో శాఖాహారం రెస్టారెంట్
- ముఖ్యమంత్రి చేతులమీదుగా జనవరి 1 నుంచి ప్రారంభం
- అవసరమైతే ఫ్రీగా మాస్కులు అందిస్తాం : మంత్రి శ్రీధర్‌బాబు



13లో..

ఖేల్ రత్న, అర్జున అవార్డులు వెనక్కి...
ప్రధాని మోడీకి ఇచ్చేందుకు బయలుదేరిన రెజ్లర్ వినేష్ ఫోగట్
- మార్గమధ్యంలో అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపైనే బైఠాయించిన పోగట్, రెజ్లర్లు



వివరాలు 13లో..

పీకల్లోతు నష్టాల్లో విద్యుత్ రంగం
అప్పుల్లో ఉన్న పవర్ సెక్టార్‌ను అధిగమించి ముందుకు పోతాం
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- భద్రాద్రి పవర్ ప్లాంట్ సందర్శన



13లో..

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 31-12-2023
సంపుటి : 9 | సంచిక : 360 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + సోపతి (వెలలో) | వెల : 8.00



మీడియా
అతిపెద్ద వ్యాపారం
80 శాతం ప్రజల సమస్యలకు మినహాయింపు
- ప్రభుత్వ వైఫల్యాలను మీడియా ప్రశ్నించటం లేదు
- ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు దాపురించాయి
- బిల్లులు ఆమోదించుకునేందుకు ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్
- బ్రిటిష్ పాలన నాటి అసమానతలు పునరావృతం
- సహజ వనరులు కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు
- అందుకే కార్పొరేట్ల సంపదలో భారీ పెరుగుదల
- 'ఐలు' అఖిల భారత మహాసభలో పాలగుమ్మి సాయినాథ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో మీడియా అతిపెద్ద వ్యాపారంగా మారిందని ప్రముఖ పాత్రికేయులు, రామన్ మెగాసెస్ అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాథ్ అన్నారు. ప్రధాన స్రవంతి మీడియా కార్పొరేట్ల చేతుల్లో ఉందని, అందువల్ల ఆ మీడియా 80 శాతం ప్రజల సమస్యలను రిపోర్టు చేయకుండా మినహాయిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను కూడా మీడియా ప్రశ్నించటం లేదని అన్నారు. కలకత్తాలోని హౌరాలో జరిగిన ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) 14వ అఖిల భారత మహాసభలో పాలగుమ్మి సాయినాథ్ శనివారం ప్రసంగించారు. న్యాయవాదులు, జర్నలిస్టుల మధ్య దగ్గర సంబంధం ఉందనీ, చాలా మంది జర్నలిస్టులు న్యాయవాదులేనని అన్నారు. భగత్ సింగ్, మహాత్మాగాంధీ, బిఆర్ అంబేద్కర్ వంటి వారు గొప్ప జర్నలిస్టులని తెలిపారు. దేశంలో ప్రస్తుత పరిస్థితులు 1975 నాటి ఎమర్జెన్సీ పరిస్థితులను పోలి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు 146 మంది ఎంపీలను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేశారని, ఇలాంటి పరిస్థితులను గతంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీలు లేని సమయంలో ఎటువంటి ...6లో

ఐలు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బికాష్ రంజన్ భట్టాచార్య, పి.వి సురేంద్రనాథ్
వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.రాజేంద్ర ప్రసాద్
- ముగిసిన ఐలు 14వ అఖిల భారత మహాసభలు 6లో..

బడిలేని ఊరుండొద్దు
విద్యార్థుల్లేరనే నెపంతో మూసేసిన పాఠశాలలు తిరిగి తెరవాలి

మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు
- బదిలీలు, పదోన్నతుల అవాంతరాలపై దృష్టిసారించాలి
- ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ప్రత్యామ్నాయాలు అన్వేషించాలి
- ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక్కో స్కిల్ యూనివర్సిటీ
- విద్యా, పరిశ్రమలు, కార్మిక కార్యదర్శులతో కమిటీ : విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పంచాయతీలన్నింటిలో బడి ఉండాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బడి లేని ఊరు రాష్ట్రంలో ఉండొద్దని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం విద్యాశాఖపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సీఎంవో అధికారులు శేషాద్రి, షా-నవాజ్ కాసీం తదితర అధికారులు పాల్గొన్నారు. 'రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైనా, మారుమూల తండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే. ఏ ఒక్క బాలుడుగానీ, బాలికగానీ చదువు కోసం ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దు. విద్యార్థుల్లేరనే నెపంతో మూసేసిన అన్ని పాఠశాలలనూ తెరిపించాలి. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందే' అని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి వీలుగా మెగా డీఎస్సీ నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని గురించి అధికారులను సీఎం ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలనూ ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో ఉన్న అవాంతరాలపై దృష్టిసారించాలని సూచించారు. బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలనీ, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. విద్యాలయాల విద్యుత్తు బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. విద్యాలయాలకు ...13లో

ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు రాజ్యాంగ హక్కు
- ప్రయివేటు వర్సిటీల్లో రిజర్వేషన్ల అమలుకు అసెంబ్లీలో చట్టం తెస్తాం : సీఎం 3లో..

ప్రజాపాలన దరఖాస్తుల అమ్మకాలపై సీఎం ఆగ్రహం
- ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో రేవంత్ వివరాలు 3లో..

అప్పు తెచ్చి కరెంటు ఇచ్చాం
కాంగ్రెస్‌కు పాలన చేతకావట్లేదు : మాజీ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'అప్పులు చేసి ప్రజలకు కరెంటు కష్టాలు తీర్చాం. దానిలో తప్పేముంది. కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాక, అప్పులు చేశామని మమ్మల్ని పదే పదే ఆడిపోసుకుంటున్నారు' అని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారంనాడిక్కడి బీఆర్ఎస్ శాసనసభా పక్ష కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చి ఇరవై ఐదు రోజుల పైనే అవుతుంది. పథకాలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తుంటే వీళ్ల అప్పులు... అప్పులు అని పాడిందే పాడుతున్నారు' అని విమర్శించారు. 'వీటిపై అసెంబ్లీలో శ్వేత పత్రాలు పెట్టారు. మేం సమాధానం చెప్పాం. డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నల్గొండ జిల్లా పర్యటనలో మళ్లీ అవే అప్పుల గురించి చెబుతున్నారు' అని ఆక్షేపించారు. అప్పు లేని రాష్ట్రాలు దేశంలోనే లేవు. దేశానికి అప్పు ఉంది అని చెప్పారు. 'కాంగ్రెసోళ్ల ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ అప్పులు అనే అన్నారు. అధికారంలోకి ...13లో

పోడు భూములకు పట్టాలివ్వండి
కౌలు రైతులకు రైతు భరోసా వెంటనే అమలు చేయాలి
- వ్యవసాయ కార్మికుల కనీస వేతన జీవోను సవరించాలి
- అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌కు సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పోడు భూములకు పట్టాలివ్వాలనీ, కౌలు రైతులకు రైతు భరోసాను అమలు చేయడంతో పాటు ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని ...3లో

జనవరి 22 కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది
అయోధ్య ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో మోడీ



అహ్మదాబాద్: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొద్ది రోజుల్లో ప్రారంభోత్సవం కానున్న రామమందిరం కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అయోధ్య పర్యటనలో ఉన్న ప్రధాని.. శనివారం రోడ్‌షో నిర్వహించి పునరాభివృద్ధి చెందిన అయోధ్య రైల్వే స్టేషన్‌ను ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా నిర్మించిన అయోధ్య విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాన మంత్రి ఉత్తరప్రదేశ్ కోసం అనేక అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేశారు. ప్రారంభోత్సవాలతో పాటు, కొత్త అమృత్ భారత్, వందే భారత్ రైళ్లను కూడా ప్రధాని మోడీ జెండా ఊపి ప్రారంభించారు. అయోధ్యలోని కొత్త విమానాశ్రయానికి ఋషి కవి 'మహర్షి వాల్మీకి' పేరు పెట్టారు. దీనిని 'మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం అయోధ్య ధామ్' అని పిలుస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

రాముడిని బీజేపీ అభ్యర్థిగా ప్రకటించడమే మిగిలింది..
బీజేపీపై సంజయ్ రౌత్ విమర్శలు..!



ముంబయి: ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ మరోసారి బీజేపీని టార్గెట్ చేశారు. రాముడి పేరుతో చాలా రాజకీయాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఇంకా మిగిలిన ఏకైక విషయం ఏంటంటే.. అయోధ్య లేదంటే మరేదైనా ప్రాంతం నుంచి రాముడిని తమ అభ్యర్థిగా బీజేపీ త్వరలో ప్రకటించనుందంటూ ...13లో

ప్రచారం పైనే మోజు!
ప్రజల సొమ్ముతో సెల్ఫీ బూత్‌లు
- గాలిలో దీపంలా ప్రయాణికుల భద్రత
- మోడీ ప్రచార వేదికలుగా రైల్వే స్టేషన్లు

రైల్వే స్టేషన్లకు ప్రతి రోజూ లక్షలాది మంది వస్తుంటారు. ప్రయాణించే వారు, వారికి వీడ్కోలు పలికేందుకు వచ్చే వారితో స్టేషన్లు అనునిత్యం కిటకిటలాడుతుంటాయి. రాజకీయ ప్రచారాలు ఆశించే వారికి రైల్వే స్టేషన్ల కంటే అనువైన వేదికలు ఎక్కడ లభిస్తాయి? అందుకే ప్రధాని మోడీకి, ఆయన ప్రభుత్వం సాధించిన విజయాలకు ప్రాచుర్యం కల్పించేందుకు ప్రభుత్వం రైల్వే స్టేషన్లను ఎంచుకుంది. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువేముంటుంది? రైల్వే స్టేషన్లే కాదు...విమానాలు కూడా ప్రభుత్వ ప్రచార కేంద్రాలుగా మారిపోయాయి.



న్యూఢిల్లీ : ప్రజల నుండి వసూలు చేసే పన్నులు, సుంకాలతోనే ప్రభుత్వాలు నడుస్తాయి. అయితే ఈ సొమ్ముకు ధర్మకర్తగా, జవాబుదారీగా వ్యవహరించాల్సిన పాలకులు దానిని పూర్తిగా విస్మరించి తమ స్వీయ ప్రచారం కోసం ఖర్చు చేస్తున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇందుకు ఉదాహరణ. ప్రజల సొమ్మును అది ఎలా ఖర్చు చేస్తోందో పరిశీలిస్తే...

ఉదాహరణకు రైల్వే శాఖనే తీసుకుందాం. భారతీయ రైల్వేలో 19 జోన్లు ఉన్నాయి. వాటిలో సెంట్రల్ రైల్వే ఒకటి. దాని కేంద్ర కార్యాలయం ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్‌లో ఉంది. ఒక్క సెంట్రల్ రైల్వే పరిధిలోని స్టేషన్ల ప్లాట్‌ఫారాల పైనే 20 శాశ్వత సెల్ఫీ బూత్‌లు ఏర్పాటు చేశారు. అందుకోసం ఒక్కో దానిపై రూ 6.25 లక్షల చొప్పున మొత్తం రూ.1.25 కోట్లు ఖర్చు చేశారు. వీటితో పాటు 32 తాత్కాలిక బూత్‌లను కూడా ఏర్పాటు చేశారు. ఒక్కో దానిపై రూ.1.25 లక్షలు వ్యయం చేశారు. అంటే మొత్తంమీద రూ.40 లక్షలు ఖర్చయ్యాయి. వీటన్నింటినీ ఎందుకు ఏర్పాటు చేశారో తెలుసా? ఈ సెల్ఫీ బూత్‌లలో ప్రధాని నరేంద్ర మోడీ లైఫ్-సైజుతో 3డీ మోడల్ కటౌట్లు ఉంటాయి. ఇకపై రైలు ఆలస్యంగా వస్తోందని ప్రయాణికులు విసుగు చెందాల్సిన అవసరమే లేదు. ఎంచక్కా మోడీ కటౌట్ వద్ద నిలబడి సెల్ఫీ దిగవచ్చు. ఫోన్ కెమేరాతో తీసిన ఆ దృశ్యాన్ని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసుకోవచ్చు. ఇదంతా మోడీకి ప్రాచుర్యం కల్పించేందుకు ఉద్దేశించినదేనని చెప్పాల్సిన పనే లేదు. ఇలా దేశంలోని రైల్వే స్టేషన్లన్నీ మోడీ ప్రచార వేదికలుగా మారబోతున్నాయి.

ఎన్ని ప్రమాదాలు జరిగినా...

రైల్వే స్టేషన్లలో సెల్ఫీ పాయింట్ల ఏర్పాటే ఇప్పుడు జాతీయ ప్రాధాన్యత ...13లో



త్వరలో అందుబాటులోకి 1050 బస్సులు
మంత్రి పొన్నం ప్రభాకర్
- 80 కొత్త బస్సులు ప్రారంభించిన మంత్రి, టీఎస్ఆర్టీసీ ఎమ్‌డి, మేయర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణలో త్వరలో 1050 ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీఎస్ఆర్టీసీ కొత్తగా 80 బస్సులను ప్రారంభించింది. ఇందులో 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని, 20 లహరి నాన్ ఏసీ బస్సులు ఉన్నాయి. ఈ కొత్త బస్సులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ విజయరెడ్డితో కలిసి శనివారం మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళలకు ఒక వరమన్నారు. ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రూ. 400 కోట్ల వ్యాయంతో 1050 నూతన బస్సులను కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆర్టీసీ చాలా బలోపేతం అయిందన్నారు. ప్రయాణికుల సంఖ్య మూడొంతులు పెరిగిందని ...13లో

వనభోజనాలు వద్దు

- ఆ సొమ్మును డిపోల్లో మౌలిక సౌకర్యాలకు ఖర్చు చేయండి
- 'మహాలక్ష్మి' సమస్యలు పరిష్కరించండి
- టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు వన భోజనాలు నిర్వహించాలనీ, దానికోసం నిధులు కేటాయిస్తూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆక్షేపించింది. ఆ సొమ్ముతో డిపోలు, బస్టాండ్లలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరింది. అలాగే బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించిన 'మహాలక్ష్మి' పథకం అమల్లో ఆర్టీసీ సిబ్బందికి ఎదురవుతున్న సమస్యల్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు అధ్యక్షతన శనివారం ఆన్‌లైన్ ద్వారా జరిగింది. దీనిలో ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన పలు సమస్యలు, వాటి పరిష్కారాలను చర్చించారు. అనంతరం సమావేశంలో వచ్చిన అభిప్రాయాలను యాజమాన్యం దృష్టికి తెచ్చేందుకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు వినతిపత్రం సమర్పించారు. టిమ్ మిషన్లలో గతంలో మాదిరి మహాలక్ష్మి టిక్కెట్‌లో గరిష్టంగా 9 టిక్కెట్లు వచ్చేలా సాఫ్ట్‌వేర్‌ను మార్చాలని కోరారు. టిక్కెట్ల జారీ అనేక రెట్లు పెరిగినందున టిమ్‌కు చార్జింగ్ సమస్య వస్తున్నదనీ, దీన్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత బస్ టిక్కెట్‌పై 'మహిళ' ఫోటో వచ్చేలా చేస్తే గుర్తించడం తేలికవుతుందనీ, అంతర్రాష్ట్ర సరిహద్దుల దగ్గర రెండు, మూడు సార్లు టిక్కెట్ ఇవ్వడం ఇబ్బందిగా ఉందనీ, పూర్తి డెస్టినేషన్‌లో తెలంగాణ వరకు జీరో టిక్కెట్, అక్కడి నుంచి డబ్బుతో కూడిన టిక్కెట్లు ఒకేసారి వచ్చేలా చేయాలని కోరారు. పెరుగుతున్న మహిళా ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, మండల కేంద్రాలకు ఎక్కువ ట్రిప్‌లు నడపడం ద్వారా ఎక్కువ ఫ్రీక్వెన్సీతో బస్సులు అందుబాటులోకి తీసుకురావచ్చని జనరల్ బాడీ సమావేశంలో అభిప్రాయపడ్డారు. సిబ్బందిపై గతంలో కంటే పనిభారం బాగా పెరిగిందనీ, అందువల్ల సింగిల్ క్రూ డ్యూటీలను స్ప్రెడ్ ఓవర్ డ్యూటీలుగా, నైట్ అవుట్‌లను రెండు సర్వీస్ డే అవుట్‌లుగా మార్పు చేయాలని సూచించారు. మహాలక్ష్మి అమల్లో ఏపీ గుర్తింపు కార్డుల్ని అనుమతిస్తారనే విషయాన్ని విస్తృత ప్రచారం చేయాలనీ, ఏబీఓ వ్యవస్థ ద్వారా గ్రామ సభలు నిర్వహించి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వాటితో పాటు ఆర్టీసీ కార్మికుల ఇతర సమస్యలను కూడా వినతిపత్రం పేర్కొని సంస్థ ఎమ్‌డీకి సమర్పించారు.

నకిలీ మందుల గుట్టు రట్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నకిలీ మందుల గుట్టు రట్టు చేసింది. హైదరాబాద్ మూసాపేటకు చెందిన రామ్స్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీలో తయారు చేస్తున్న నకిలీ యాంటీ అల్సర్ మందులను అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఈ మేరకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. పంజాబ్‌కు చెందిన ఈ కంపెనీ కాలం చెల్లిన డ్రగ్ లైసెన్స్‌తో మందులను తయారు చేస్తున్నట్టు తెలిపారు. కూకట్‌పల్లికి చెందిన జైపీ ట్రాన్స్‌పోర్టు ద్వారా నిజామాబాద్‌కు చెందిన బయోమెడిక్ ఫార్మాస్యూటికల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఫుడ్ సప్లిమెంట్ తయారీ ముసుగులో మందులను సరఫరా చేస్తున్నట్టు తెలిపారు.

వెంటనే నిజామాబాద్ డీసీఏ అధికారులను అలర్ట్ చేయడంతో సదరు కంపెనీపై దాడులు నిర్వహించి రూ.లక్షా 41 వేల విలువ చేసే 29,600 మాత్రలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. దాడుల్లో దొరికిన ఔషధాలను సీజ్ చేసి, కంపెనీపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

ఏఐఎస్జీఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులుగా మారం జగదీశ్వర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్జీఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షులుగా టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 28 నుంచి మూడురోజులపాటు ఏఐఎస్జీఈఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశాలను కలకత్తాలో నిర్వహించారు. తెలంగాణ నుంచి టీఎన్జీవో ప్రతినిధులు 200 మంది హాజరయ్యారు. ఏఐఎస్జీఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మారం జగదీశ్వర్‌కు టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, ఇతర నాయకులు అభినందనలు తెలిపారు.



ఒకే రోజు 39,24,107 కేసులు పరిష్కారం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్రంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 39,24,107 కేసుల్ని పరిష్కరించినట్టు (సెటిల్‌మెంట్) తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి ఎస్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. వీటిలో 32,65,220 ప్రీ లిటిగేషన్ కేసులు కాగా, 6,58,887 పెండింగ్ కోర్టు ఉన్నాయని వివరించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే నాయకత్వంలో జిల్లా కోర్టులు, హైకోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి కేసుల్ని సెటిల్‌మెంట్ చేసి, బాధితులకు రూ.190 కోట్ల పరిహారాన్ని అందచేసినట్టు తెలిపారు.

కుంచం తిరగేసైనా కొలిస్తే....!

ఆరెస్టీ


గిరీశం పలుకులు...



బాగా ఆలోచించగా.. చించగా.. సోలతో నిలవుగా కొలవడానికి వీల్లేనపుడు తిరగేసైనా కొలిస్తే నాలుగు గింజలు నిలుస్తాయని గిరీశం చెప్పింది కరెక్టేననిపించి పెద్దసారుకు! "క్యుమిలోనింబస్" మేఘాలు ఎన్నికల వేళ చీకట్లు కమ్ముకుంటూంటే ఆయన మెదడులో పాదరసం పరుగులు పెడుతున్నది. నూటా నలభై కోట్ల మంది అయోధ్యలో పట్టరని తెలుసు. ఎంత మందొచ్చినా కూచోగలిగే 'పుష్పకం' లేకపాయే! రావణాసురుణ్ణి చంపిన తర్వాత శ్రీరాముడు ఆ పుష్పకం అసలు ఓనర్ కుబేరుడికి రిటర్న్ చేయకుండా ఉండి ఉంటే ఎంత బాగుండేది. కలియుగంలో వచ్చే అవసరాలు త్రేతాయుగంలో వారికెలా తెలుస్తాయని సమాధానపెట్టుకున్నాడు. మనసులో బాధ కలుగుతున్నా దాన్ని మొహంలో కనపడనివ్వని తత్వం ఆయనది.

గిరీశానికి ఇన్స్టెంట్ మ్యారేజి కరెక్టేననిపించినట్లే జనానికి 'ఫ్రీబీస్' ఇవ్వడం కూడా సరైందేననిపిస్తోంది సారుకి. ఏకంగా దేశంలోని 85 కోట్ల మందికి మరో ఐదేండ్లు ఉచిత రేషన్నివ్వాల్సిందేననుకున్నాడు. ఇస్తున్నట్లు ప్రకటించేశాడు కూడా! ఆయన బలమైన ఆలోచనేంటంటే ఎన్డీయేలు, గిండియేలు కాదు. ఒకే పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఓటరు మహాశయులకు ఓ రిక్వెస్టలాంటి ఆర్డర్ జారీ చేసేశాడు కూడా! ముందు ఒకే పార్టీ, ఆ తర్వాత ఒకే నాయకుడు. మనపవిత్ర భారతదేశంలో వందల ఏండ్లు రాచరిక వ్యవస్థ ఉండింది. పార్టీలు, ఎన్నికలు లాంటి 'ఎదవ నూసెన్సంతా' ఉండిందా? జనం బతకలేదా సంసారాలు చేసుకోలేదా? ఇదీ మా సారు వాదన.

బీజేపీలో కూడా వెంకటేశంలాంటి కొంటె వెధవాయిలు ఉంటారు కదా! ఉన్నారు కూడా! వాడికో డౌటొచ్చి చచ్చింది. పైగా ఆనాడు డబలింజన్ హోరంతా నిజమనుకున్నాడు. 'అటు' దూకాల్సిన వాడు 'ఇటు' దూకాడు. కనీసం ఉన్న చోటే ఉండుంటే గౌరవం దక్కేది. పరువు నిలబడుండేది. దేవుడు 'మేలు' చేసుంటే ఆ మంత్రి పదవైనా నిలబడుండేదేమో! అటు దూకుంటే బ్రహ్మాండమైన స్థానంలో నిలబడి



ఉండేవాడు. ఇటు దూకి జీవితం బర్బాద్ చేసుకున్నాడు. ఉన్నదీ పోయింది..! అనే సామెత ఈయనకి సరిగ్గా సరిపోతుంది. ఇపుడు 'మాజీ' అయిపోయాడు. శాసనసభలోకి ' నో ఎంట్రీ' బోర్డు పెట్టేశారు. కడుపుమండి పోతున్న ఆ శిష్యుడు. గురూజీ! ఇంతకాలం ఉచితాలన్నీ వద్దంట్రి కదా! మరి ఇంకో ఐదేండ్లు ఉచిత రేషన్‌లంటున్నారేంటి?

గురువు : అప్పుడప్పుడూ ఒపీనియన్ చేంజి చేస్తూంటేనే గాని పొలిటీషియన్ కానేరడని గిరీశం చెప్పింది విన్న తర్వాతనేనోయ్! ఇపుడో కొత్త ఆర్గ్యుమెంటు చెప్తా విను. మన రాజ్యం పదేండ్లు తిరిగేసరికి బీదాబిక్కీ ఎక్కడ పడితే అక్కడ కన్పడుతున్నారు. అహ్మదాబాద్‌లో గుడిసెలు కన్పడగుండా గోడలే కట్టాం. వాటికి రంగులద్దాం. అలంకారాలు చేశాం. జి-20 సమావేశాలపుడు హస్తినలో తెరలు కట్టాం. మురిక్కాలవల మీద సెంట్లు కొట్టాం. సోకులు చేశాం. అయినా ఆ పరదాల చాటు నుండి నిక్కి నిక్కి చూసిన వాళ్లంతా లెక్కేసి దావోస్‌లో మన పవిత్ర భారతదేశం పరువుతీసే పని ఆక్స్‌ఫామ్ లాంటి సంస్థలు చేస్తున్నాయి. దీన్ని బట్టి ర్యాంకును కొలుస్తున్నారు. మన ర్యాంకును కిందికి నెట్టారు. అందుకే మనం ఏదో ఒకటి చేయకపోతే మన పరువు పూర్తిగా పోయేటట్లుంది. అందుకే ఇదంతా, ఆ పిడికెడు మందికీ నిరంతరం ఏదో ఒకటి చేస్తూనే ఉన్నాం. మిగిలిన దరిద్రులకే 'సేవ' చేసేటైమొచ్చిందోయ్ మై డియర్ బామ్మర్దీ!

శిష్యుడు : హైద్రాబాడ్ నుండి పక్కా రాజకీయ నాయకులై తిరిగొచ్చినట్టున్నారే!

గురువు : ఒకసారి గడ్డం సవరించుకుని "గిరీశమేమన్నాడోయ్ ! సివిలిజేషన్ కల్లా నిగ్గు విడో మ్యారేజీయే అయినపుడు ఇన్స్టెంట్ మ్యారేజీ లేకుంటే విడో మ్యారేజీలు సాధ్యం కాదు కదా! అపుడు సివిలిజేషన్ హాల్టయిపోదా?!" మన విధానాల్లేకపోతే పేదరికం పెరగదు. పేదలూ పెరగరు. అపుడు ఉచితంగా ఏ రేషన్‌లిస్తాం? ఇవ్వకుంటే ఈ జనమంతా మనకి ఓట్లెలా వేస్తారు? ఓట్లెయ్యకపోతే మనమెలా గెలుస్తాం? గెలవకపోతే ఆ పిడికెడు మందికీ నోట్ల కట్టలెలా వస్తాయి? అవే రాకుంటే మా 'గుప్త నిధి' పెరిగేదెట్లా?

శిష్యుడు : అవునండోయ్! మీరు చెప్పినవన్నీ జరగకపోతే సివిలిజేషన్ హాల్టయిపోవడం ఖాయం. ■

ప్రజాపాలన దరఖాస్తుల
అమ్మకాలపై సీఎం ఆగ్రహం

అమ్మేవారిపై కఠిన చర్యలు

- అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాల్సిందే
- రైతుభరోసా, పింఛన్లపై అపోహలొద్దు
- పాత లబ్ధిదారులందరికీ యథాతథం
- కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారే దరఖాస్తు చేసుకోవాలి
- ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజాపాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని అప్లికేషన్లను అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దనీ, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఆయా పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధి పొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురికావద్దని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజల్లో స్పందనకు సంబంధించిన పూర్తి వివరాలను సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేకుండా అవసరమైనన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు.



దరఖాస్తు చేసుకోవాలనుకునేవారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు మరోసారి స్పష్టంగా సూచించారు.

స్విగ్గీ బాయ్ కుటుంబానికి రూ.2లక్షల సాయం

చెక్కును అందజేసిన సీఎం

నాలుగు నెలల క్రితం విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ డెలివరీ బాయ్ కుటుంబానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రూ.2లక్షల ఆర్థిక సాయం అందించారు. శనివారం సచివాలయంలో బాధిత కుటుంబానికి చెక్కు రూపంలో ఆయన ఆర్థిక సాయాన్ని అందించారు. ఈనెల 23న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీఎం గిగ్ వర్కర్లతో సమావేశమైన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా ఫుడ్ డెలివరీ బాయ్ ప్రమాదవశాత్తు మరణించిన విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. అతడి వివరాలు తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు.

పోడు భూములకు పట్టాలివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నేతృత్వంలో పార్టీ కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి, పి సుదర్శన్, డిజి నర్సింహారావు, జాన్ వెస్లీ బృందం శనివారం సచివాలయంలో సీఎంను కలిసి వినతి పత్రం అందజేసింది. ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకిచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారంటీల అమలు శ్రీకారం చుట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ సీఎంను అభినందించారు. అలాగే మిగతా హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ్మినేని మీడియాతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తమతో కలిసి రావాలని సీఎం చేసిన విజ్ఞప్తికి తాము కూడా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఓటమే ధ్యేయంగా పనిచేయనున్నట్టు తెలిపారు. ఎన్నికల నాటికి ఉన్న పరిస్థితులను బట్టి పొత్తు నిర్ణయాలు ఉంటాయని చెప్పారు.

ప్రధాన డిమాండ్లు...



- అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పోడు రైతులకు పట్టాలివ్వాలి
- కౌలు రైతులకు రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి
- తొమ్మిదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కార్మికుల కనీస వేతన జీవో సవరించాలి
- అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలి.
- ఇండ్లస్థలాలు, ఆర్టీసీ సమ్మె తదితర సమస్యల కోసం జరిగిన ఉద్యమాల సందర్భంగా ప్రజలు, కార్యకర్తలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించాలి.
- సీలింగ్, మిగులు భూములను నిరుపేదలకు పంచడంతో పాటు రాజకీయ పార్టీలతో అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలి
- రాష్ట్రంలో ఉన్న 73 రకాల షెడ్యూల్డ్ ఉద్యోగులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనాలు సవరించాలి
- కొత్త బస్సులు కొనుగోలు చేసి, ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి.
- సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతాక్రమంలో నిర్మించాలి
- పోలవరం ముంపు ప్రాంతాల సర్వే చేపట్టడంతో పాటు పరిహారం చెల్లించాలి
- ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఖాళీ పోస్టుల నియామకాలు చేపట్టాలి.
- ధరణి పోర్టల్‌కు సవరణలు చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి.
- ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యతనివ్వాలి
- చేతివృత్తుల సంక్షేమ పథకాల్లో లోపాలను సవరించి, అవినీతిని అరికట్టడంతో పాటు అర్హులందరికీ అందించాలి.
- అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి. హెల్త్ కార్డుల వ్యవస్థను ప్రక్షాళన చేసి కొత్త విధానం రూపొందించాలి.



ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు
రాజ్యాంగ హక్కు

- ప్రయివేటు వర్సిటీల్లో రిజర్వేషన్ల అమలుకు అసెంబ్లీలో చట్టం తెస్తాం
- వాటి మార్గదర్శకాలపై సమగ్ర విచారణ
- 'మన ఊరు-మనబడి' నిధుల వినియోగంపైనా విచారణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను అమలుచేయకుండా ప్రయివేటు విశ్వవిద్యాలయాలు ఇష్టారాజ్యంగా నడిపించుకోవడం సరైంది కాదని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. వాటి మార్గదర్శకాలపై సమగ్రంగా విచారణ చేయాలని సచివాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో అధికారులను ఆయన ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కనీ, రాష్ట్రంలోని ప్రయివేటు విశ్వవిద్యాలయాల్లోనూ రిజర్వేషన్లు అమలుచేయడానికి అవసరమైతే అసెంబ్లీలో చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులు, మార్గదర్శకాలు, ప్రభుత్వం నుంచి పొందుతున్న సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్య, వసూలు చేసిన ఫీజులు, ఫీజు రీయింబర్స్‌మెంటు, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది వంటి వాటి అన్నింటిపైనా నివేదికను ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. మౌలికవసతులు, అర్హతలున్న సిబ్బంది లేకుండా ప్రమాణాలతో కూడిన విద్యను ప్రయివేటు విశ్వవిద్యాలయాలు ఎలా అందిస్తున్నాయనే నివేదికను ఇవ్వాలన్నారు. ఇండ్ల ప్లాట్లకు రిజిస్ట్రేషన్ అయిన భూములను, ధరణిలో చూపించినా వాటిలో ప్రయివేటు వర్సిటీలకు అనుమతిని ఇచ్చారని చెప్పారు. అలాంటివాటిలో ఎలాంటి విద్యను అందిస్తున్నారని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాల కింద రిజిస్టర్ అయిన, వివాదంలో ఉన్న భూముల్లో విశ్వవిద్యాలయాలకు అనుమతులివ్వడం వల్ల ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వాటిపై సమగ్ర నివేదికను ఇవ్వాలని సీఎం ఆదేశించారు. విశ్వవిద్యాలయాలకు అనుమతులు రాకుండానే అడ్మిషన్లు నిర్వహించిన ఒక కాలేజీ వ్యవహారం వల్ల గత విద్యాసంవత్సరంలో చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడిన విషయాన్ని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) నిధులతో మన ఊరు-మన బడి కింద ఖర్చు చేసిన నిధుల వినియోగానికి సంబంధించి సమగ్రంగా విచారణ జరపాలని కోరారు. ఇలాంటి అన్ని అంశాలపై సమగ్ర నివేదికను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

ప్రజాస్వామ్యానికి చేటు కాలం

చట్టసభల్లో నియంతృత్వ పోకడలు

- ప్రభుత్వ జేబు సంస్థలుగా ఈసీ, కాగ్
- బీజేపీలోనూ పెరుగుతున్న సీల్డ్‌కవర్ సంస్కృతి

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటు కాలం దాపురించిందని పలువురు పరిశీలకులు, రాజ్యాంగ నిపుణులు, సీనియర్ పాత్రికేయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్, కాగ్ వంటి ప్రజాస్వామిక సంస్థలపై మోడీ ప్రభుత్వ పెత్తనం పెరిగిపోతోందని వారు గుర్తు చేశారు. చివరికి భారత పార్లమెంట్ సైతం టర్కీ అధ్యక్షుడు రిసెప్ తయ్యిప్ ఎర్డగాన్‌కు చెందిన గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ మాదిరిగా కన్పిస్తోందని వ్యాఖ్యానించారు.



న్యూఢిల్లీ : తమది ప్రజాస్వామిక పార్టీ అని ఘనంగా చెప్పుకునే బీజేపీలో సీల్డ్ కవర్ సంస్కృతి "వర్ధిల్లుతోంది". ఇటీవల హిందీ రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికలలో బీజేపీ సాధించిన విజయాలు మోడీలో సమధికోత్సాహాన్ని రేకెత్తించాయి. బీజేపీని సంస్థాగతంగా కేంద్రీకృతం చేసే పని దిగ్విజయంగా పూర్తయింది. అంతరంగిక నిపుణుల సలహా మేరకు అమిత్ షా నిర్ణయించిన వ్యక్తులే ముఖ్యమంత్రులు అయ్యారు. గతంలో మాదిరిగా పార్లమెంటరీ బోర్డు ఆమోదం, కేంద్ర పరిశీలకుల నివేదికలు వంటి ప్రక్రియలకు అవకాశమే లేకుండా పోయింది. దీనికి బదులుగా ముఖ్యమంత్రి పదవులకు అధిష్టానం ఎంపిక చేసిన వ్యక్తుల పేర్లతో ఉన్న సీల్డ్ కవర్లు తీసుకొని, కేంద్ర పరిశీల కులు రాష్ట్రాలకు వచ్చారు. వాటిని శాసనసభాపక్ష సమావేశా లలో తెరిచి, ముఖ్యమంత్రుల పేర్లను ప్రకటించారు. సీల్డ్ కవర్ సంస్కృతి అంటే అందరికీ తెలిసిందే. దానిని శాసనసభ్యులందరూ విధిగా గౌరవించి, శిరసావహించాల్సిందే.

సీఎం అంటే తోలుబొమ్మే

శాసనసభ్యులలో మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు ముఖ్యమంత్రిని ఎంచుకునే పాత రోజులు పోయాయి. ఇప్పుడు ఎంపికైన ముఖ్యమంత్రులు పార్టీ ఎమ్మెల్యేలకు కాకుండా అధిష్టానానికే జవాబుదారీగా ఉండాలి. అధిష్టానం చెప్పింది చేయడం...అంటే తోలుబొమ్మల్లా వ్యవహరించడం మినహా వారు చేసేదేమీ ఉండదు. కాదంటే తక్షణమే పదవి ఊడిపోతుంది. ఉత్తరాఖండ్‌లో తిరత్ సింగ్ రావత్ నాలుగు నెలల పాలనకు చివరికి ఏమైందో తెలుసు కదా!. సీల్డ్ కవర్ సంస్కృతి గుజరాత్‌తోనే మొదలైంది. 2021లో విజయ్ రూపానీ స్థానంలో భూపేంద్ర పటేల్ ముఖ్యమంత్రి కావడంతో ఇది మొదలైంది. అదే విధానం ఇప్పుడు భజన్‌లాల్ శర్మ, మోహన్ యాదవ్, విష్ణుదేవ్ శాయ్ ఎంపిక విషయంలోనూ కొనసాగింది. వీరి ఎంపికలో అనుసరించిన ఏకైక సూత్రం వీరి విధేయత... వీరి గురించి ఇతర రాష్ట్రాలలో ఎవరికీ తెలియదు. స్వరాష్ట్రంలోనూ తెలిసింది బహు తక్కువ మందికే. వీరికి ఉన్నదల్లా బీజేపీ అధిష్టానం మద్దతు. అంతే...

చట్టసభలోనూ నియంతృత్వ పోకడలే

ఇప్పుడు పార్లమెంటులో సైతం ఇదే తరహా నియంతృత్వ పోకడలు కన్పిస్తున్నాయి. ఇటీవల ముగిసిన శీతాకాల సమావేశాలలో 146 మంది ఎంపీలపై... (లోక్‌సభకు చెందిన వంద మంది, రాజ్యసభకు చెందిన 46 మంది...) సస్పెన్షన్ వేటు వేశారు. ఘనత వహించిన మోడీ పాలనలో 71 సందర్భాలలో సస్పెన్షన్లు, బహిష్కరణలు చోటుచేసుకోవడం గమనార్హం. 2019 నుండి సభ్యులను చీటికీమాటికీ సస్పెండ్ చేయడం సభాపతులకు ఆనవాయితీగా మారింది. శీతాకాల సమావేశాలలో ఈ ధోరణి పరాకాష్టకు చేరింది. లోక్‌సభలో స్పీకర్, రాజ్యసభలో ఛైర్మన్ ప్రతి రోజూ సభ్యుల పేర్లతో జాబితాను రూపొందించుకొని, క్రమశిక్షణను ఉల్లంఘించారని చెబుతూ వారి పేర్లు చదివి సస్పెండ్ చేసినట్లు ప్రకటించేవారు. ఓ సందర్భంలో అయితే సభలో లేని సభ్యుడి పేరు సైతం చదివారు. అయితే ఆ సభ్యుడు జరిగిన పొరబాటును ఎత్తిచూపడంతో నాలిక కరుచుకొని సస్పెన్షన్‌ను ఎత్తివేశారు.

ప్రశ్నించడమే నేరమా?

లోక్‌సభలో చొరబడిన యువకులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద కేసులు పెట్టిన పోలీసులు వారు సభలో ప్రవేశించేందుకు వీలుగా పాస్‌లు ఇచ్చిన బీజేపీ ఎంపీని మాత్రం వదిలేశారు. ఎందుకంటే ఆయన తిలకధారుడు. నుదుటిపై త్రిశూలం నేపథ్యంలో విభూతి పెట్టుకుంటారు. ఇంతకీ సస్పెన్షన్‌కు గురైన ప్రతిపక్ష ఎంపీలు చేసిన మహాపరాధం ఏమిటంటే పార్లమెంటులో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై ప్రధాని, హోం మంత్రి సభలో ప్రకటన చేయాలని కోరడమే. ఇది వారికి ఉన్న చట్టబద్ధమైన హక్కు. గతంలో కూడా ప్రధానిని, కేంద్ర హోం మంత్రిని వివరణ కోరిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. సభ్యుల నిరసనల విషయంలో సభాపతులు ఉదారంగా వ్యవహరించే వారు.

ప్రతిపక్షాలు లేకుండా...

శీతాకాల సమావేశాలలో ప్రతిపక్ష సభ్యులు సభలో లేకుండానే కీలక బిల్లులన్నీ క్షణాల మీద ఆమోదం పొందాయి. క్రిమినల్ న్యాయ వ్యవస్థపై ప్రభావం చూపే మూడు బిల్లులను అమిత్ షా సభలో ప్రవేశపెట్టి మూజువాణీ ఓటుతో ఆమోదింపజేసుకున్నారు. వీటిపై మరింత చర్చ జరగాలంటూ సాక్షాత్తూ బీజేపీకి చెందిన మహిళా ఎంపీలు కోరినా అరణ్యరోదనే అయింది. అనేక ఇతర కీలక బిల్లులు సైతం ఎలాంటి చర్చ జరగకుండానే సభ ఆమోదం పొందాయి.

అప్పుడలా...ఇప్పుడిలా

2001లో పార్లమెంటుపై దాడి జరిగినప్పుడు అప్పటి ప్రధాని వాజ్‌పేయి, హోం మంత్రి అద్వానీలు మోడీ-షా ద్వయం మాదిరిగా కాకుండా సభకు వచ్చి దాడిపై విచారణ జరుపుతున్నట్లు ప్రకటించారు. ఈ ఘటన పై ప్రభుత్వం ఉభయ సభలలో స్వల్పకాలిక చర్చలకు కూడా అనుమతించింది. బీజేపీ ప్రతిపక్షంలో ఉండగా బొగ్గు కేటాయింపులపై వారాలతరబడి సభా కార్యక్రమాలను స్తంభింపజేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు సభాపతులు పార్లమెంటరీ క్రమశిక్షణ ఉల్లంఘన అని దేని గురించి అయితే చెప్తారో మోడీ ప్రభుత్వంలో కీలక మంత్రులైన సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ అప్పట్లో దానిని తీవ్రంగా వ్యతిరేకించారు. 2012 సెప్టెంబర్ 7న సుష్మా స్వరాజ్ ఏమన్నారో ఓసారి గుర్తుకు తెచ్చుకోండి. 'పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా సాగకుండా అడ్డుకోవడం ప్రజాస్వామిక నిరసనకు ఓ రూపం'. 2011 జనవరి 20న మోడీకి అత్యంత సన్నిహితుడైన జైట్లీ ఏమన్నారంటే 'కొన్ని విషయాలను పార్లమెంట్ విస్మరిస్తుంటే సభను అడ్డుకోవడం అప్రజాస్వామికం కాదు'. వీరిద్దరూ ఇప్పుడు సజీవులై లేరు. కానీ అప్పటి వారి మాటలకు, ఇప్పటి మోడీ ప్రభుత్వ చేతలకు ఎక్కడా పొంతన లేదు.

మృతప్రాయమైన కాగ్

ఇక కాగ్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ప్రభుత్వ వ్యవస్థలలోని లోపాలను ఎత్తిచూపే ఈ సంస్థ ఇప్పుడు పూర్తిగా నిర్వీర్యమైపోయింది. 2020లో గుజరాత్ కేడర్ అధికారి గిరీష్ ముర్మును అధిపతిగా నియమించినప్పుడే కాగ్ మృతప్రాయమైంది. ప్రధాని మోడీకి ముర్ము నమ్మకస్తుడైన సహాయకుడు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అమిత్ షాతో కూడా ఆయన కలిసి పనిచేశారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో జరిగిన తప్పులను ఎత్తి చూపడానికే ముర్ము పరిమితమాయ్యారు. కేంద్ర ఖాతాల పరిశీలనను ఆయన ఉద్దేశపూర్వకంగానే దాటవేశారు. అయినప్పటికీ ఆ వ్యవస్థలోని కొందరు నిజాయితీపరులైన అధికారుల కారణంగా కేంద్ర ప్రాజెక్టులలో లొసుగులపై అనేక నివేదికలు వెలుగు చూశాయి. అయితే అలాంటి అధికారులకు బదిలీలే బహుమతులయ్యాయి. ఆయుష్మాన్ భారత్, ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే అమలులో జరిగిన అవకతవకలను ఆ అధికారులు ఎత్తిచూపారు. కాగ్ సమర్పించిన కొన్ని నివేదికలైతే పార్లమెంట్ ముందుకు సైతం రాలేదు.ఏదేమైనా మోడీ హయాంలో ప్రజాస్వామిక సంస్థలన్నీ నిస్తేజమైపోయాయని, ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తే సంస్థలుగా మారాయని సీనియర్ పాత్రికేయుడు పి.రామన్ వ్యాఖ్యానించారు.

ఈసీ స్వతంత్రతకు విఘాతం

తాజాగా జరిపిన చట్ట సవరణ ప్రకారం ఇప్పుడు ఎన్నికల కమిషనర్ల నియామకం విషయంలో ప్రభుత్వం మాటే చెల్లుబాటు అవుతుంది. నియామక కమిటీలో గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉండేవారు. ఇప్పుడు ఆయన స్థానంలో ప్రధాని నియమించిన కేంద్ర మంత్రి ఒకరు సభ్యుడిగా ఉంటారు. ఇక కమిటీలో ప్రతిపక్ష నేత అభిప్రాయానికి విలువేముంటుంది? దీనిపై రిటైర్డ్ న్యాయమూర్తి, మాజీ సొలిసిటర్ జనరల్ రోహింటన్ ఎఫ్ నారిమన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంపాదకీయం

> రాజ్యాంగ మౌలిక సూత్రాల విధ్వంసం జరుగుతుంటే, ప్రజాప్రతినిధులనే సభనుండి బయటికి గెంటి వేయబడుతుంటే, ప్రజాస్వామ్యం గొంతు నులుముతుంటే ఏం చేయగలిగాము. వార్తా సంస్థల మీద జర్నలిస్టుల మీద ఉక్కుపాదాల్ని మోపుతుంటే, దుశ్శాసన వారసులు అధికార పక్షం చేరి ప్రశ్నలను అవహేళన చేస్తుంటే ఏం స్పందిస్తున్నాం! ఇలా అడగటం నిరాశ తో కాదు. ఒక దుర్వవస్థ మనపై పైచేయి సాధించినపుడు బలహీనంగానే కనపడతాం. ఏమీ చేయలేని వారంగానే మిగిలిపోతాం. కానీ ఇదే శాశ్వితం కాదు. అసమంజసమైనదీ, అసత్యమైనదీ కనుమరుగు కాక మానదు. శక్తిని కూడ దీసుకుని ధైర్యంగా ఎదురీదడమే మనం చేయాల్సిన పని. ఆశయం, లక్ష్యం కలిగి ఉండటం, నిబద్ధంగా నిమగ్న మవ్వడం అందుకు పునాది. ఈ నూతన సంవత్సర కాలపుసడిలో మనల్ని మనం జాగ్రత పర్చుకొని ముందుకు మునుముందుకు సాగుదాం!

కాలపు సడి



'గడియారం, పెట్టుకున్న ప్రతివాడూ, పరిగెడుతున్న కాలాన్ని పట్టుకోలేడు!' అంటాడు అలిశెట్టి. అవును కాలాన్ని చూడటమే కాని పట్టు చిక్కదుగా! పరీక్షిస్తే కాలం ఓ వేగంగా కదిలే కత్తి. చేతిలోకి తెచ్చుకుంటే విజయం. లేదంటే గాయం. ఇదీ కవితాకాలం. ఉశ్చ్వాస నిశ్వాసలే కాలం. పరుగులో మొదటి అడుగు పడటం కాలం. బిందువు నుండి బిందువుకు కదిలే సడికాలం. ఏమైనా అర్థం కాకపోతే స్టీఫెన్ హాకిన్స్‌ను కనుక్కోవాలి! ఆయన కూడా కాలానికి చిక్కేసాడు. అందుకే మనం కాలంతో పాటుగా బుద్ధిగా ఏదో ఒకటి సరిదిద్దు కోవాల్సింది దిద్దుకుంటూనే ఉండాలి. లేదంటే గతించిన కాలం మన ప్రోగ్రెస్ రిపోర్టును తయారు చేసి సిద్ధంగా ఉంచుతుంది. గతంలోనే కాలాన్ని పరిశీలించటం చేయగలం. అదీ మన పనుల ఆధారంగా ఇప్పుడీ కాలపు గొడవేమిటంటే, పాత క్యాలెండరు గడిలోంచి కాలం, కొత్త గడీల గృహంలోకి అడుగులు వేస్తోంది. అందుకే ఈ ఉత్సవం.

ఏది ఏమైనా మన కోసం కాలం తప్ప కాలం కోసం మనం కాదు గనక. మనమిప్పుడు కాలంలో మన కోసం మాట్లాడుకోవాలి. కొత్త సంవత్సరం ఆరంభాన ఎగిరి గంతులేస్తాము. సంబురాలు చేస్తాము. ఏదో కొత్తదనం మన జీవితాన వస్తుందని రావాలన్న కోరికా వుంటుంది. ఇందులో పెద్ద అభ్యంతరకరమైనదేమీ లేదు. కానీ మన ఆశలేమిటి, లక్ష్యాలేమిటి, అవెలా నెరవేరుతాయి అనే ఆలోచన చాలా ముఖ్యమయింది. మనకు ఎదురౌతున్న సమస్యలు, సవాళ్లు మనమే వైయక్తికంగా పరిష్కరించుకోగలిగేవేనా! ఎదుర్కోవలసిందేనా! లేదు సమూహమంతా కలిసి ఎదుర్కోవలసినవా! అనేదే అసలు విషయం. మొత్తం సమాజంలో మనం ఒక భాగం అనే గ్రహింపు రావాలి. కానీ నేటి సాంస్కృతిక ఆలోచనలన్నీ వ్యక్తుల చుట్టూ ఓ ప్రపంచాన్ని నిర్మిస్తున్నాయి. పరిష్కారాలనూ వైయక్తికం చేస్తున్నాయి. ఈ ఆలోచనా ధోరణియే ప్రపంచమంతా పాకుతున్నది. ఇది ఎదురయ్యే సమస్యలకు అసలు కారణాలను తెలియకుండా దాస్తున్నది.

ఇపుడు ఎదురవుతున్న సమస్యలలో తెలివైన అజ్ఞానం. ఈ అజ్ఞానం కంటే ప్రమాదకరమైనది మూఢత్వం. అంటే హేతువు జోలికి వెళ్లం. ఎందుకంటే నిజాలు మనల్ని భయంకరంగా భయపెడతాయి కనుక. అంటే సాంస్కృతికంగా ఒక అహేతుక మానవ నిర్మాణానికి అంకురార్పణ జరుగుతోంది. ఇది మన పరిస్థితికి మనల్నే బాధ్యులను చేస్తుంది. మనకు మనమే పూనుకుని మార్చుకోవాల్సిన కర్తవ్యాన్ని నీరుకారుస్తుంది. నిర్బలునిగా నిలబెడుతుంది. పైగా ఇవన్నీ పరిష్కరించే వాడు వేరే ఉన్నాడని నిలబెడుతుంది. దాని చుట్టూ ఒక భ్రమాత్మక భ్రమణం మొదలవుతుంది. అలా పుట్టిందే మతం. అంతవరకూ అలా పరిణమించినా, ఇపుడు మతతత్వంగా విద్వేషాలను వెళ్లగక్కుతోంది. ప్రజాస్వామికతకు, అసలు మానవీయతకు పెను ప్రమాదంగా మారుతున్నది. ఈ సమస్యకన్నా ముందుగానే ఆర్థిక పరమైన ఒత్తిడిని ఎదుర్కోంటున్నాము. ఆదాయం లేని వారి బాధ అటుంచి మంచి ఆదాయం ఉన్నవారు సైతం ఆర్థిక ఒత్తిడికి లోనవుతున్నారు. అనేక అవసరాల అనివార్యతను సృష్టిస్తున్న వ్యాపార వస్తు వినియోగతత్వం చుట్టుముడుతున్నది. మనిషిగా బ్రతకటానికి, మంచి ఉన్నత మనిషిగా బతకటానికి ఎన్ని కావాలో, ఏమేం కావాలో రిలయన్స్ మార్ట్‌లు, ట్రెండ్స్, మాల్స్ నిర్దేశిస్తాయి. ఇక జీతం, జీవితం తాకట్టు పడ్డాక మన జుట్టు వాడి చేతులోనే! పక్కకు తలతిప్పే సందే ఇవ్వదు. ష్! ఏం చేస్తాం! మన గురించి మనం ఆలోచించుకోవటానికి సమయం దొరకని తనంలో కొట్టుమిట్టాడుతాము.

ఇలాంటి స్థితిలో గడచిన కాలంలో జరిగిన అమానుషాలను సమీక్షించ గలుగుతామా! గాజాలో పసి పిల్లలను శవాలుగా మార్చిన సామ్రాజ్యవాద కుట్రలను తెలుసుకోగలమా! తమ దేశంలోనే తమకు జానెడు జాగా లేకుండా పోతున్న పాలస్తీనా పరిస్థితిని వినగలుగుతున్నామా! అంతెందుకు మన దేశంలోనే మణిపూర్ నిలువునా మనుషుల్ని తగలేస్తున్న దారుణ రాజ్యహింసని, మానవ హక్కుల హననాన్ని ఆపగలిగామా! ఇంకో వైపు రాజ్యాంగ మౌలిక సూత్రాల విధ్వంసం జరుగుతుంటే, ప్రజాప్రతినిధులనే సభనుండి బయటికి గెంటి వేయబడుతుంటే, ప్రజాస్వామ్యం గొంతునులుముతుంటే ఏం చేయగలిగాము. వార్తా సంస్థల మీద జర్నలిస్టుల మీద ఉక్కుపాదాల్ని మోపుతుంటే, దుశ్శాసన వారసులు అధికార పక్షం చేరి ప్రశ్నలను అవహేళన చేస్తుంటే ఏం స్పందిస్తున్నాం! ఇలా అడగటం నిరాశ తో కాదు. ఒక దుర్వవస్థ మనపై పైచేయి సాధించినపుడు బలహీనంగానే కనపడతాం. ఏమీ చేయలేని వారంగానే మిగిలిపోతాం. కానీ ఇదే శాశ్వితం కాదు. అసమంజసమైనదీ, అసత్యమైనదీ కనుమరుగు కాక మానదు. శక్తిని కూడ దీసుకుని ధైర్యంగా ఎదురీదడమే మనం చేయాల్సిన పని. ఆశయం, లక్ష్యం కలిగి ఉండటం, నిబద్ధంగా నిమగ్న మవ్వడం అందుకు పునాది. ఈ నూతన సంవత్సర కాలపుసడిలో మనల్ని మనం జాగ్రత పర్చుకొని ముందుకు మునుముందుకు సాగుదాం!

బీజేపీ ఛాయలలోనే తెలుగు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీలు?


తెలకపల్లి రవి

తెలంగాణ ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ బీజేపీ హడావుడి మాత్రం తగ్గింది లేదు. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం పది స్థానాలు తెచ్చుకోవాలని హోంమంత్రి అమిత్‌షా ఇటీవల దిశానిర్దేశం చేసివెళ్లారు కూడా. బీజేపీపై విమర్శలు తగ్గించి దగ్గరైనట్టు కనిపించడమే బీఆర్ఎస్ పరాజయానికి ఒక ముఖ్య కారణమని రాజకీయ వర్గాలు గట్టిగా అంచనా వేస్తున్నాయి. అయినా తమ వైఖరి మార్చుకోకపోగా అయోధ్యపైనా, హిందువులపైన ట్వీట్లు చేయడం ద్వారా హిందూత్వకు దగ్గరగా వున్నామనే భావం కలిగించేందుకు ఆ పార్టీ నాయకులు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్‌పై రాజకీయ విమర్శలు ఒకటైతే హిందువులపై వ్యతిరేకత కాంగ్రెస్ డిఎన్ఎ లోనే వుందని ఆ పార్టీ ఎంఎల్‌సి కవిత ఇటీవల చేసిన వ్యాఖ్య ఇందుకు అద్దం పడుతోంది. ఇక ఆంధ్ర ప్రదేశ్ లోనైతే పాలక వైసీపీ, ప్రతిపక్షాలుగా వున్న తెలుగు దేశం జనసేన పార్టీలు పొరబాటున కూడా బీజేపీ మతరాజకీయాలనూ, నిరంకుశ పోకడలనూ ప్రస్తావించింది లేదు. ఆఖరుకు ప్రత్యేక హోదా,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వంటి అంశాలలోనూ పూర్తి మౌనం పాటిస్తున్న పరిస్థితి. ఈ విధంగా ఏపీలో వలె పాలక ప్రతిపక్షాలు రెండూ బీజేపీకి అనుకూలంగా వుండటం దేశంలోని మరే రాష్ట్రంలోనూ చూడం. తెలుగు రాష్ట్రాలలో బీజేపీ పెద్ద శక్తి కాదుగనక దానిపై పోరాటం, విమర్శలు అవసరం లేదనే వాదన ఎంత తప్పో దీన్నిబట్టే తెలుస్తోంది. వామపక్షాలు మతతత్వ ప్రమాదం గురించి చెబితే ఏదో సిద్ధాంత పరంగా మాట్లాడటమే గాని ఇక్కడ వర్తించదని అపహాస్యం చేసేవారికి లోటు లేదు. అయితే మొన్న తెలంగాణ ఎన్నికల ఫలితాలు, ఏపీతో సహా రెండుచోట్ల రాబోయే ఎన్నికల పోటీల తీరుతెన్నులు చూస్తే ఈ విధమైన వాదనలు ఎంత తప్పో స్పష్టమవుతుంది. తెలంగాణలో మరింతగా పాగా వేయడానికి ఒక వైపు, ఏపీలో టీడీపీ జనసేన కూటమితో కలసి పోటీ చేసేందుకు మరోవైపు బీజేపీ పాచికలు వేస్తున్నదనే వాస్తవం ఇప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తున్నది. నిజానికి విశాఖలో యువగళం ముగింపు సభకు ముందు టీడీపీ నాయకుడు లోకేశ్ ఇచ్చిన ఇంటర్వ్యూలలో బాహాటంగానే బీజేపీకి ఆహ్వానం పలికాడు. ఆ సభలో పవన్ కళ్యాణ్ బీజేపీ ఆశీస్సులు కోరడం ద్వారా తమ వ్యూహాన్ని వెల్లడించారు. బీజేపీకి తెలుగుదేశం తలుపులు తీసేవున్నాయని ఈ శీర్షికలో చాలాసార్లు చెప్పుకున్న విషయమే. కాకపోతే వైఎస్ షర్మిల ఏపీలో ప్రవేశించనుండటం దీనికి మరింత నాటకీయత తెచ్చిపెట్టింది.

> తెలంగాణలో మొన్నటి ఎన్నికల్లో తమతో పొత్తు పెట్టుకున్న జనసేనను లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏకపక్షంగా వదిలేసింది. టీడీపీ పోటీ చేయకపోయినా తాను దాంతో కలసి పోటీ పెట్టి దెబ్బతిన్న పవన్ కళ్యాణ్ కూడా ఏపీలో ఆ బీజేపీ ఆశీస్సుల కోసమే ఆరాటపడ్డారు. మరోవైపు తెలంగాణలో వైసీపీ పెట్టిన షర్మిల కాంగ్రెస్‌తో కలసిపోవడానికి చర్చలు జరిపారు. బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు చీలిపోకూడదు గనక ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌తోనూ చర్చలు జరిపారు.అయితే తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమె రాకను స్వాగతించలేదు. ఆమె కూడా ఆయన నాయకత్వాన్ని బలపర్చలేదు.

ఏపీ రాజకీయ పరిణామాలు

ఏపీలో అంగన్‌వాడీల సమ్మె,మున్సిపల్ కార్మికులు, సర్వ శిక్ష అభియాన్ కార్మికులు ఇలా అన్ని తరగతులూ పోరాటంలో వున్నా ప్రభుత్వ స్పందన లేకపోగా అరెస్టులతో బెదిరింపులతో విరుచుకుపడుతున్నది. పేదల సంక్షేమమే తమ లక్ష్యమనే వారు ఈ అట్టడుగు వర్గాల శ్రామికుల న్యాయమైన కోర్కెల విషయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు సిద్ధం కావడం లేదు. వీటిపై పోరాడబోతే పౌర హక్కులు, రాజకీయ కార్యకలాపాలనపైన దాడులు సాగుతున్నాయి. సంక్షేమ పథకాల వరకూ మంచివైనా అభివృద్ధి, పాలనాపరమైన అసమర్థత,అవినీతి ఆరోపణలు, అప్పులు తీవ్ర ఉద్రిక్తతకు కారణమవుతున్నాయి.వైసీపీ, టీడీపి, జనసేన మధ్య అసహన రాజకీయాలు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుతో పరాకాష్టకు చేరాయి. ఆయన బెయిలుపై విడుదలయ్యేసరికి ఎన్నికల వాతావరణం వచ్చేసింది. గనక ఇప్పుడు అందరి దృష్టి అటే కేంద్రీకృతమైంది.చంద్రబాబు జైలులో వుండగానే టీడీపీతో పొత్తును ప్రకటించిన పవన్ కళ్యాణ్ ఎన్‌డిఎలో కొనసాగుతూ తన విమర్శలను జగన్ సర్కారు తొలగింపువరకే పరిమితం చేస్తున్నారు. కేంద్రంలో మోడీని పునః ప్రతిష్టించడం కోసమే పనిచేస్తున్నానని ప్రకటిస్తున్నారు. సనాతన ధర్మ ప్రవచనాలు తరచూ వినిపిస్తున్నారు.

మోడీకి నిరంతరం విధేయంగా వుండే జగన్ తన సర్కారుపై అసంతృప్తిని గుర్తించి అభ్యర్థుల భారీ మార్పు ద్వారా గట్టెక్కాలనుకుంటున్నారు. సింహం సింగిల్‌గానే వస్తుందంటూ తమకు ఎవరితో రాజకీయంగా సంబంధం లేదన్నట్టు మాట్లాడుతున్నారు గాని ఆయన కూడా మోడీ విధానాలపై పల్లెత్తు మాటనడం లేదు. ఇదే ఇప్పటి ఎన్నికల దృశ్యం. జగన్ ఢిల్లీ పర్యటనల్లో వినతులు తప్ప క్షేత్రస్థాయిలో రాజకీయ ఒత్తిడి రాష్ట్రం కోసం ఉమ్మడిగా ఉద్యమించడం వంటి ఉదాహరణలే చూడం.ఈ రెండు శిబిరాలు ఒకరికి వ్యతిరేకంగా ఒకరు కేంద్రానికి ఫిర్యాదు చేయడంలోనే పోటీ పడుతుంటారు. పరస్పర పోటీలో మోడీ ఆశీస్సుల కోసం పాకులాడుతుంటారు. 2019 ఎన్నికలకు ఏడాది ముందు బీజేపీతో ఎన్‌డిఎతో విడగొట్టుకుని విమర్శలతో చెలరేగిపోయిన చంద్రబాబు ఓటమి తర్వాత ఎన్నడూ బీజేపీని పల్లెత్తు మాట అనడం లేదు. తాను మోడీ విజన్‌ను ఎన్నడూ విమర్శించలేదని కేవలం ప్రజల సెంటిమెంటు కోసమే ప్రత్యేక హోదాపై విమర్శ చేశానని సంజాయిషీ ఇచ్చుకున్నారు. చంద్రబాబును జగన్ అరెస్టు చేయడం వెనక కేంద్రం ఆశీస్సులున్నాయని స్పష్టంగా తెలిసినా హోం మంత్రి అమిత్‌షాను ఆశ్రయించడానికే పాకులాడారు. ఆయన బహిరంగంగా మద్దతునివ్వకపోయినా బీజేపీతో పొత్తు కలుపుకోవడానికే ప్రయత్నిస్తూ వస్తున్నారు. ఇప్పుడిప్పుడు ఆ ప్రయత్నాలు ఫలించినట్టు కూడా సంకేతాలు అందుకున్నామని టీడీపీ నేతలు చెబుతున్న మాట.

తెలంగాణ ఎన్నికల తర్వాత..

తెలంగాణలో మొన్నటి ఎన్నికల్లో తమతో పొత్తు పెట్టుకున్న జనసేనను లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏకపక్షంగా వదిలేసింది. టీడీపీ పోటీ చేయకపోయినా తాను దాంతో కలసి పోటీ పెట్టి దెబ్బతిన్న పవన్ కళ్యాణ్ కూడా ఏపీలో ఆ బీజేపీ ఆశీస్సుల కోసమే ఆరాటపడ్డారు. మరోవైపు తెలంగాణలో వైసీపీ పెట్టిన షర్మిల కాంగ్రెస్‌తో కలసిపోవడానికి చర్చలు జరిపారు. బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు చీలిపోకూడదు గనక ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌తోనూ చర్చలు జరిపారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమె రాకను స్వాగతించలేదు. ఆమె కూడా ఆయన నాయకత్వాన్ని బలపర్చలేదు. ఆ విధమైన ప్రతిష్టంభన తర్వాత హఠాత్తుగా తాను అన్ని స్థానాల్లో పోటీ చేస్తానని ఆగ్రహంతో ప్రకటించారు. మళ్లీ ఇంతలోనే తమ పార్టీ పోటీ చేయబోదని వెనక్కుతగ్గారు. కానీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నది లేదు. కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత కూడా తాను రేవంత్ కోసం మద్దతునివ్వలేదని ప్రత్యేకంగా ప్రకటించారు. అందుకు తగినట్టే కాంగ్రెస్ నాయకత్వం కూడా షర్మిల పాత్రను ప్రస్తావించింది లేదు. నిజానికి షర్మిల రాజకీయాల్లో ప్రవేశిస్తారని ముందుగా చెప్పింది, ప్రధానంగా ప్రోత్సహించింది టీడీపీ అనుకూల మీడియానే. ఏపీలో జగన్ వ్యతిరేక పోరాటంలో ఆమె వుండటం ఉపయోగమన్న అంచనాతోనే వారు వివేకానందరెడ్డి కుమార్తె సునీతనూ, షర్మిలను ప్రత్యేకంగా వార్తలలో నిలిపారు. తెలంగాణలో ప్రభుత్వ మార్పు తర్వాత ఆమె ఏపీకి వస్తారనే కథనాలు ఈ క్రమంలోనే వచ్చాయి. ఇంతవరకూ ఆమె వాటిపై స్పందించింది లేదు గాని ఖండించనూ లేదు. ఏపీ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీవెళ్లి కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశమై చర్చలు జరిపిన తర్వాత దాదాపు ఇదే ధృవపరిచారు. అయితే ఆమె ఏ సమయంలో వస్తారు, అధ్యక్ష పదవి ఇస్తారా వంటివే ఇప్పుడు తేలవలసి వుంటుంది. షర్మిల ఏపీలో ప్రవేశించడం సీఎం జగన్‌కు ప్రతికూల పరిణామమైనా ఆమె ఆయనపై ఏ విధంగా పోరాడతారో చూడవలసిందే. ఇదే సమయంలో వైసీపీలో టికెట్ల దుమారం మొదలైంది గనక బయటకు వచ్చేవారిలో కొందరు ఆమె నాయకత్వంలో చేరవచ్చని అంచనాలున్నాయి. మంగళగిరి ఎంఎల్ఏగా వైదొలగిన ఆర్కే ఆ మేరకు ప్రకటన చేశారు కూడా. జగన్ వ్యతిరేక ఓట్ల చీలికకు ఇది ఎంతోకొంత కారణమవుతుందని టీడీపీ వ్యూహకర్తలు భావిస్తున్నారు. అదెవరికి ఉపయోగమనే చర్చ కూడా నడుస్తున్నది.



ఎవరి పాత్ర ఏమిటి?

బీజేపీతో టీడీపీ కలిసేట్టయితే సీపీఐ కూడా వారితో విడగొట్టుకోక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. తాము కాంగ్రెస్‌తో కలసి పోటీ చేస్తామని మరో సందర్భంలో సీపీఐ నేత ఒకరు సూచనగా అన్నారు. వామపక్షాలతో కలసి వెళతామని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు చెప్పారు. బీజేపీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిసే ఎవరితోనూ తమకు సంబంధం వుండబోదని సీపీఐ(ఎం) ఇప్పటికే స్పష్టంగా ప్రకటించింది, తమతో పొత్తుపై టీడీపీ కావాలనే ఎక్కువగా చెబుతున్నదని, ఇంకా నిర్ణయం జరగలేదని బీజేపీ నేతలు కొందరంటున్నారు. ఇంకా చాలా మార్పులు చూడవలసి వుంటుందని జనసేన ఆఫీస్ బేరర్ ఒకరు జోస్యం చెప్పారు. బీజేపీ మాట ఏమైనా ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ చేయబోమని మాత్రం టీడీపీ తేల్చి చెబుతున్న విషయం.షర్మిల టీడీపీ నేత లోకేశ్‌కు క్రిస్మస్ కానుక పంపడం, ప్రశాంత్‌కిశోర్ చంద్రబాబును కలవడంపై మీడియా హైప్ ఎక్కువగా వచ్చింది తప్ప తమ విధానంలో మార్పు వుండదని వారంటున్నారు. ఈ లోగా మాజీ జేడీ లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీ అంటూ స్థాపించి ప్రత్యేక హోదాను కీలక ఎజెండాగా ప్రకటించారు. మొదటి కార్యక్రమంగా వాజ్ పేయి జయంతి జరిపారు! ఈ చిన్న పెద్ద విభిన్న రాజకీయశక్తుల వైఖరి ఎలావుండేది ఎన్నికల ప్రకటన తర్వాతనే స్పష్టమవుతుంది. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఇటీవల వ్యాఖ్యానించినట్టు వైసీపీపై అసంతృప్తి, తెలుగు దేశంపై పూర్తి విశ్వాసం లేకపోవడం ఏపీ రాజకీయాల్లో ప్రధానాంశాలుగా కనిపిస్తున్నాయి. తెలంగాణలో శాసన సభ ఎన్నికలు ముగిసినప్పటికీ లోక్‌సభ పోటీ కాంగ్రెస్ బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య తీవ్రంగానే వుండవచ్చు. వచ్చే ఎన్నికల్లో తమకు 330 వరకూ స్థానాలు వస్తాయని బీజేపీ చెబుతున్నా 'ఇండియా' వేదిక పార్టీలు కలసి కట్టుగా విసిరే సవాలు విసురుతున్న నేపథ్యంలో దక్షిణాదిలో సీట్లు పెంచుకోవాలని వ్యూహాలు రచిస్తున్నది. ఈ పూర్వ రంగంలో ఏపీ, తెలంగాణ లలో ప్రాంతీయ పార్టీలు బీజేపీ ఛాయల్లోనే కొనసా గడం రాష్ట్రాలకు దేశంలో ప్రజా స్వామ్యానికి కూడా నష్టం కలిగించే విషయం. తెలంగాణలో కాంగ్రెస్ కూ డా బీజేపీపై రాజకీయ సైద్ధాంతిక పోరాటం పదును పెంచవలసే వుంటుంది. అనేక రాష్ట్రాలల్లో ఆ పార్టీ తన స్థానిక ప్రత్యర్థులపై ఎక్కుపెట్టినంతగా బీజేపీ మతతత్వంపై పోరాడాలని భావించడం లేదు. పెద్ద పార్టీగా లౌకికశక్తుల ఐక్యత కోసం తగినంత కృషి చేయడమూ లేదు. మరో మూడు నాలుగు రోజుల్లో 'ఇండియా'లో సర్దుబాట్లు పూర్తవుతాయని చెబుతున్న దృష్ట్యా ఏం జరుగుతుందో చూద్దాం. ■

> తెలంగాణలో శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటికీ లోక్‌సభ పోటీ కాంగ్రెస్ బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య తీవ్రంగానే వుండవచ్చు. వచ్చే ఎన్నికల్లో తమకు 330 వరకూ స్థానాలు వస్తాయని బీజేపీ చెబుతున్నా 'ఇండియా' వేదిక పార్టీలు కలసి కట్టుగా విసిరే సవాలు విసురుతున్న నేపథ్యంలో దక్షిణాదిలో సీట్లు పెంచుకోవాలని వ్యూహాలు రచిస్తున్నది. ఈ పూర్వరంగంలో ఏపీ, తెలంగాణలలో ప్రాంతీయ పార్టీలు బీజేపీ ఛాయల్లోనే కొనసాగడం రాష్ట్రాలకు దేశంలో ప్రజాస్వామ్యానికి కూడా నష్టం కలిగించే విషయం. తెలంగాణలో కాంగ్రెస్ కూడా బీజేపీపై రాజకీయ సైద్ధాంతిక పోరాటం పదును పెంచవలసే వుంటుంది.

'కారు' షెడ్డుకేనా?

తెలంగాణలో ఇటీవల జరిగిన ఎన్నికల పోటీల్లో 'కారు' తుక్కు తుక్కయింది. మార్కెట్లో చాలా వెరైటీ కార్లు ఉన్నా...పాత అంబాసిడర్ కారుతో శత్రువును ఢీ కొట్టబోయి దెబ్బలు తగిలించుకుంది. హెడ్‌లైట్లు మాత్రం డ్యామేజ్ కాలేదు. అన్ని వైపుల నుంచి గుద్దడంతో కారు సొట్టలు పడ్డాయి. వెనుక బ్యాక్‌లైట్లు పగిలిపోయి వైర్లు బయటకు తేలాయి. డోర్లు బిగుసు పోయాయి. టైర్లలో గాలి తగ్గిపోవడంతో ఆ కారు రోడ్ల మీద వంకలు, వంకలు తిరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో కారును షెడ్డుకు పంపించారు. దాన్ని పరిశీలించిన కారు మెకానిక్ గుండెలు బాదుకున్నాడు. ఇప్పటివరకు నేను ఎన్నో యాక్సిడెంట్లు చూశాను, ఎన్నో కష్టమైన రిపేర్లు చేశాను. కానీ ఇలాంటి ప్రమాదాన్ని నా జీవితంలో ఇంతవరకు చూడలేదు. అంబాసిడర్ కారుతో అంత స్పీడ్ పోతారా? తాగి ఉన్నారా ఏంది? అంటూ మెకానిక్ దెప్పిపొడిచాడు. అయ్యిందేదో అయింది. రిపేర్ చేసి కారును రోడ్డెక్కించాలని 'ఓనర్' ప్రాధేయపడ్డాడు. దీన్ని రిపేర్ చేసేందుకు కాస్తా సమయం ఎక్కువగానే పడుతుంది. ఖర్చు కూడా బాగానే అయితది. దీనికి ఒప్పుకుంటే నేను పని మొదలు పెడతానంటూ మెకానిక్ నిర్మోహమాటంగా చెప్పిండు.రిపేర్ తర్వాత వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కారు హైస్పీడ్‌గా ఉరకాలి అని చెప్పారు. అయితే సపోర్టింగ్ డ్రైవర్‌ను నియ మించుకోవాలని మెకానిక్ సూచించారు. ఒకరు కాకపోతే మరొకరు డ్రైవర్ చేసేలా ఉండాలన్నారు. దీంతో ఆ కారు ఓనర్ ఆలోచనలో పడి సపోర్టింగ్ డ్రైవర్ కోసం వెతుకులాట మొదలు పెట్టాడు. అనుకున్నట్టే చేదోడు, వాదోడుగా ఉండే డ్రైవర్ దొరికాడు. కానీ కారు ఇంకా రిపేర్ కాలేదు.ఆలోపు ఇద్దరు డ్రైవర్ల మనసులు కలిశాయి. యమజోరు మీద ఉన్నారు. ఒకరినొకరు సహకరించుకుంటున్నారు. ఎంపీల సస్పెన్షన్‌లో అది రుజువైంది. గారాల పట్టి మాత్రం రాహుల్‌గాంధీ డీఎన్ఏలోనే హిందూత్వ వ్యతిరేకత ఉందంటూ చెప్పుకొచ్చారు.

- గుడిగ రఘు

కుక్కతోక వంకర!

'కుక్కతోక వంకర' అన్నట్టు పాలన పరంగా ఎన్ని కొత్త విధానాలు ప్రవేశపెట్టినా అధికారుల తీరు మాత్రం మారడం లేదు. ప్రభుత్వ నిర్ణయాలు, విధివిధానాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన ఉద్యోగ వర్గం సొంత తెలివి తేటలను వాడుతూ సర్కాకు చెడ్డ పేరు తెస్తోంది. తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పన్నులు చెల్లిస్తేనే దరఖాస్తులు తీసుకుంటామని బోడి గుండుకు మోకాలికి ముడిపెడుతున్న ఘటనలు అక్కడక్కడా చోటు చేసుకుంటున్నాయి. 'మీ ఇంటి పన్ను ఇంత బకాయి ఉంది, మీ నల్లా పన్ను ఇంత బకాయి ఉంది' అంటూ లెక్కలు చెప్పి, అన్ని కడితేనే దరఖాస్తుల సంగతి అంటూ చావుకబురు చల్లగా చెబుతున్నారు. పన్నులు కడితేనే ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవాలని ఎక్కడా చెప్పలేదని ఎవరైనా నిలదీస్తే...ఎప్పుడైనా కట్టాల్సిందే కదా ఇప్పుడు కట్టండి అంటూ హుకుం జారీ చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గొంతుపై కత్తిపెట్టి ఇస్తావా చస్తావా? అంటూ, సంక్షేమ పథకాల అమలుకు పన్నులను ముడిపెడుతుండటంపై సర్కార్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

- ఊరగొండ మల్లేశం

బై అంటావా.. బైబై అంటావా...


జంధ్యాల రఘుబాబు
9849753298

"సుస్వాగతం అన్న నోటితోనే ఇక సెలవ్ అంటారు ఈ ప్రజలు. వీళ్ళకు ఒకసారి ఉన్న సెంటిమెంట్లు ఇంకోసారి ఉండవ్, నేనున్నన్ని రోజులూ ఎంత సేవ చేశాను, ఎంత బాగా చూసుకున్నాను!! నేనుండను అన్న విషయం తెలిసి కూడా వాళ్ళకు కావలసింది ఇచ్చాను"


ఇలా అన్నది ఏ రాజకీయ పార్టీ అధిపతో కాదు, ఏ బడా వ్యాపారో కాదు, ఏ సినిమా హీరోనో హీరోయినో కాదు మరెవరు అని కోప్పడవద్దు, కాస్త ఓపిక పట్టండి, కాస్త సహనం అలవర్చుకొండి.

"పడతాము, అలవర్చుకొంటాము గాని అసలామాట అనిందెవరో చెప్పండి, తరువాత మాకు బొచ్చెడు పనులున్నాయి, వాట్సప్‌లో మెసేజీలు చూసుకోవాలి, స్టేటస్ అప్డేట్ చేయాలి, ముఖపుస్తకంలో నేను పెట్టిన పోస్టుకు ఎన్ని ఇష్టాలు, ఎన్ని పంచుకోవడాలు, ఎన్ని వ్యాఖ్యలు అంటే ఎన్ని లైకులు, ఎన్ని షేర్లు, ఎన్ని కామెంట్లు చేశారో చూసుకోవాలి, నాకస్సలే టైం లేదు."


ఐతే మీరు తప్పక తెలుసుకోవాలి, అలా అనింది ఎవరో. అలా అనింది మీరు లేదంటున్న టైమే, అంటే కాలమే. అలా అనింది పాత సంవత్సరం. ఇప్పుడు చెప్పండి ఆ పాత సంవత్సరాన్ని ఎలా వాడుకున్నారు? అంటే ఇంకా ఒకరోజు మిగిలే ఉంది కాని అప్పుడే దాన్ని పాతదంటే కోప్పడుతుంది, బాధ పడుతుంది. దానికీ సెంటిమెంట్లు ఉంటాయి మనుషుల్లాగా. తానుండనని, వెళ్ళిపోతున్నానని చెబుతోంది కూడా.

ఐనా మీరు వాడుకోవడమేమిటి, అదే మిమ్మల్ని వాడుకుంటుంది. కొందరినైతే చెరుకు రసం మిషనులో లాగ రెండుమూడు సార్లు తిప్పి, తిప్పి మరీ పిప్పి చేస్తుంది. అలా పిప్పి కావడం కోసమే మేమంత కష్ట పడేది, కొత్త సంవత్సరమొచ్చాక మళ్ళీ కొత్త చెరకు గడలా నిండుగా నిగనిగలాడుతూ ఉంటాము మేము అని ఎవరు చెబుతారో వాళ్ళు ఎలా చెబితే అలా వింటుంది కాలం. వాళ్ళకు దాసోహమంటుంది కాలం. ఇంతకీ కాలమంటే ఏమిటి? గడియారమా, వాచీనా, టైమెంతో చూపించే సెల్లుఫోనా, రోజులను చూపెట్టే క్యాలెండరా, లేక ఎప్పుడూ రాయకుండా కొత్తగా ఉండే డైరీనా? ఇలా ఎన్నెన్నో ప్రశ్నలకు సమాధానం కావాలంటే మీరు చదవాలి. పుస్తకాల్ని చదవాలి, కాలాన్ని చదవాలి.

సమయాన్ని బాగా వాడుకోవడమంటే జీవితంలోని నవరసాల్ని ఆస్వాదించాలి. ఎప్పుడూ సీరియస్సుగా ఉండడం అంత మంచిది కాదు. కూసింత కళాపోషణ అవసరం. నవ్వుతూ, నవ్విస్తూ ఉండాలి. నవ్వించేవారిని దగ్గరకు తీయాలి, దాని విలువ తెలుసుకుంటే మిగతా ఎనిమిది రసాలు వాటంతట అవే వస్తాయి, ఎవ్వరూ చెప్పకుండానే మీరు ఆస్వాదిస్తారు వాటిని. కష్టపడి చదవకండి, ఇష్టపడి చదవండని బీవి పట్టాభిరాం లాంటి హిప్నోటిస్టులు చెప్పినా, పుస్తకాలు రాసినా వాటిని తెచ్చుకొని చదివినా ఈ కష్టం, ఇష్టం, సమయం ఇలా కొన్ని విషయాలు మనకు అర్థమే కావు ఎన్నాళ్ళకీ. అలాగని అర్థం చేసుకోవడానికి ఎంత ప్రయత్నించినా మీరు దాన్ని అందుకోలేదని అనుకుంటే ఒక సలహా. ఉదయం లేచినప్పటినుండీ ఏదో ఒకటి చేస్తూ ఉండండి. కొన్నిరోజులకు మీకిష్టమైనదేదో తెలిసి పోతుంది. రోజూ ముచ్చు మొహం అని ఎవరినైతే తిట్టుకుంటారో వారికి ఫోను చేయండి, సరిగా మాట్లాడకుంటే మళ్ళీ చేయండి, మళ్ళీ మళ్ళీ చేయండి. అలా చేసి చేసి విసుగు తెప్పించినాక ఏదో ఒక రోజు మీరు చేసేలోగా ఆ సో కాల్డ్ మనిషి నుండి మీకు కాల్ వస్తుంది. అదే టైమంటే. మీరు దాన్ని సరిగా వాడుకున్నట్టే.



ఏవో ఛానల్సు తిప్పుతుంటే టీవీలో పాట వస్తోందొకరోజు. ఇద్దరు ప్రేమికులు పాడుకుంటున్నారు, దినం దినం మనోహరం అని, రోజూ కొత్తగా ఉందామని ఇలా కవి రాసినట్టు, సంగీత దర్శకుడు ట్యూను కట్టినట్టు, కోరియో గ్రాఫర్ చెప్పినట్టు చేస్తున్నారు వాళ్ళు. నిజంగా కవి తాను యవ్వనంలో ఉన్న రోజుల్లోకి పోయి రాసినట్టున్నాడు. ఏదో అలవాటుగా వినడం, వదిలేయడం మనకలవాటైంది కాని కొద్దిగా చెవులు అటువైపు పెట్టి వింటే ఇలాంటివెన్నో. ఇంతకీ రోజురోజుకు తేడా ఉంటుంది, కొత్తగా ఉంటుంది అని మనకు వేరేవాళ్ళు చెప్పాలా? మనకు మనం తెలుసు కోలేమా అని పించింది. మనకు తెలిసినవే పాటించము, కొత్తవి తెలుసు కొని ఏమి పాటిస్తాము అని ఎవరైనా అను కుంటే దాల్ లో పావ్ వేసినట్టే. మనం అన్నీ చూస్తూ ఉంటాం, వింటూ ఉంటాం కాని మనకు నిజంగా అవసరమైనవి కొన్ని పాటించం.



అసలైన విషయం ఒకటుంది. కాలమంటే శ్రమ. కాలమంటే కష్టం చేయడం. కోతులుగా మొదలైన ప్రయాణం కాలం కరిగే కొద్దీ, జరిగే కొద్దీ నిదానంగా మనుషులై కూచున్నారు. ఒక్కోరోజు గడిచే కొద్దీ తెలివి పెంచుకున్నారు. రాణులు, రాజులు పోయి తమను తామే ప్రజాస్వామ్యమని ఏలుకుంటున్నారు. ఎప్పుడూ బలమైనోళ్ళే ఏలుతున్నారు దానికి రకరకాల పేర్లు పెడుతున్నారు. అలా కాలం గడిచే కొద్దీ తమను తాపు పాలించుకోవడమే కాదు, తామందరూ సమానంగా పంచుకునే రోజులొస్తాయి. భూమి అందరిది, పనిముట్లు అందరివి, పని అందరిది, శ్రమ అందరిది, ఉత్పత్తి అందరిది, సంపాదన కూడా అందరిది, ఆస్తులు అందరివి. ఇలా కాలం గడిచే కొద్దీ మనుషుల్లో వచ్చే మార్పే అది. ఉందిలే మంచి కాలం ముందు ముందునా అని మహాకవి అందుకే చెప్పాడు. అప్పుడు పాత కాలానికి బై బై చెప్పి కొత్త కాలానికి వెల్‌కమ్ అంటూ స్వాగతం పలుకుతారు. కాలమంటే మార్పు అని అప్పుడు అందరూ తెలుసుకుంటారు మరి. ఆ కాలం వైపు పరిగెత్తడానికి మరో సంవత్సరం వస్తోంది. అందరికీ **హ్యాపీ న్యూ ఇయర్**... ■

"ఓ 2024 సంవత్సరమా!?"

"నీవూ కొలువుదీరబోయే
సమయం ఆసన్నమైంది!!

ఏదీ నీ మ్యానిఫెస్టో?
ప్రకటించు ఇప్పటికైనా!?

నీ పాలనా కాలంలో...
అంటే 2024 సంవత్సరంలో

ఏ యుద్ధాలు ఆగిపోతాయా?
ఏ పసిపిల్లలు, వృద్ధులు, మహిళలు
యుద్ధోన్మాదానికి, ఆధిపత్య పోరుకు
బలి కావడం ఆగుతుందా?

ఏ చిన్నారులకు కాలుష్యం లేని గాలి,
కల్తీ లేని నీరు, కల్మషం లేని సమాజం
ఇచ్చే దిశలో ఒక్క అడుగైనా పడుతుందా?
ఏ బాలికలు, మహిళలు ధైర్యంగా,
సురక్షితంగా, స్వతంత్రంగా,
ఆత్మగౌరవంతో, ఆత్మనిర్భరతతో జీవించే
వాతావరణం ఏర్పడుతుందా?

ఏ అడ్డదారుల్లో ఓట్లు కొల్లగొట్టే వారు
అలవికాని డొల్ల హామీలివ్వడం
మానేస్తారా?
ఏ పేదలని కొట్టి పెద్దలకిచేచ్చే
విధానాలు ఆపేస్తారా?
ఏ ఈ క్రమంలో పేదలను, చేతగాని
అభాగ్యులను సోమరిపోతులుగా,
దోచుకునే వారుగా చిత్రీకరించి,
ప్రజలందరికీ వారిపట్ల
కసి పెంచే (కు)యత్నాలు ఆపేస్తారా?

ఏ నిరాశ, నిస్పృహలను విడిచి,
భవిష్యత్తు పట్ల గొప్ప ఆశలతో, ఆకాంక్షలతో
సరైన అవకాశాలు అందిపుచ్చుకునే
నైపుణ్యాలను యువతకు అందజేస్తారా?
ఏ సమాజంలో అపార సంపద సృష్టించే
కష్టజీవుల పట్ల
కొద్దిపాటి సానుభూతి కలిగి,
వారి శ్రమను దోచుకునే దొరల దాష్టీకాన్ని
రూపుమాపే చర్యలు మొదలవుతాయా?

ఏ ఎన్నో వేదనలు, ఎన్నో ఒత్తిళ్ళ,
మరెంతో దు:ఖ భాజితమైన
ఈ ప్రపంచంలో.. ఇవేవీ లేనట్లు..
"వినోదం" వెంట ప్రతిపూట,
ప్రతి క్షణం దారీ తెన్నూ లేక పరిగెడుతున్న
సమాజ భవిష్యత్ ముఖచిత్రం
"యువత" ఇప్పటికైనా
సరైన దారిలో నడుస్తుందా!?

ఏ దేవుడు తమ గోడు వింటాడని,
తమ సంతోషాలకు కారణమని
విపరీతంగా విశ్వసించే అమాయక భక్తులు
మతం, రాజకీయం వేరు వేరని,
కుటిల రాజకీయుల కుట్రలను
గుర్తించే రోజు వస్తుందా!?

ఇవన్నీ నెరవేర్చాలని మా డిమాండ్!
నెరవేరుస్తావని మా అపరిమిత విశ్వాసం!!
మేమంతా నీ వెంట నడుస్తాం!
విశాల విశ్వం నీతో నడిచేట్లు చూస్తాం!!

మా అందరి ఓట్లూ ఏకగ్రీవంగా నీకే!"

- గిరిధర్, 9849801947

సీఎంను కలిసిన మాజీ డీఎస్పీ నళిని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



మాజీ డీఎస్పీ నళిని శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ సాధన కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ఆమెకు తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో ఉన్న అడ్డంకులేంటని గతంలో పోలీసు అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ప్రశ్నించిన సంగతి విదితమే. ఆమెకు తిరిగి డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వలేకపోతే అదే స్థాయిలో మరేదైనా ఉద్యోగం ఇచ్చే అంశాన్నైనా ఆలోచించాలని ఆయన సూచించారు. అవసరమైతే తనను కలిసేందుకు నళినికి అవకాశం కల్పించాలని కూడా సీఎం గతంలో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలోనే ఆమె ముఖ్యమంత్రిని కలిశారు.

గిగ్ వర్కర్లకు రూ.5లక్షల ప్రమాద బీమా జర్నలిస్టులకు కూడా..

- ఉత్తర్వులు జారీ..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రవాణా, రవాణాయేతర ఆటో డ్రైవర్లు, స్విగ్గీ, జుమోటో వర్కర్లు (గిగ్ వర్కర్లు) హోంగార్డులు, వర్కింగ్ జర్నలిస్టుల కోసం రూ. ఐదు లక్షల ప్రమాద బీమాను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సంబంధిత ప్రీమియాన్ని కూడా ప్రభుత్వమే భరించనుంది. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ ఇటీవల నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు వారికి ప్రమాద బీమా కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

టీచర్లను ఇబ్బంది పెట్టొద్దు

- టీఎస్‌యూటీఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు మొత్తం టీచర్లు స్కూల్ లోనే ఉండాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించడాన్ని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించింది. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి 12.30 గంటలకు కార్యదర్శి మల్లయ్య భట్టు, ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జూమ్ మీటింగ్ నిర్వహిస్తారనీ, అందువల్ల స్కూల్ టీచర్లు అంతా అర్ధరాత్రి దాటేవరకు స్కూళ్లలోనే ఉండాలని ఆదేశించడం సరికాదని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి శనివారం నాడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. "ఆదివారం పైగా నూతన సంవత్సరం. ఉపాధ్యాయులకు కుటుంబాలు లేవా? వారు కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలనే కోరిక ఉండదా" అని ప్రశ్నించారు. అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు పూర్తయ్యాక మహిళా ఉపాధ్యాయులు ఇండ్లకు ఎలా వెళ్ళాలో అధికారులే చెప్పాలన్నారు. నైట్ డ్యూటీ కోసం ఒకరిద్దరు ఉపాధ్యాయులను అదనంగా ఉండమంటే సరిపోతుందనీ, కానీ మొత్తం ఉపాధ్యాయులంతా అర్ధరాత్రి దాటే వరకు స్కూళ్లలోనే ఉండాలంటూ ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాపాలనకు నేడు, రేపు సెలవు

- మంగళవారం యధావిధిగా ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిన్నటి దాకా జనంతో కిటకిటలాడిన ప్రజాపాలన కేంద్రాలు నేడు, రేపు మూగబోనున్నాయి. డిసెంబర్ 31 ఆదివారం కావడం, జనవరి 1ని రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో వరుసగా రెండు రోజుల పాటు ఆయా కేంద్రాలు తెరుచుకోవు. జనవరి 2న అవి తిరిగి ప్రారంభమై జనవరి 6 వరకు యధావిధిగా పని చేయనున్నాయి. కాగా గురువారం 7,46,414, శుక్రవారం 8,12,862 దరఖాస్తులు వచ్చాయనీ, ఇప్పటి వరకు వచ్చిన అర్జీలను అధికారులు పరిశీలిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

ఏజీగా సుదర్శన్‌రెడ్డి నియామకం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా హైకోర్టు సీనియర్ న్యాయవాది ఏ సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఎప్పుడు బాధ్యతలు స్వీకరిస్తే, అప్పటినుంచి ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖలకు సమాచారాన్ని అందచేశారు.

కోలా జనార్థన్ మృతికి కేసీఆర్ సంతాపం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ ఉద్యమకారుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కోలా జనార్దన్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఆయన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నట్టు శనివారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపినట్టు పేర్కొన్నారు.

కాలం చెల్లిన కోర్సులు వద్దు ఉపాధి కల్పించే కోర్సులు కావాలి

- ఉన్నత ప్రమాణాలతో ఐటీఐలు
- టాటా టెక్నాలజీ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రపంచంతో పోటీపడేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ యువతకు అందించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. శనివారం ప్రముఖ వ్యాపార సంస్థ టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేమయ్యారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉపాధి లభించేలా ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టాలని చెప్పారు. కాలం చెల్లిన కోర్సులతో యువత సమయాన్ని, విద్యను వృథా చేయడం సరికాదనీ, ఆధునిక మార్పుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాలుగా సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని 50 ప్రభుత్వ ఐటీఐల్లో రూ. రెండువేల కోట్ల వ్యయంతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందించేందుకు టాటా సంస్థ అంగీకారం తెలిపింది. దీనికి అవసరమైన ఒప్పందం చేసుకొనేందుకు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కోరారు. ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్ తయారీ, అధునాతన సి.ఎన్.సి మెషినింగ్ టెక్నీషియన్, ఈవీ మెకానిక్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్ వంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో తగు నైపుణ్యాన్ని ప్రభుత్వ ఐటీఐల్లో అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 50 ప్రభుత్వ ఐటీఐలను గుర్తించినట్టు అధికారులు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, కార్మిక, ఉపాధికల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, ఐ.టి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, సీఎంఓ అధికారులు శేషాద్రి, షానవాజ్, అజిత్ రెడ్డి, టాటా టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పీవీ కౌల్గుడ్, గ్లోబల్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొందూ దొందే : బీజేపీ విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడం, డిజైన్ లోపాలు, స్కామేశ్వరంగా మారిన కాళేశ్వరం విషయాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే అని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ విమర్శించారు. శనివారంనాడిక్కడి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల తప్పిదాలకు ఇంతవరకు ఏ ఒక్కరినీ బాధ్యుల్ని చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సీబీఐ విచారణను ఎందుకు కోరడం లేదన్నారు.

రెజ్లింగ్ ఫెడరేషన్ నూతన పాలక మండలిని రద్దు చేయాలి

- ఎన్నికల ఎత్తుగడలో భాగమే సస్పెన్షన్
- మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ కనుసన్నల్లోనే కొత్త పాలక మండలి
- మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించటంలో ప్రభుత్వాలు విఫలం
- విలేకర్ల సమావేశంలో ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి
- ఉచిత బస్సు ప్రయాణం భేష్..
- అన్ని గ్రామాలకూ సౌకర్యం కల్పించాలి : రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇటీవల ఎన్నికైన రెజ్లింగ్ ఫెడరేషన్ నూతన పాలకమండలిపై కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వేటువేయడం ఎన్నికల ఎత్తుగడలో భాగమేనని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి విమర్శించారు. ఆ కమిటీని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని మోటూరి ఉదయం భవన్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి, నాయకులు కేఎన్ ఆశాలతతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబ్ల్యూఎఫ్ఐ నూతన అధ్యక్షుడు సంజయ్‌సింగ్ బీజేపీ ఎంపీ, అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌కు అత్యంత సన్నిహితుడని తెలిపారు. సంజయ్‌సింగ్‌ను అడ్డుపెట్టుకొని మరోసారి రెజ్లింగ్ సమాఖ్యను ఏలాలని ఆయన భావిస్తున్నాడని అభిప్రాయపడ్డారు. తాత్కాలిక సస్పెన్షన్లతో మాయ చేయాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. సంజయ్‌సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికైన రోజు ఢిల్లీలోని నివాసంలో తానే గెలిచినంతగా బ్రిజ్‌భూషణ్ సంబురాలు చేసుకోవడమే దీనికి నిదర్శనమని గుర్తు చేశారు. సంజయ్‌సింగ్ ఎన్నికకు నిరసనగా సాక్షి మాలిక్ కుస్తీలకు స్వస్తి చెప్పగా.. బజరంగ్ పునియా, బధిర ఒలింపిక్స్ రెజ్లింగ్ చాంపియన్ వీరేందర్ సింగ్ పద్మశ్రీ పురస్కారాన్ని వెనక్కి ఇచ్చేస్తామంటూ ప్రకటించారని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల వేళ ఈ అంశం మరోసారి తెరపైకి వస్తే తమకు ప్రతికూలంగా మారుతుందని బీజేపీ భావించి ఉండవచ్చు, అందువల్ల ఇన్ని రోజులు పెదవి విప్పని బీజేపీ ఇటు సార్వత్రిక, అటు హర్యానా అసెంబ్లీ ఎన్నికల దష్ట్యానే ఇప్పుడు చర్యలు చేపట్టిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎన్నికలు, ఓట్లు, సీట్ల యావ తప్పితే..మహిళల మనోభావాలు వీరికి పట్టవా? అని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికలు ముగియగానే సస్పెన్షన్ ఎత్తివేస్తే పరిస్థితి ఏమిటనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతున్నదని వాపోయారు. అదే జరిగితే దేశ వ్యాప్త ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

అమలు కాని చట్టాలు..

మహిళల రక్షణ కోసం చట్టాలున్నప్పటికీ అమలు చేయటంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని పుణ్యవతి ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో స్త్రీకి ఉన్న భద్రత ప్రశ్నగానే మిగిలిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పని చేసే చోట వేధింపులను ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. అన్ని చోట్ల కమిటీలు వేయాలని చట్టం చెప్పినప్పటికీ పెడచెవిన పెడుతున్నారని విమర్శించారు.

మల్లు లక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మూడు వేల గ్రామాలకు ఇప్పటికీ బస్ సౌకర్యం లేదని గుర్తు చేశారు. ఆయా గ్రామాల మహిళలకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బెల్ట్ షాపులు ఎత్తేయాలనీ, తద్వార పెడమార్గం పడుతున్న యువతను కాపాడాలన్నారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, లైంగిక దాడుల నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలుకు నిబంధనల పేరుతో పేదలకు పథకాలను దూరం చేయొద్దని కోరారు.ఆ తర్వాత రెజ్లింగ్ ఫెడరేషన్ నూతన పాలక మండలిని రద్దు చేయాలంటూ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు.

పార్టీపై పట్టు.. పరిపాలనలో బిజీబిజీ...

- నిత్యం సమీక్షలు.. పలు అంశాలపై సమావేశాలు
- నేతలు, సందర్శకులకు అపాయింట్‌మెంట్లు
- పలు కీలకాంశాలపై సత్వర నిర్ణయాలు
- అడ్మినిస్ట్రేషన్‌లో స్పీడు పెంచుతున్న రేవంత్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీసీసీ అధ్యక్షుడిగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించటం ద్వారా పార్టీపై పట్టు సాధించిన రేవంత్‌రెడ్డి... ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పరిపాలనలో బిజీబిజీగా గడుపుతున్నారు. సీఎంగా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి గత నాలుగు వారాలుగా నిత్యం సమీక్షలు, పలు అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ అడ్మినిస్ట్రేషన్‌లో తనదైన శైలిని ప్రదర్శిస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక, విద్యుత్ రంగాలపై శ్వేతపత్రాలతో గత ప్రభుత్వాన్ని సీఎం ఇరుకున పెట్టారు. ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. మరోవైపు వివిధ పార్టీల నేతలు, ప్రజా, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్లు ఇస్తూ వారి సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీనిస్తున్నారు. ఇదే సమయంలో పలు కీలకాంశాలపై రివ్యూలు నిర్వహిస్తూ, సత్వర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆ వెంటనే సంబంధిత జీవోలు విడుదలయ్యే విధంగా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ రకంగా పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవటం ద్వారా మరో మూడు నాలుగు నెలల్లో నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు, పద్నాలుగు సీట్లు సాధించాలన్నది రేవంత్ వ్యూహంగా కనబడుతున్నది.

శనివారం సీపీఐ (ఎం) రాష్ట్ర నేతలతో సీఎం రేవంత్ భేటీ అయిన సంగతి విదితమే. సినీ నటులు నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున దంపతులు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తదితరులు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం ప్రజా పాలన, అభయహస్తం దరఖాస్తులు, విద్యాశాఖపై సమీక్షలు నిర్వహించారు. 'మన ఊరు-మన బడి' నిధుల వినియోగంపై ఆయన విచారణకు ఆదేశించారు. ప్రయివేటు యూనివర్సిటీల మార్గదర్శకాలపై విచారణ చేపట్టాలంటూ ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు. టాటా టెక్నాలజీ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. తనను కలిసేందుకు వచ్చిన మాజీ డీఎస్పీ నళిని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన స్విగ్గీ బాయ్ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును అందజేసిన రేవంత్, ఆ తర్వాత పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రులు నారాయణ స్వామి, వైద్యలింగం తదితరులతో భేటీ అయ్యారు. 'గతానికి భిన్నంగా' ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ ప్రతీరోజూ సచివాలయానికి వస్తూ పరిపాలనలో జోరు పెంచుతున్నారు. ఈ జోష్ ఇప్పుడే కాదు.. ఎప్పుడూ ఇలాగే కొనసాగించాలని ప్రజాస్వామిక వాదులు, ప్రజలు కోరుకుంటున్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్యకు మాతృవియోగం

- చెరుపల్లి, పి ప్రభాకర్ సహా పలువురి నివాళి
- హైదరాబాద్ లో ముగిసిన అంత్యక్రియలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడిగె బసవపున్నయ్య తల్లి బొడిగె ఊషమ్మ (70) కన్నుమూశారు. అనారోగ్యంతో ఉన్న ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో ఈనెల 22న చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె భర్త బొడిగె లక్ష్మయ్య ప్రముఖ న్యాయవాది, వామపక్షవాది. వారికి కుమారులు సుందరయ్య, బసవపున్నయ్య, కుమార్తె ఉదయం ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం శోభనాద్రిపురం స్వగ్రామం. ఆమె మరణవార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఊషమ్మ భౌతికకాయాన్ని బంధువులు, కుటుంబ సభ్యుల సందర్శనార్థం వనస్థలిపురంలోని హుడాకాంప్లెక్స్ సాయినగర్ (ఎల్లమ్మ దేవాలయం) వద్ద ఆమె పెద్దకుమారుడు సుందరయ్య నివాసం వద్ద ఉంచారు. ఆమెను కడసారి చూసేందుకు బంధువులు, ఆ గ్రామ వాసులు, శ్రేయోభిలాషులు, సీపీఐ(ఎం) నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, నవతెలంగాణ సిబ్బంది పెద్దఎత్తున తరలివచ్చారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఉన్న సాహెబ్‌నగర్ శ్మశాన వాటికలో ఆమె అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. అంతకుముందు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, నవతెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) పి ప్రభాకర్, సంపాదకులు ఆర్ సుధాభాస్కర్, న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్, బుక్‌హౌజ్ సంపాదకులు కె ఆనందాచారి, ఇతర బోర్డు సభ్యులతోపాటు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, తెలంగాణ రజక సంఘం ప్రధాన కార్యదర్శి పి ఆశయ్య, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే) ప్రతినిధులు జి బుచ్చిరెడ్డి, ఎం సోమయ్య, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దూదిమెట్ల బాలరాజుగౌడ్, నవతెలంగాణ జనరల్ మేనేజర్లు ఎం వెంకటేశ్, రఘు, ఉపేందర్‌రెడ్డి, హైదరాబాద్ రీజియన్ మేనేజర్ లింగారెడ్డి, రంగారెడ్డి రీజియన్ మేనేజర్ మహేందర్, మొఫిషిల్ ఇన్‌చార్జీ జి వేణుమాధవరావు, బ్యూరోఇన్‌చార్జీ బివిఎన్ పద్మరాజు, సీనియర్ ఫొటో జర్నలిస్టు కెవెన్ హరి, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం సోమయ్య, హెచ్‌యూజే అధ్యక్షులు బి అరుణ్‌కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ తదితరులు ఊషమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బసవపున్నయ్య, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

అంబులెన్స్‌కు దారిచ్చిన సీఎం కాన్వాయ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించారు. తన హోదా, అధికారంకన్నా మానవత్వమే మిన్న అని నిరూపించారు. శనివారం ముఖ్యమంత్రి తన నివాసం నుంచి సచివాలయానికి వెళ్లే క్రమంలో కేబీఆర్ పార్క్ వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో ఓ అంబులెన్స్ అటుగా రావడం కనిపించింది. ఇది గమనించిన సీఎం అంబులెన్స్‌కు దారివ్వాలంటూ తన భద్రతా అధికారులకు సూచించారు. దీంతో సీఎం కాన్వాయ్ అంబులెన్స్‌కు దారిచ్చింది. అటుగా వెళ్తున్న కొందరు ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గతంలోనూ తన కోసం ట్రాఫిక్‌ను ఆపొద్దంటూ సీఎం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమైంది.

ఎస్టీయూటీఎస్ డైరీని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్టీయూటీఎస్) రూపొందించిన నూతన సంవత్సర డైరీని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ఎస్టీయూటీఎస్ నాయకులు తీసుకొచ్చారు. వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పట్ల కూలంకశంగా చర్చిస్తామని హామీ ఇచ్చారని ఎస్టీయూటీఎస్ అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఏ సదయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై కరుణాకర్‌రెడ్డి, డైరీ కన్వీనర్ ఎవి సుధాకర్ ఏఐఎస్టీఎఫ్ జాతీయ సభ్యులు ఎన్ పరమేష్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వంపై దాడులు...

గాజాపై ఇజ్రాయెల్ బాంబు దాడులకు పినరయ్ విజయన్ ఖండన



తిరువనంతపురం : కొన్ని నెలల నుంచి గాజాపై కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ బాంబుదాడులను కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఖండించారు. పాలస్తీనా ప్రజలను హతమార్చడమే లక్ష్యంగా ఇజ్రయిల్ సాగిస్తున్న దాడులను మానవత్వంపై దాడులని విజయన్ అన్నారు. శనివారం 91వ శివగిరి తీర్థయాత్రను పినరయ్ విజయన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఏసుక్రీస్తు జన్మస్థలమైన బెత్లెహాంలో ఈసారి క్రిస్మస్ వేడుకలు లేవు. క్రిస్మస్ దీపాలు, నక్షత్రాలు లేవు. అయినా ఈ సమయంలో క్రిస్మస్ ఎలా జరుపుకుంటారు? ముఖ్యంగా పాలస్తీనా గురించి విన్నప్పుడు ముస్లిం విశ్వాసుల చిత్రాలే గుర్తుకువస్తాయి. అయితే గాజాలో క్రైస్తవ సంఘం కూడా నివశిస్తుంది. ఈసారి శాంతి సందేశాన్నిచ్చే క్రిస్మస్‌ను పాలస్తీనియన్లు జరుపుకోలేకపోయారు.' అని ఆయన అన్నారు. అలాగే శివగిరి మఠాన్ని స్థాపించిన నారాయణ గురు కూడా శాంతి సామరస్య సందేశాన్నే వ్యాప్తి చేశారని విజయన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'నారాయణ గురు ఇచ్చిన సందేశం యొక్క కాంతి ఆ మట్టికి చేరినట్లయితే.. రక్తం ఏరులా ప్రవహించేది కాదు' అని మానవత్వం గురించి నారాయణ గురు చేసిన బోధనలను విజయన్ నొక్కి చెప్పారు. కాగా, శివగిరిలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కేరళ సహకార శాఖ ఆమంత్రి వి.ఎన్.వాసవన్, ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్, శ్రీనారాయణ ధర్మ పరిపాలన (ఎస్ఎన్‌డిపి) యోగం ప్రధాన కార్యదర్శి వెల్లపల్లి నటేశన్‌లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రాముడు హిందువులకే కాదు.. ప్రపంచం మొత్తానికి చెందినవాడు

- క్షీణిస్తున్న సోదరభావాన్ని పునరుద్ధరించాలి : ఫరూక్ అబ్దుల్లా

శ్రీనగర్: రాముడు కేవలం హిందువులకే కాదని, ప్రపంచం మొత్తానికి చెందినవాడని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి కృషిచేసిన ప్రజలందరినీ ఆయన అభినందించారు. శనివారం ఏఎన్ఐ వార్తా సంస్థతో ఫరూక్ అబ్దుల్లా మాట్లాడారు. 'రాముడు కేవలం హిందువులకు మాత్రమే చెందినవాడు కాదు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆయన చెందినవాడని నేను యావత్ జాతికి చెప్పాలనుకుంటున్నా. ప్రపంచంలోని ప్రజలందరికీ ఆయన ప్రభువు. ఇది పుస్తకాలలో రాసి ఉంది' అని తెలిపారు. 'ఆయన (రాముడు) సోదరభావం, ప్రేమ, ఐక్యత, ఒకరికొకరు సహాయం చేసుకోవాలన్న సందేశాన్ని ఇచ్చారు. మతం లేదా జాతితో సంబంధం లేకుండా అణగారిన ప్రజలను ఉద్ధరించాలని విశ్వవ్యాప్తంగా సందేశాన్ని ఇచ్చారు. ఈ ఆలయం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మన దేశంలో క్షీణిస్తున్న సోదరభావాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా నేను దేశ ప్రజలకు చెప్పాలనుకుంటున్నా. ఆ సోదరభావాన్ని కొనసాగించాలని ప్రతి ఒక్కరికీ నేను చెబుతున్నా' అని అన్నారు.

మార్చి 18 నుంచి 'పది' పరీక్షలు

- ఏప్రిల్ 2 వరకు నిర్వహణ
- ఆరు పేపర్లు ఏడు ఎగ్జామ్స్
- ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్‌కు వేర్వేరు పరీక్షలు
- టైంటేబుల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు-2024 మార్చి 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ రెండో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శనివారం టైంటేబుల్‌ను విడుదల చేశారు. పదోతరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ టైం టేబుల్ రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు ఆరు పేపర్లకు ఏడు సబ్జెక్టులతో పరీక్షలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. గతంలో జనరల్ సైన్స్ పేరుతో ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు ఒకేరోజు పరీక్ష నిర్వహించే వారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందనే విషయాన్ని అధికారులు గ్రహించి ఆరు పేపర్లకు ఏడు పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. దీంతో ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు వేర్వేరు పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అయితే ఆ రెండు సబ్జెక్టులనూ ఒకే పేపర్‌గా పరిగణిస్తామని స్పష్టం చేశారు.

పదోతరగతి పరీక్షల టైంటేబుల్
(ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు)

తేదీ	సబ్జెక్టు
18.03.2024 (సోమవారం)	ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్-ఎ) ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1 (కాంపొజిట్ కోర్స్) (ఉదయం 9.30 నుంచి మ॥ 12.50 వరకు) ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-2 (కాంపొజిట్ కోర్స్) (ఉదయం 9.30 నుంచి మ॥12.50 వరకు)
19.03.2024 (మంగళవారం)	సెకండ్ లాంగ్వేజ్
21.03.2024 (గురువారం)	థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
23.03.2024 (శనివారం)	మ్యాథమెటిక్స్
26.03.2024 (మంగళవారం)	సైన్స్ (పార్ట్-1 ఫిజికల్ సైన్స్)
28.03.2024 (గురువారం)	సైన్స్ (పార్ట్-2 బయలాజికల్ సైన్స్)
30.03.2024 (శనివారం)	సోషల్ స్టడీస్
01.04.2024 (సోమవారం)	ఓఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్) ఎస్ఎస్‌సి ఒకేషనల్ కోర్స్ (థియరీ) (ఉదయం 9.30 నుంచి 11.30 వరకు)
02.04.2024 (గురువారం)	ఓఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్) (ఉదయం 9.30 నుంచి మ॥12.30 వరకు)

ఎంజీఎంలో కలకలం

- పిల్లల వార్డులో రెండేండ్ల చిన్నారులకు కరోనా పాజిటివ్

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎంలో చిన్నపిల్లలకు కరోనా సోకడంతో కలకలం రేగింది. వరంగల్ జిల్లాలో చిన్నపిల్లలకు సైతం కరోనా వైరస్ సోకుతుండడంతో తల్లిదండ్రుల్లో అలజడి నెలకొంది. ఎంజీఎంలో ముగ్గురు చిన్నారులకు శనివారం కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. రెండేండ్లలోపు చిన్నారులు కోవిడ్ లక్షణాలతో బాధపడుతుండడంతో శుక్రవారం కోవిడ్ పరీక్షలు నిర్వహించగా చిన్నారులకు వైరస్ సోకినట్టు నిర్ధారణ అయింది. దీంతో వారికి ఐసోలేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. చిన్నపిల్లల్లో కరోనా వైరస్ కనిపించడంతో పీడియాట్రిక్ వార్డులో 20 బెడ్స్‌తో ప్రత్యేక కోవిడ్ వార్డును ఏర్పాటు చేశారు.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,870	-	---
22 క్యారెట్లు	58,550	-	---
కిలో వెండి	70,000	▲	330



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	110
రిటైల్ (లైవ్)	రూ.	132
స్కిన్‌తో	రూ.	191
స్కిన్‌లెస్	రూ.	218

బిజినెస్

ఎల్‌ఐసికి సాటిలేరెవరూ..
- 98.5 బీమా క్లెయింల పరిష్కారం
- ప్రయివేటు సంస్థలతో పోల్చితే టాప్



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) జీవిత బీమా క్లెయింల పరిష్కారంలో మెరుగైన పనితీరును కనబర్చింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డిఎ) గణంకాల ప్రకారం.. 2023 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 98.5 క్లెయింలను పరిష్కరించింది. కాగా.. ఇంతక్రితం ఏడాదిలో 98.7 శాతం క్లెయింల పరిష్కారంతో పోల్చితే స్వల్పంగా తగ్గినప్పటికీ.. ప్రయివేటు రంగ బీమా సంస్థలతో పోల్చితే అత్యంత మెరుగైన పనితీరును కనబర్చింది. బీమా పరిశ్రమలో దాదాపు 60 శాతం పైగా వాటాతో మార్కెట్ లీడర్‌గా ఉంది. కేవలం ఒక్క అంకె, రెండు అంకెల మార్కెట్ వాటా కలిగిన అనేక సంస్థలు క్లెయింల పరిష్కారంలో వెనుకబడి ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ప్రయివేటు జీవిత బీమా సంస్థలు 98 శాతం క్లెయింలను మాత్రమే పరిష్కరించాయి. ఇంతక్రితం ఏడాది ఈ నిష్పత్తి 98.1 శాతంగా ఉంది.

ఆర్థిక సంవత్సరం 2022-23లో గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో అన్ని బీమా కంపెనీలకు కలిపి 12.5 లక్షల క్లెయింలు రాగా.. 12.4 లక్షల క్లెయింలు పరిష్కారం అయ్యాయి. కాగా.. గ్రూప్ క్లెయింల్లో ఎల్ఐసి దాదాపు 99 శాతం పరిష్కరించింది. ప్రయివేటు సంస్థలు 99.4 శాతం సెటిల్ చేశాయి. జీవిత బీమా వ్యాపారంలో సరెండర్లు లేదా ఉపసంహరణల క్లెయింలు 25.6 శాతం పెరిగి రూ.2 లక్షల కోట్లకు చేరుకున్నాయి. వీటిలో ఎల్ఐసి చెల్లించినవే 56.3 శాతం పాలసీలు ఉన్నాయి. మొత్తం జీవిత బీమా పరిశ్రమ పాలసీదార్లకు చెల్లించిన ప్రయోజనాల విలువ రూ. 5 లక్షల కోట్ల వరకూ ఉంది. ఇది నికర ప్రీమియం ఆదాయంలో 64 శాతం. వ్యక్తిగత జీవిత బీమా వ్యాపారంలో 10.8 లక్షల డెత్ క్లెయింలు రాగా, కంపెనీలు 10.6 లక్షల క్లెయింలను పరిష్కరించి రూ. 28,611 కోట్లు చెల్లించాయి.గడిచిన ఆర్థిక సంవత్సరంలో సాధారణ, వైద్య బీమాకు సంబంధించిన 2.36 కోట్ల క్లెయింలు పరిష్కారం అయ్యాయి. వీటి విలువ రూ70,930 కోట్లుగా ఉంది. ఇంతక్రితం ఏడాది రూ.69,498 కోట్ల విలువ చేసే వైద్య బీమా క్లెయింలు సెటిల్ చేయబడ్డాయి. ఇదే సమయంలో క్లెయింల సగటు విలువ రూ.30,087గా నమోదయ్యింది. కాగా.. 2022-23లో ఇది రూ.30,087గా ఉంది.

గతేడాది 8 కోట్ల ఐటి రిటర్న్‌లు దాఖలు



న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 8 కోట్ల పైగా ఐటి రిటర్న్‌లు దాఖలు అయ్యాయి. 2023-24 మదింపు సంవత్సరంలో శుక్రవారం నాటికి ఈ రికార్డు చోటు చేసుకుందని ఐటి శాఖ వర్గాలు వెల్లడించాయి. 2022-23 మదింపు సంవత్సరంలో మొత్తం 7,51,60,817 రిటర్నులు దాఖలయ్యాయి. దీంతో పోల్చితే ఈ ఏడాది నూతన మైలురాయిని చేరుకున్నట్లు పేర్కొంది. ఇప్పటికే ఐటిఆర్ ఫైల్ చేసిన వారు ఏమైనా తప్పులుంటే 2023 డిసెంబర్ 31 నాటికి గడువు ఉంది

ఏడాదిగా వాడని యుపిఐ ఖాతాలు రద్దు



న్యూఢిల్లీ : ఏడాదిగా వాడని యుపిఐ ఖాతాలు ఇకపై పని చేయవు. గూగుల్ పే, ఫోన్‌పే, పేటియం ఇతర యుపిఐ యాప్‌లను ఖాతాదారులు ఏడాదిగా వాడకపోతే డియాక్టివేట్ చేయాలని నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) నిర్ణయం తీసుకుంది. ఈ విషయమై యుపిఐ, ఫిన్‌టెక్ వేదికలకు ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 31 నాటికి ఏడాదికి పైగా ఇన్‌యాక్టివ్‌గా ఉన్న ఐడీలను రద్దు చేయాలని సూచించింది. కొందరు వినియోగదారులు తమ బ్యాంక్ అకౌంట్లతో అనుసంధానం అయి ఉన్న ఫోన్ నంబర్ల స్థానంలో కొత్త సిమ్‌లను తీసుకుంటున్నారని.. ఆ పాత నంబర్లను మూడు నెలల తర్వాత టెలికాం కంపెనీలు కొత్త వాళ్లకు కేటాయించినప్పుడు నగదు బదిలీ సమస్యలు వస్తున్నాయని ఎన్‌పిసిఐ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఇన్‌యాక్టివ్ ఖాతాలను రద్దు చేయాలని నిర్ణయించింది.

భారత్ పే రెవెన్యూలో 182 శాతం వృద్ధి

BharatPe

న్యూఢిల్లీ : ఫిన్‌టెక్ వేదిక భారత్ పే 2022-23 ఆర్థిక సంవత్సరంలో 182 శాతం వృద్ధి తో రూ.904 కోట్ల రెవెన్యూ సాధిం చినట్లు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది రూ.321 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇదే సమయంలో రూ.886 కోట్ల నష్టాలను చవి చూడగా.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.158 కోట్ల నష్టాలకు తగ్గించుకుంది. అన్ని రకాల వ్యాపారాల్లో వృద్ధిని నమోదు చేసినట్లు భారత్ పే మధ్యంతర సిఇఒ, సిఎఫ్ఒ నలిన్ నెగి పేర్కొన్నారు.

రోడ్డు వెడల్పు పెంచడం దారుణం
- ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయం ముందు భూ బాధితులతో కాంగ్రెస్ ధర్నా



నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట అర్బన్ మండలం మిట్ట పల్లి గ్రామంలోని రైల్వే బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంద ని, కమీషన్ల కోసం రోడ్డు వెడల్పు పెంచడం దారుణమని టీపీసీసీ సభ్యు డు దరిపల్లి చంద్రం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైల్వే బ్రిడ్జి బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ విషయాన్ని అత్తు ఇమామ్ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే భూబాధితులకు న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. గతంలో చేసిన సర్వే ఆధారంగా బ్రిడ్జి నిర్మించాలని, కొత్తగా నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణం చేయకుండా అడ్డుకుంటామని అన్నారు. ఈ విషయాన్ని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, డిసిసి మైనార్టీ అధ్యక్షుడు మజర్ మాలిక్, పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశద్, అయుబ్, నవాజ్ పాల్గొన్నారు.

మీడియా అతిపెద్ద వ్యాపారం

(మొదటిపేజీ తరువాయి)

చర్చా లేకుండా మూడు క్రిమినల్ చట్టాలను ఆమోదించారని గుర్తుచేశారు. మూడు రైతు చట్టాలకు సంబంధించిన బిల్లులను పార్లమెంట్ కమిటీలు డ్రాఫ్ట్ చేయలేదని, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీకి పంపలేదని, వ్యవసాయానికి సంబంధించిన ప్రత్యేక కమిటీ ముందు పెట్టలేదని పేర్కొన్నారు. ఆ బిల్లులను కార్పొరేట్లు తయారు చేశారని విమర్శించారు. ఓటింగ్‌కు డిమాండ్ చేస్తారని ఎంపీలను సస్పెండ్ చేసి ఆ బిల్లులను మూజువాణి ఓటుతో ఆమోదించారని విమర్శించారు. కీలకమైన బిల్లులను ఆమోదించుకునేందుకు మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్ చేస్తున్నదని విమర్శించారు. ప్రతిపక్షాలను ప్రశ్నిస్తున్న మీడియా, అధికార బిజెపిని ప్రశ్నించటం లేదని సాయినాథ్ విమర్శించారు.

ప్రజాస్వామ్య పునాదులపై దాడి

ప్రజాస్వామ్య పునాదులపై దాడి జరుగుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్యం ముందుకు సాగాలంటే, అసమానతలు తగ్గడం, భయోత్పాత వాతావరణం క్షీణించడం, మానవ హక్కుల హననం జరగకుండా ఉండటం ముఖ్యమని అన్నారు. కానీ ప్రస్తుతం ఈ మూడు అంశాల్లో తిరోగమనం ఉందని, దీంతో ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతున్నదని చెప్పారు. దేశంలో కరోనా మరణాలపై స్పష్టమైన లెక్క లేదన్నారు. కరోనాతో భారతీయులు ఐదు మిలియన్లపైగా మరణించారని అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయని, మన విశ్వగురు (ప్రధాని మోడీ) కేవలం 4.86 లక్షల మంది చనిపోయినట్టు చెప్పారని గుర్తుచేశారు. తీవ్ర విమర్శలు వచ్చిన తరువాత ఆ లెక్కను కేంద్ర ప్రభుత్వం సవరించి, 5.21 లక్షల మరణాలుగా ప్రకటించిందని తెలిపారు. యూపీలో కరోనా మరణాలపై ప్రధాన మీడియా మౌనంగా ఉందని, ఎందుకంటే ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలతో ప్రభుత్వం బెదిరిస్తుందని విమర్శించారు. 20 మిలియన్ల వలస కార్మికులు రోడ్లపై వందల కిలో మీటర్లు నడిచి స్వస్థలాలకు వెళ్తే, ఒక్కరు కూడా జాతీయ రహదారిపై లేరని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపిందని, 14 రోజుల తరువాత మరో అఫిడవిట్‌లో 23 వేల ఫుడ్ సెంటర్లు తెరిచినట్టు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపిందని అన్నారు. అయితే ఈ రెండు విరుద్ధ అంశాలపై సుప్రీం కోర్టు కూడా కేంద్రాన్ని ప్రశ్నించిందని పేర్కొన్నారు. ఇండియన్ రైల్వే శ్రామిక్ రైలు పేరుతో 25 రోజుల్లో 9.1 మిలియన్ల మంది వలస కార్మికులను తరలించినట్టు చెప్పిందని పేర్కొన్నారు.

అసమానతల పెరుగుదల

దేశంలో అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయనీ, బ్రిటిష్ పాలన నాటి అసమానతలు పునరావృతం అవుతున్నాయని తెలిపారు. సంపద కొంత మంది చేతుల్లోనే కేంద్రీకృతం అయిందనీ, బిలియనీర్లలో మనదేశం మూడో స్థానంలో ఉందని చెప్పారు. అయితే ఈ ర్యాంక్‌పై మోడీ సర్కార్ సంతోషంగా వేడుకలు చేసుకుంటుందని, అదే మానవాభివృద్ధి సూచీ (హెచ్‌డీఐ)లో 132వ స్థానంలో ఉందని అన్నారు. యూఎన్‌ఓ ఇచ్చిన ఈ రిపోర్టును మోడీ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని, యూఎన్‌ఓపై దాడికి పూనుకుందని పేర్కొన్నారు. వారికి అనుకూలంగా రిపోర్టులు ఉంటే స్వాగతిస్తారని, వ్యతిరేకంగా ఉంటే దాడి చేస్తారని విమర్శించారు. ఆకలి సూచీలో 121వ స్థానం, ప్రెస్ ఫ్రీడం సూచీలో 161వ స్థానం, పర్యావరణ సూచీలో 180వ స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. 1991 నుంచి 2001 వరకు భారత దేశంలో 98 మంది బిలియనీర్లు ఉంటే, ఈ 20 ఏళ్లలోనే 42 మంది జత అయ్యారని తెలిపారు. మొత్తం 160 మంది బిలీనియర్లు ఉన్నారని, ఇటీవల జత అయిన బిలినీయర్లలో హెల్త్, ఐటీ, ఉత్పత్తిదారుల రంగంలో ఉన్నారని తెలిపారు. సంపద పేదల నుంచి బిలియనీర్లకు వెళ్తున్నదని, వారి సంపద రెట్టింపు అవుతున్నదని వివరించారు. జీడీపీలో ఐదో వంతు కేవలం 160 మంది వద్ద ఉందని అన్నారు. దేశంలో 30 శాతం మంది సంపద మైనస్‌లో ఉందని, 50 శాతం మంది సంపద కేవలం ఆరు శాతమేనని అన్నారు.

సహజ వనరుల దోపిడీ


ప్రజలకు సంబంధించిన సహజ వనరులు కార్పొరేట్లకు దోచిపెట్టడంతోనే కార్పొరేట్ల సంపద పెరుగుతుందని అన్నారు. 2006 గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ఉన్నప్పుడు అదానీ సంపద మిలియన్ డాలర్లని, ప్రధాని మోడీ కావడానికి ముందు 2013 నాటికి ఆయన సంపద 3.8 బిలియన్ డాలర్లని, 2022 నాటికి 129 బిలియన్ డాలర్లకు పెరిగిందని తెలిపారు. ప్రపంచంలోని ఏ బిలియనీర్ సంపద కూడా ఇంతలా పెరగలేదని పేర్కొన్నారు. ఇటీవలి కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించిన రెండు కీలకమైన ఒప్పందాలను చేసుకుందని అన్నారు. ఇవి వ్యవసాయ రంగానికి, భద్రతకు నష్టం చేస్తాయన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సెంట్రల్ డేటాబేస్‌ను ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) మాన్‌శాంటో, అమెజాన్ వంటి కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్నారని, డేటాబేస్ మొత్తం అమెజాన్, మాన్‌శాంటో నియంత్రణలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇది చట్ట విరుద్ధమని అన్నారు.


ఐలు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా
బికాష్ రంజన్ భట్టాచార్య, పి.వి సురేంద్రనాథ్
వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.రాజేంద్ర ప్రసాద్

169 మందితో కేంద్ర కమిటీ
- 81మందితో ఎగ్జిక్యూటివ్ కమిటీ
- 34మందితో కార్యవర్గం
- ఏకగ్రీవంగా ఎన్నిక
- ముగిసిన ఐలు 14వ అఖిల భారత మహాసభలు


బికాష్ రంజన్ భట్టాచార్య


పి.వి సురేంద్రనాథ్


రాజేంద్రప్రసాద్


అనిల్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అఖిల భారత నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బికాష్ రంజన్ భట్టాచార్య, పి.వి సురేంద్రనాథ్ ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుంకర రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా అనిల్ కుమార్ చౌహాన్ ఎన్నికయ్యారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హౌరా నగరంలోని అశోక్ బికాష్ మంచ్, నారా నారాయన్ గుప్తా నగర్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఐలు 14వ అఖిల భారత మహాసభ శనివారం ముగిసింది. మతోన్మాదంపై పోరాటం, సేవ్ రాజ్యాంగం, సేవ్ ప్రజాస్వామ్యం నినాదంతో జరిగిన ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాసభ 169 మందితో నూతన కేంద్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అందులో 81 మందితో సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, 34 మందితో కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకుంది. ఇందులో 14 మంది ఉపాధ్యక్షులు కాగా, 20 మంది సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు.

కేంద్ర కమిటీలోకి తెలంగాణ నుంచి ..

ఉపాధ్యక్షులుగా కొల్లి సత్యనారాయణ, కేంద్ర కమిటీ సభ్యులుగా జి.విద్యా సాగర్, కె.పార్థసారధి, వి.వేణుగోపాల్, రామచంద్రారెడ్డి, బి. చంద్రశేఖర్ ఆజాద్, సిహెచ్ శైలజ, వై.శ్రీనివాసరావు, జె.శివరామప్రసాద్, నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

కేంద్ర కమిటీలోకి ఏపీ నుంచి..

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుంకర రాజేంద్ర ప్రసాద్, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నర్రా శ్రీనివాసరావు, వై.రమేష్, కేంద్ర కమిటీ సభ్యులుగా సంపర దుర్గాప్రసాద్, ఎస్.రమేష్ బాబు, ఎస్.అంకయ్య, కె.విజయ్ కుమార్, వి.శైలజ ఎన్నికయ్యారు.

మత రాజకీయాలు ప్రమాదకరం
- రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని చెప్పిన 6 గ్యారంటీలు అమలు చేయాలి :సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ - మెదక్

దేశంలో బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తోందని, ఈ విధానం దేశానికే ప్రమాదకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా కేంద్రమైన మెదక్‌లోని కేవల్ కిషన్ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ మత పరమైన విధానాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం నిర్వహించడమనేది రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చెప్పి అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారంటీలను పటిష్టంగా అమలుచేయాలన్నారు. గత 3 రోజులుగా గ్రామాలలో తీసుకుంటున్న దరఖాస్తులలో చాలా గందరగోళం ఉన్నదని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రజలకు సంబందించిన దరఖాస్తులు తీసుకున్న ఎంతలోపు వారీ దరఖాస్తు పరిశీలించి అమలు చేస్తారో స్పష్టత లేదన్నారు. ప్రతి దానికి ఆధార్ కార్డు కచ్చితంగా కావాలని ప్రభుత్వం చెబుతున్న అందులో ఎదైనా తప్పిదాలు జరిగిఉంటే కరెక్షన్ చేసుకోవాలని చూస్తే నెలల తరబడి తిరగాల్సి వస్తోందన్నారు. ఆధార్ సెంటర్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, జిల్లా కార్యద్శివర్గ సభ్యులు నర్సమ్మ, మహేందర్ రెడ్డి, మల్లేశం, బస్వరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, సంతోష్, సర్దార్, బగయ్య, నాయకులు బాలమని, లచ్చాగౌడ్, బాబు, అజయ్, జగన్ పాల్గొన్నారు.

కోఠి ఈఎన్‌టీలో అరుదైన ఆపరేషన్
మూగబోయిన గొంతులో నుంచి మాటలు పలికించిన ఈఎన్‌టీ వైద్యులు
- అభినందించిన మంత్రి దామోదర, ఆస్పత్రి సూపరింటెండెంట్ శంకర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హైదరాబాద్ కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రిలో వైద్యులు అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. మూగబోయిన ఓ యువకుడి గొంతులో నుంచి మాటలు పలికించారు. వివరాల్లోకెళ్తే.. కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం కనిపర్తి గ్రామానికి చెందిన 29 ఏండ్ల రాము 2011లో తన వ్యక్తిగత సమస్యల దృష్ట్యా పురుగుల మందు తాగాడు. వెంటనే అతన్ని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అతనికి మత్తు వైద్యులు త్వరగా కోలుకోవడానికి శ్వాసనాళంలో గొట్టం వేసి, వెంటిలేటర్ అమర్చి, నాలుగు నుంచి ఆరు వారాలపాటు చికిత్స అందించారు. తరువాత రోగి కోలుకొని డిశ్చార్జ్ అయ్యాడు. కానీ రెండు మూడు నెలల తర్వాత పేషెంట్‌కు శ్వాస తీసుకోవడంలో సమస్య తలెత్తింది. వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చూపించుకోగా వైద్యులు అతనికి తగిన పరీక్షలు నిర్వహించి, వెంటనే ఎమర్జెన్సీ ట్రేకియాస్టమీ (శ్వాసనాళంలో రంధ్రం చేయడం ద్వారా ఆక్సిజన్ ను అందించడం) చేసి రోగి ప్రాణాలను కాపాడారు. తర్వాత అతను కోలుకొని డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లాడు. అప్పటి నుంచి రోగికి గొంతులో ట్రేకియాస్టమి ట్యూబ్ ఉండడంవల్ల గాలి తీసుకోగలుగుతున్నా.. మాట రావడం లేదు. 10 ఏండ్ల తర్వాత పేషెంట్‌కు ఎలాగైనా మాట్లాడాలనే ఉద్దేశం కలిగి కోఠి ప్రభుత్వ ఈఎన్‌టీ హాస్పిటల్‌కు వచ్చాడు. వైద్యులు పరీక్షించి, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అధునాతన "డ్యూమాన్" స్టంట్‌ను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తెప్పించారు. దాన్ని యువకుడి శ్వాసనాళంలో అమర్చి, చెవిలోని మృదులాస్తిని గొంతు దగ్గర చేసిన రంధ్రంలో ఉంచారు. దాని ద్వారా ఆ రంధ్రాన్ని మూసివేసి పేషెంట్‌కు శ్వాస తీసుకోవడంలో కష్టం లేకుండా సాధారణ స్థితిలో మాట్లాడేలాగా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ మేరకు వైద్యబృందాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఈఎన్‌టీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. శంకర్ అభినందించారు. ఈ ఆపరేషన్‌లో ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్ ఆచార్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంపత్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఫణి భూషణ్, డాక్టర్ స్వామి, మత్తు విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఉమా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఉమా ప్రదీప, డాక్టర్ నిఖిల, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, థియేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెరిగిన రుణాల జారీ
- ప్రథమార్థం డిపాజిట్లలోనూ వృద్ధి
- ఎస్ఎల్‌బిసి 39వ త్రైమాసిక సమీక్షా

నవ తెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రుణాల జారీ, డిపాజిట్లలో పెరుగుదల నమోదయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో రాష్ట్రంలోని బ్యాంక్‌ల డిపాజిట్లు రూ.52,153 కోట్లు పెరిగి రూ.7,35,159.54 కోట్లకు చేరాయి. ఇదే సమయంలో రుణాల జారీ రూ.99,283 కోట్లు వృద్ధి చెంది.. రూ.9,13,179.97 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి) 39వ త్రైమాసిక సమీక్షా సమావేశం జరిగింది. దీనికి వివిధ బ్యాంక్‌లు, విత్త సంస్థల ఉన్నతాధికారులు హాజరు కాగా.. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ బ్యాంక్‌ల పనితీరు రిపోర్ట్‌ను ప్రవేశ పెట్టారు. ప్రథమార్థంలో స్వల్పకాలిక ఉత్పాదక రుణాలు 79.48 శాతం ఎగిసి రూ.35,023 కోట్లకు చేరాయని రాజేష్ కుమార్ తెలిపారు. వ్యవసాయ రంగానికి పెట్టుబడి సాయంగా రూ.26,730 కోట్ల రుణాలు అందించామన్నారు. విద్యా రుణాల కింద రూ.396 కోట్లు, గృహ రుణాలు రూ.1,832 కోట్లుగా, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు 124 శాతం వృద్ధితో రూ.67,723 కోట్ల రుణాలు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం కింద రూ.4,485 కోట్ల రుణాలు, ప్రాధాన్యత రంగాలకు బ్యాంక్‌లన్నీ కలిసి రూ.1,33,819 కోట్ల అప్పులు ఇచ్చాయన్నారు. ఇది మొత్తం లక్ష్యంలో 72.21 శాతమని తెలిపారు. ఈ ఎస్ఎల్‌బిసి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి టికె శ్రీదేవి, ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ కె నిఖిలా, నాబార్డ్ సిజిఎం సిహెచ్ సుశీలా, ఎస్ఎల్‌బిసి తెలంగాణ కన్వీనర్, ఎస్‌బిఐ జిఎం దేబాశిష్ మిత్రా, ఇతర ప్రభుత్వ ప్రయివేటు రంగ బ్యాంక్‌లు, ఆర్ఆర్‌బి అధికారులు పాల్గొన్నారు.

వాహనాలకు, కేసీఆర్‌కు ఎటువంటి సంబంధం లేదు
ప్రతి విషయాన్ని ఇంటిలిజెన్స్ సీఎంకు చెప్పి చేయదు
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కవిత



నవతెలంగాణ- హన్మకొండ/ ములుగు

ముఖ్యమంత్రి, మంత్రుల భద్రతను ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం చూస్తుందని, ముప్పును దృష్టిలో పెట్టుకుని భద్రతను కేటాయిస్తారని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నేత కవిత అన్నారు. కాన్వాయ్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన అంశమని, వాటికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. శనివారం హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత పదేండ్లలో తనకు ఇంత భద్రత, అంత భద్రత ఉండాలని కేసీఆర్ కోరలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వాహనాలను విజయవాడలో దాచిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెటకారంగా మాట్లాడడం ఆయన గౌరవాన్నే తగ్గిస్తుందని అన్నారు. కాళేశ్వరం అంశంపై స్పందిస్తూ.. ఈ అంశంపై తమ పార్టీ వైఖరిని ఇప్పటికే వెల్లడించిందన్నారు. సీనియర్ నాయకులు కడియం శ్రీహరి స్పందించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఎంక్వయిరీ కమిటీ నివేదిక వచ్చిన తరువాత స్పందిస్తామని తెలిపారు. సింగరేణి ఎన్నికలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఆ ఎన్నికల్లో పోటీ చేయొద్దని తమ పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి సంస్థ ఎదుగుదల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక మంచి కార్యక్రమాలు చేసింది కాబట్టి ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయాలని తాము పిలుపునిచ్చామని చెప్పారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాన్ని కాకుండా సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీని కార్మికులు గెలిపించుకున్నారన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి టీబీజీకేఎస్ నాయకులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వారెందుకు అలా మాట్లాడారో పార్టీలో నిర్ణయించి చర్యలు తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి, ఎన్నికల్లో లబ్ది పొందిందని, హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం అమలు చేయడానికి వందరోజుల సమయం ఇవ్వాలని మా నాయకుడు కోరాడని అప్పటివరకు మేము సమయమనం పాటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, శంకర్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, నేతలు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజు యాదవ్, దాస్యం విజయ్ భాస్కర్, జనార్దన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు జాతీయ పండుగగా గుర్తించాలి

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను జాతీయ పండుగగా బీజేపీ ప్రభుత్వం గుర్తించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. అదేవిధంగా అనేక అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. శనివారం ఆమె సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమ్మక-సారలమ్మలకు పసుపు, కుంకుమ, పూలు,పండ్లు మొక్కులు చెల్లించారు. పూజారులు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలన్నారు. గత జాతరలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకల సౌకర్యాలు కల్పించామని ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. బీఆర్ఎస్ సహకారంతో ట్రైబల్ యూనివర్సిటీ రాష్ట్రానికి రావడం సంతోషకరమన్నారు. అందుకోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రూ.17 కోట్లు ఇచ్చి యూనివర్సిటీకి కావలసినటు వంటి భూములను సమకూర్చిందన్నారు. రూ. 850 కోట్లతో ఇప్పుడు యూనివర్సిటీని నిర్మాణాన్ని చేపట్టడం గర్వకారణమన్నారు. చెడు తొలగిపోయి నూతన సంవత్సరంలో శుభం కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ములుగు జడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి, ఎంపీపీ వాణిశ్రీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చీకటిలో ఎంజీఎం
- శుక్రవారం అర్ధరాత్రి 4 గంటల కరెంటు కోతతో రోగుల నరకయాతన
- వెంటిలేటర్లు పనిచేయక ఒకరు మృతి

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని శుక్రవారం అర్ధరాత్రి చీకటి అలుముకుంది. పది నిమిషాల పాటు కరెంటు పోతే వెంటిలేటర్ల పైన ఊపిరి తీసుకునే వారి ఊపిరి ఆగిపోయే పరిస్థితులు ఆసుపత్రిలలో ఉన్నాయి. అలాంటిది ఎంజీఎంలో సుమారు 4 నాలుగు గంటల పాటు కరెంటు ఏకధాటిగా పోవడంతో ఆసుపత్రిలో రోగులు తీవ్ర ఇబ్బందుల పాలు అయ్యారు. ఏఎంసి వార్డులో వెంటి లెటర్ పైన ఉన్న నర్సంపేటకు చెందిన బిక్షపతి అనే రోగి ప్రాణవాయువు అందక ఊపిరి వదిలాడు. కరెంటు లేకపోవడంతో చాలామంది రోగులు ఉక్కిరి బిక్కిరి అవుతుండడంతో వారిని వరండాలోకి తీసుకు వచ్చి పడుకోబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి 11 గంటల సమయంలో ఆసుపత్రిలోని ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఆస్పత్రి మొత్తం అంధకారంలో నిలిచింది. ఆ సమయంలో జనరేటర్లు ఉన్నప్పటికీ అవి పని చేయలేదు. దీంతో 4 గంటలు చీకట్లోనే రోగులు నరకం చూడాల్సి వచ్చింది. విద్యుత్ అధికారులు స్పందించకపోవడం, ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యం రోగుల ప్రాణాలతో ఆడుకుంది. శనివారం మధ్యాహ్నం కూడా ఆసుపత్రిలో కరెంట్ వస్తూ పోతుండడంతో రోగులు ఆందోళనకు గురయ్యారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ డీఎస్పీ నళిని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ డీఎస్పీ నళిని శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ సాధన కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ఆమెకు తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో ఉన్న అడ్డంకులేంటని గతంలో పోలీసు అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ప్రశ్నించిన సంగతి విదితమే. ఆమెకు తిరిగి డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వలేకపోతే అదే స్థాయిలో మరేదైనా ఉద్యోగం ఇచ్చే అంశాన్నైనా ఆలోచించాలని ఆయన సూచించారు. అవసరమైతే తనను కలిసేందుకు నళినికి అవకాశం కల్పించాలని కూడా సీఎం గతంలో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలోనే ఆమె ముఖ్యమంత్రిని కలిశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | డిసెంబర్ 31, 2023 | www.navatelangana.com

ప్రయివేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ధనలక్ష్మి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రయివేటు ఉద్యోగుల సంక్షేమం సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ధనలక్ష్మిని నియమిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు తెలిపారు. ప్రయివేటు ఉద్యోగులకు ధనలక్ష్మి చేస్తున్న సేవలను గుర్తిస్తూ వారిని సెంట్రల్ కమిటీలోకి తీసుకుని రాష్ట్ర కార్యదర్శిగా నియమిం చడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి గా సెంట్రల్ కమిటీలో చోటు కల్పించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, సంఘం గౌరవాధ్యక్షులు మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రయివేటు రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పాటు పడుతా నన్నారు. ఉద్యోగులకు రావలసిన ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాలు అందించే విధంగా, ఉద్యోగుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు. ప్రయివేటు ఉద్యోగులందరూ తమ సంఘంలో చేరాలని ఆమె కోరారు.

నేడు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో సర్వీసులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైళ్లను నడిపిస్తున్నట్టు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకుల నేపథ్యంలో ఉదయం 6 నుంచి అర్ధరాత్రి ఒంటి గంటల వరకు మెట్రో రైళ్లు తిరుగుతాయని, చివరి రైలు ఆదివారం అర్ధరాత్రి 12.15 గంటలకు బయలుదేరి చివరి స్టేషన్‌కు ఒంటి గంటకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. రాత్రివేళ రైళ్ల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని మెట్రో స్టేషన్లలో సెక్యూరిటీ సిబ్బంది సహకారంతో ఎల్అండ్ టీ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో రైలు, స్టేషన్లలో సిబ్బంది, పోలీసుల నిఘా ఉంటుందని, మెట్రో స్టేషన్లలోకి మద్యం తాగి వచ్చినా, దుర్భాషలాడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరించారు. ప్రయాణికులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.



ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

నవతెలంగాణ - ముషీరాబాద్

ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న దొంగను దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించరు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలోని గౌడ్ హాస్టల్ దగ్గర భిక్షాటన చేసుకునే దాసరి శ్యామ్ అలియాస్ నర్సింగ్ ఇటీవల దోమలగూడలోని వైన్స్ వెనక గోడకు రంధ్రం చేసి లోనికి ప్రవేశించి నగదు కౌంటర్ లోని షాపు యజమాని బైకు కీని దొంగలించాడు. అనంతరం సదరు బైకుతో పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదుతో దోమలగూడ పోలీసులు విచారణ చేపట్టి శ్యామ్‌ను అరెస్ట్ చేసి విచారించారు. ఈ మేరకు దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు ద్విచక్ర వాహనాలు, దొంగిలించినట్టు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ. 3 లక్షల పైచిలుకు ఉంటుందని , నిందితుడు శ్యామ్ గత ఆరు సంవత్సరాలుగా చోరీలకు పాల్పడుతున్నట్టు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు



ఘనంగా బీజేహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి 22వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం జెండా ఆవిష్కరించారు. హనుమాన్ టెక్డిలోని బీసీ సాధికారత భవన్ లో ఈ వేడుకను నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం మాట్లాడుతూ.. బేడ బుడగ జంగం హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం తమ సమస్యలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. 22వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో, మండలాల్లో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు గగనం మంతప్ప, చైర్ పర్సన్ గగనం శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోడిగంటి నరసింహమ్మ, బీజేహెచ్‌పీఎస్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిరివాటి రమేష్, రాష్ట్ర కోశాధికారి తూర్పాటి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ మోతే మధు, బైలిపాటి కృష్ణ, వార వారణాసి రాములు, విష్ణు, సిరివాటి అంజి నాయకులు తదితరులు పాల్గొన్నారు



దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

- రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ అన్నారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా శనివారం జరిగింది. రాష్ట్ర నూతన కమిటీనీ, కేంద్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమిటీ రెండు సంవత్సరాలు కొనసాగుతుందన్నారు. రాష్ట్ర సంఘం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్న శుభ తరుణంలో దశాబ్ది వేడుకలు నిర్వహిం చాలని నిర్ణయించారు. అలాగే నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కూడా వచ్చే జనవరి నెలలో నిర్వహిస్తామని చెప్పారు. అన్ని జిల్లా, నియోజకవర్గం, పట్టణ, మండల, గ్రామ కమిటీలు పటిష్టం చేసి, దశాబ్ద వేడుకల్లో సంఘం డాక్యుమెంటరీని విడుదల చేస్తామని తెలిపారు. శెట్టి శివకుమార్ కేంద్ర కమిటీ సభ్యులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. దినేష్ పాటిల్, రాష్ట్ర కోశాధికారి కళ్లపల్లి రచప్పా , జీహెచ్ఎంసీ అధ్యక్షుడు శివ శరణ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు భరత్ లు ఎన్నికయ్యారు. అలాగే మహిళ యువజన కమిటీలు కూడా ఎన్నుకున్నామని తెలిపారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు కే శివప్ప , సోమేష్,రఘు, సోమేష్, అనిల్, రాజశేఖర్, మహేష్, శ్రావణి, లత, అశ్విని తదితరులు పాల్గొన్నారు

ఉపాధి కోల్పోతున్న సెట్విన్ బస్సుల కార్మికులు

- సెట్విన్ బస్ న్యూ ఎంటర్ ప్రైన్యూర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఆసన్ అలీ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతో సెట్విన్ బస్సుల కార్మికులు ఉపాధి కోల్పోతూ, వారికి భారీ నష్టం వాటిల్లుతుందని సెట్విన్ బస్ న్యూ ఎంటర్ ప్రైన్యూర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆసన్ అలీ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ..1979లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు జీవనోపాధి కోసం సెట్విన్ బస్సులను ప్రారంభించిందని చెప్పారు. సెట్విన్ సంస్థలో దాదాపు 100 బస్సులకు 400 మంది కార్మికులు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఈ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 400 కుటుంబాలపై 2000 మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణంతో సెట్విన్ సంస్థ నష్టాలు కూరుకుపోతుందని అన్నారు. ప్రభుత్వం సెట్విన్ సంస్థలపై ఉన్న మేనేజ్మెంట్ ఛార్జి పదివేలను మాఫీ చేయాలని కోరారు. ఆర్‌టీఏ ట్యాక్స్ ప్రతీ మూడు నెలలకు ఒకసారి రూ. 535 ముందు ఉండేదని, గత ప్రభుత్వం దానిని పెంచి రూ. 670 చేసిందని దానిని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా సెట్విన్ బస్సుల పైన ఆధారపడి బతుకుతున్న కుటుంబాలు ఉన్నాయన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంతో తమ సమస్యలు పెరిగాయని కార్మికులు రోడ్డున పడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అశోక్ రెడ్డి
- ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ అని, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ప్రఖ్యాతిగావించిందని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అశోక్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఆశయాలు కలిగిన పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు లెనిన్ ఎగురవేశారు. మహాయోధులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ 54 వసంతాల ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం, చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదాలతో శాస్త్రీయ విద్య, అందరికీ ఉపాధి అవకాశాల కోసం విద్యార్థుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందన్నారు. విద్యార్థి అమరులు, స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సమాజంలో జరుగుతున్న అనేక సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగి క్షేత్రస్థాయి నిర్మాణంతో విద్యార్థుల అండగా నిలిచిందన్నారు. ఈ క్రమంలో అనేకమంది ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు నాయకులు హత్య కావించబడ్డారని ఆయన గుర్తుచేశారు. జైలు జీవితాలు నిర్బంధాలు ఆటంకాలెన్ని వచ్చినా మొక్కవోని దీక్షతో విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వాలపైన అనేక ఉద్యమాలు నడుపుతుందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో నేటి ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మూడేండ్ల నుంచి విద్యార్థులకు అందజేయాల్సిన స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ కాస్మోటిక్ ఛార్జీలు రూ.7,200 కోట్లు పెండిం గ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెనుశాపంగా మారిన నూతన జాతీయ విద్యా విధా నాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు విద్యార్థులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని, రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు, ఉద్యమాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను కూడగట్టి నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, శ్రీమన్, ప్రశాంత్, వీరేందర్ నాయకులు ఏసుదాసు, శివగణేష్, భావన, రాజు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు సన్మానం

నవతెలంగాణ-ముషీరాబాద్

రామ్ నగర్ డివిజన్ బాకారం పోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సెంటర్‌ను ఎమ్మెల్యే ముఠా గోపాల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మార్క రమేష్, మీడియా కన్వీనర్ శ్రీహరిలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ.ముదిగొండ మురళి, ఇంద్రసేనారెడ్డి, మార్క రమేష్ యాదవ్,ఎర్రం శేఖర్,గోక నవీన్, శ్రీహరి, శాంతికుమార్, కేశవపురం అరుణ్, ఎస్.మృనాల్ గౌడ్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మెన్ ముచ్చుకుర్తి ప్రభాకర్,డీఎంసీ తిప్పర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ గుండు చౌరస్తాలో నాయకులు సాయి అవినాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎం ఎస్ శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ - ముషీరాబాద్

కాంగ్రెస్ హయాంలో ఎవరికీ అన్యాయం జరగదు



- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆటో ఫైనాన్సర్ల ఆగడాలు అరికట్టాలని మంత్రికి కేకేసీ రాష్ట్ర చైర్మెన్ వినతి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆటో ఫైనాన్స్ వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకు ఎక్కువవుతున్నాయని, ఆటో డ్రైవర్లను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి ఆగడాలకు కళ్లెం వేయాలని అఖిల భారత అసంఘటిత కార్మికులు అండ్ ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ) రాష్ట్ర చైర్మెన్ కౌశల్ సమీర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. క్యాబ్ అండ్ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మేరకు శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సంపత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఆటో విభాగం నాయకులు రుద్రాక్ష మల్లేష్, భవన నిర్మాణం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రవల్లి రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకం కింద అందిస్తున్న ఉచిత బస్ ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ పథకం ఆడపడుచులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ పథకం వల్ల ఆటోవాలాలపై అధిక భారం పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఇదే అదునుగా ఆటో ఫైనాన్స్ వ్యాపారులు అడ్డగోలుగా ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు ఒక కిస్తీ కట్టకపోతే ఆటోలను సీజ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో వాహనాలు రావడంతో వాటిపై నియంత్రణ లేక పాన్ ఇండియా ట్రాన్స్ పోర్ట్ పేరుతో వెండర్స్ విచ్చల విడిగా క్యాబ్ డ్రైవర్లను దోచుకుం టున్నారని ఆరోపించారు. ఈ విషయంలో మంత్రి జోక్యం చేసుకుని సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎవరూ అధైర్యపడరాదన్నారు. 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసి అసంఘటిత కార్మికులకు న్యాయం చేస్తుందన్నారు.

ఒకే వేదిక పై 'జోషి'

- మూడు తరాల ఇంద్రజాలకులు ఒకే వేదికపై మ్యాజిక్ ప్రదర్శన



నవతెలంగాణ - ముషీరాబాద్

జోషి కుటుంబంలోని మూడు తరాల ఇంద్రజాలకులు తండ్రి, కొడుకు, మనవడు కలిసి ఒకే వేదిక పై మ్యాజిక్ ప్రదర్శించారు. ఆర్‌కె వండర్ వరల్డ్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జోషి 3 జెన్ మ్యాజిక్ సెన్సేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంద్ర జాలం ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమైన ప్రయత్నం చేసిన జోషి మెజీషియన్లను పలువురు అభినందించారు. ఆర్‌కె వండర్ వరల్డ్ ఫౌండర్ జి.రఘుబాబు, రమ్య శ్రీ పర్యవేక్షణలో సమన్వయ కర్తలుగా పి.నాగేశ్వరరావు, ఫణి మధన్ కస్తూరి, ఎస్.కల్యాణ్, ఎల్. ఆంజనేయులు, జి.రామకృష్ణ, వ్యవహరించారు. ఈ సందర్భంగా అనిల్ ఆర్ట్స్ అకాడమీ బాల కళాకారులు నృత్య భారతి, అనిల్ నిర్వాహణలో చేసిన బృంద నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కెనరా బ్యాంక్ జీఎమ్.బి.చంద్రశేఖర్, సీనియర్ మెజీషియన్లు డాక్టర్.బివి. పట్టాభిరామ్, డాక్టర్.బిఎన్ఎస్.కుమార్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ, మర్రి రమేష్, సామల వేణు తదితరులు పాల్గొన్నారు.

కుల గణన వెంటనే చేపట్టాలి



- బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాలి
- ఆ తరువాతే స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జనాభాలో కుల గణన నిర్వహించి, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల శాతాన్ని 42కు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేకపోతే జనవరి 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు, లక్ష మంది బీసీలతో 'చలో హైదరాబాద్' ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నాగపూర్ సభలో జనాభాలో కులగణన చేపడతామని, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో జనాభాలో కుల గణన చేపడతామని, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని పేర్కొన్నారని గుర్తు చేశారు. జనవరి చివరి వారంలో గ్రామ పంచాయతీ, అనంతరం సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల శాతాన్ని 42 శాతానికి పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో, రాహుల్ గాంధీ, సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలతో బీసీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కుందారపు గణేషాచారి, చిన్న శ్రీశైలం యాదవ్, విక్రమ్ గౌడ్, సమత యాదవ్, మణి మంజరి తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

- తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నామినేటెడ్ ఎమ్మెల్సీ, డైరెక్టర్స్, చైర్మెన్‌లు తదితర పదవుల్లో క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి తగు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ముక్కల ప్రవీణ్, ప్రధాన కార్య దర్శి ఎన్.సన్నీ ఎడ్వర్డ్ మాట్లాడుతూ ఒక వైపు రిజర్వేషన్లు పొందుతూ, మరొకవైపు క్రైస్తవ మతంలో కొనసాగుతూ మోసం చేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిజమైన అసలైన క్రైస్తవులకు మాత్రమే పదవులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ కౌన్సిల్ ఆధ్వర్యంలో అనేక మంది క్రైస్తవులు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రైస్తవులకు చేసిన అన్యాయాలను, కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి విజయం కోసం ఎంతో కృషి చేశామని వారు వివరించారు. కొంత మంది క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీ దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేశారని ఆరోపించారు. నామినేటెడ్ పదవుల విష యంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షులు పి.డేవిడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు జి.షీబా తదితరులు పాల్గొన్నారు.

పీడియాట్రిక్ హార్ట్ సర్జరీల కోసం ఆర్ట్ పెయింట్ వేలం



- నిరుపేద పిల్లల చికిత్స కోసం రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ రూ.30 లక్షలు సమీకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిరుపేద పిల్లల చికిత్స కోసం రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, దేశంలోని రోటరీ డిస్ట్రిక్ట్ 3150 సహకారంతో, బే విండో రోడ్ నెంబర్ 45 జూబ్లీహిల్స్‌లో ఆర్ట్ ఫర్ లిటిల్ హార్ట్స్ ఆర్ట్ వేలం కార్యక్రమం నిర్వహించింది. ఈ వేలంలో జతిన్ దాస్, ఆదిమూలన్, భాస్కర్, విజయ్ కుమార్ వంటి ప్రముఖ కళాకారులు 120కి పైగా ప్రత్యేకమైన కళాఖండాలు ప్రదర్శించారు. ఈ క్లబ్ లక్ష్యం రూ.కోటి కాగా, దాదాపు రూ.30 లక్షలను సేకరించ గలిగింది. పేద, అట్టడుగు నేపథ్యాలకు చెందిన పిల్లల గుండె శస్త్రచికిత్సలకు మద్దతు ఇవ్వడం ప్రధాన లక్ష్యం. రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ వేలం ద్వారా వచ్చిన మొత్తం 100శాతం ఈ ఉదాత్తమైన పనికి వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేసింది.

జనవరి 31 వరకు ఆర్ట్ ఎగ్జిబిషన్, సేల్

ఆర్ట్ ఎగ్జిబిషన్, సేల్ జనవరి 31వ తేదీ వరకు జూబ్లీహిల్స్‌లోని బే విండో రోడ్ నెంబర్ 45లో కొనసాగుతుంది. ఈ ఈవెంట్ ఆర్ట్ ఔత్సాహికులు తమకు కావాల్సిన కళాకృతులను కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. అదే సమయంలో నిరుపేద పిల్లలకు పీడియాట్రిక్ హార్ట్ సర్జరీలకు సహకరిస్తుంది. విజయవంతమైన బిడ్డర్లలో యశ్వంత్ జబఖ్, భవంత్ ఆనంద్, రూపల్ పిలానీ, చిరంజీవ్ సలూజా, అంజు చాంద్వానీ, జెనీ గుప్తా ఉన్నారు. రోటరీకి చోదక శక్తిగా 26-27 వరకు కొత్తగా ఎన్నికైన జిల్లా గవర్నర్ ఉదయ్ పిలానీ మాట్లాడుతూ ఈ ఆలోచన రోటరీ హాంబర్గ్ కన్వెన్షన్ నుంచి ప్రేరణ పొందిందని, ఇక్కడ పోలియోకు మద్దతుగా ప్రఖ్యాత కళాఖండాలను వేలం వేశారని పేర్కొన్నారు. కన్వెన్షన్ సందర్భంగా 25వేల యూరోలకు కళను కొనుగోలు చేసిన తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నాడు. ఈ ఈవెంట్ స్థానిక కళాకారులకు మద్దతునివ్వడమే కాకుండా, వచ్చే మొత్తం గుండె శస్త్రచికిత్సలు అవసరమైన పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా చేస్తుంది.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ దీనిని వార్షికంగా నిర్వహించాలని యోచిస్తోందని ఉదయ్ పిలానీ తెలిపారు. సహకరించిన కళాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ రోటరీ ట్రస్ట్, సాయి సంజీవని హాస్పిటల్ ద్వారా సేకరించిన నిధులన్నింటినీ నిర్వహిస్తామని హామీనిచ్చారు. ఆర్ట్ వేలానికి విజయ్ కుమార్, లక్ష్మణ్ ఏలే, ఆదిమూలన్ వంటి గౌరవనీయ కళాకారుల నుంచి అద్భుతమైన మద్దతు లభించింది. రూపల్ పిలానీ, భవంత్ ఆనంద్, యశ్వంత్ జబఖ్, అంజు చాంద్వానీ, జెనీ గుప్తా, సంజయ్ గులాబానీ నుంచి వేలం గెలుచుకున్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తు పత్రాలను అందుబాటులో ఉంచాలి

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన దరఖాస్తు పత్రాలతో పాటు నూతన రేషన్ కార్డు దరఖాస్తు పత్రాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధినగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజా పాలన దరఖాస్తు పత్రాలకు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి చూడాల్సి వస్తున్నదని తెలిపారు. దరఖాస్తు పత్రాలు సకాలంలో అందకపోతే ఎలా దరఖాస్తు చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు వినయ్ కుమార్, ఓబీసీ మోర్చ అసెంబ్లి కన్వీనర్ ఎం.ఉమేష్,సాయి కుమార్,ఆనంద్ రావు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు టాకింగ్ వాచ్‌ల పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

దారుషిఫా అంధుల పాఠశాలలో హుండై కంపెనీ హెచ్ఆర్ఆర్ కోట్ అశ్విని జన్మదినం సందర్భంగా శనివారం 80 టాకింగ్ వాచ్‌లను పేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ గడియారాలను సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఇలాంటి అవకాశాలను వినియోగించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు సునంద, సద్గుణ, జావేద్, రమాదేవి, రవీందర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ వెంకట్ రెడ్డి నగర్, ఆఫీసర్స్ కాలనీలో 150 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరే టర్ బొంతు శ్రీదేవి యాదవ్ శంకు స్థాపన చేశారు. పనులను నాణ్యతో చేపడతామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికా రులు, సిబ్బంది, డివిజన్ నాయకు లు పాల్గొన్నారు.

మహా ప్రస్థానంలో గిరి యాదవ్ అంత్యక్రియలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫిలింనగర్‌లోని మహా ప్రస్థానంలో ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు గిరి యాదవ్ అంత్యక్రియలను నిర్వహించారు. ఆయన పార్థివ దేహం వద్ద ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ నివాళ్లు అర్పించారు. గిరి యాదవ్ మృతి బహుజన సామాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అంజి యాదవ్, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, ప్రశాంత్ యాదవ్, తోకల మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రిపురం అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను కాలనీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్యవర్గ సభ్యులు, డివిజన్ నాయకులు ఉన్నారు.

ఇందిరా నగర్ కాలనీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



చర్లపల్లి డివిజన్ ఇందిరా నగర్ కాలనీ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, కార్యవర్గ సభ్యులు, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ కాలమానాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకుని, మీ కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని, చదువుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ డివిజన్ దత్తాత్రేయ నగర్‌లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ కాలమానాన్ని గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మెన్ పెద్దింటి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడారంగంలో స్కూల్‌కు పేరు తీసుకురావాలన్నారు. కష్టపడి చదివి మంచి ర్యాంక్‌లు తెచ్చుకున్న విద్యార్థులకు బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ సాయిరాం రెడ్డి, మౌనికరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం అన్నపూర్ణ కాలనీలో పర్యటించారు. అన్నపూర్ణ కాలనీలోని కమ్యూనిటీ హాల్ నుంచి పోచమ్మ గుడి వరకు, అటు నుంచి లక్ష్మీస్టార్స్ గోడ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 47 లక్షలు మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా రోడ్లు వేయకపోవడం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో కలిసి పర్యటించారు. రోడ్డు నిర్మాణ పనులు తొందరగా చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఫోన్ చేసి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్, విట్టల్ యాదవ్, అంజి, దేవులపల్లి యాదగిరి, అశు అర్జున్, శివ, గుండు రమేష్, ప్రీతిరెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన బండారి



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ కేంద్రంలోని ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తుల ప్రక్రియను ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ రూప. వార్డ్ ఆఫీసర్ రాజు గౌడ్, వెంకటేష్, ఊర్మిళ, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు అనూహ్య స్పందన : కార్పొరేటర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రజా పాలన పేరుతో చేపట్టిన అభయహస్తం ద్వారా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అనూహ్య స్పందన వస్తుందని, ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని 17వ డివిజన్ కార్పొరేటర్ చిత్ర, సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. శనివారం కార్పొరేషన్‌లోని 17వ డివిజన్‌లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. మూడో రోజు 500 దరఖాస్తులు స్వీకరించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘ఎంఎల్ఆర్ఐటీ’లో జిగ్నాసా 2కే హ్యాకథాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగం బ్రెయిన్ ఓ విజన్ సహకారంతో ఈ నెల 27, 28, 29 తేదీల్లో అద్భుతమైన ‘జిగ్నాసా 2కే-23’ హాకథాన్ నిర్వహించింది. సీఈఓ డి.గణేష్ నాగ్ ద్వారా ఈ కార్యక్రమం వర్ధమాన సాంకేతిక ఔత్సాహికులకు అను బంధంగా పని చేసింది. రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు 370 మందికిపైగా పాల్గొనే వారితో సాంకేతిక మార్పిడి, సమస్యల పరిష్కారానికి వేదికను అందించింది. 24 గంటల కోడింగ్ సెషన్‌లు, వినూత్న పరిష్కారాలు ఉద్భవించగలవని ఎదురుచూ స్తున్నందున, హ్యాకథాన్‌కు ముందు జరిగే ఒక్క రోజు బూట్‌క్యాంప్ ప్రాముఖ్యతను కూడా గుర్తించారు. ఈ బూట్‌క్యాంప్, హ్యాకథాన్‌కు ముందు వారం పాటు జరిగిన ఆన్‌లైన్ తరగతుల్లో చేసిన అన్ని సెషన్ల సారాంశాన్ని క్రోడీకరించి ముందుకు వెళ్లారు. ఇక్కడ విద్యార్థులు తమ ఆసక్తి గల డొమైన్‌లలో “పైథాన్ ఫుల్ స్టాక్, డేటా సైన్స్, ఎంఎల్, స్టార్ట్-అప్ తక్కువ కోడింగ్‌లో శిక్షణ పొందారు. నిష్ణాతుల బోధనా నైపుణ్యాలతో, బూట్‌క్యాంప్ వారం రోజుల పాటు సాగిన ఆన్‌లైన్ తరగతుల్లోని కంటెంట్‌ను సంగ్రహిం చే ఒక్క రోజు కార్యక్రమం, 24 గంటల హ్యాకథాన్‌కు ముందు వారం ఆన్‌లైన్ తరగతుల్లో కోర్ లెర్నింగ్ అనుభవం జరిగింది. విజేతలందరికీ నగదు బహుమ తి, ఇంటర్న్‌షిప్ ఆఫర్లు అందించారు. పైథాన్ ఫుల్ స్టాక్ డొమైన్ నుంచి మొదటి విజేతకు రూ.10వేల నగదు బహుమతి, రెండో విజేతకు రూ.5వేల నగదు బహుమతి, మూడో విజేతకు రూ.3వేలు, నాలుగో విజేతకు రూ.2వేలు, ఐదో విజేతకు ఇంటర్న్‌షిప్ ఆఫర్ ఇచ్చారు. డేటా సైన్స్, ఎంఎల్ డొమైన్ నుంచి మొదటి విజేతకు రూ.5వేల నగదు బహుమతి, రెండో విజేతకు రూ.3వేల నగదు బహుమతి, మూడో విజేతకు రూ.2వేలు, నాలుగో విజేతకు ఇంటర్న్‌షిప్ ఆఫర్ ఇవ్వనున్నారు. స్టార్ట్-అప్ తక్కువ కోడింగ్ డొమైన్ నుంచి మొదటి విజేతకు రూ.10వేల నగదు బహుమతి, రెండో విజేతకు రూ.5వేల నగదు బహు మతి, మూడో విజేతకు రూ.3వేలు, నాలుగో విజేతకు రూ.2వేలు, ఐదు, ఆరో విజేతలకు ఇంటర్న్‌షిప్ ఆఫర్ ఇవ్వనున్నారు. ఎంఎల్ఆర్ఐటీ సీఎస్ఈ డిపార్ట్‌మెం ట్, బ్రెయిన్ విజన్ ఓ మధ్య సహకారం విద్యార్థులకు నేర్చుకునే అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా సాంకేతికత భవిష్యత్‌ను రూపొందించడంలో విద్యా-పరిశ్రమ భాగస్వామ్యం ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పింది. ఈ సహకార ప్రయత్నానికి సంబంధించిన జ్ఞాపకాలను తమతో మోసుకెళ్లి, “జిగ్నాసా2కె23” స్ఫూర్తితో ఆజ్యం పోసుకుని, ఆవిష్కరణల సరిహద్దుల ను ముందుకు తీసుకువెళ్లాలని భాగస్వాములు చెదరగొడుతుండగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాసరావు, ముఖ్యఅతిథి, ఐబీఎమ్ అసోసియేట్ డైరెక్టర్ రవిరామ్ కుమార్, డీన్ డా.రాధికాదేవి, సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ, డా.ఎ.బలరాం, బ్రెయిన్ ఓ విజన్ ఈసీఓ డి.గణేష్ నాగ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.శిరీష, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ ఫౌండర్ సెక్రటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి విద్యార్థులకు ఇలాంటి సాంకేతిక కార్యక్రమాలు ఉపయోగపడతాయి అని తన సందేశంలో తెలిపారు.

విక్రం సారాభాయ్ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-కాప్రా

విక్రం సారాబాయ్ సేవలు మరువలేనివని స్ఫూర్తి గ్రూపు బాధ్యులు శ్రీమన్నారాయణ అన్నారు. శనివారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో అంతరిక్షయాన పితామహుడు విక్రమ్ సారాభాయ్ 502వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు పీఎస్ఎన్ మూర్తి, పోస్టల్ ఉద్యమ నాయకులు ప్రసాద్ విక్రమ్ సారాభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విక్రం సారాభాయ్ వ్యాపార కుటుంబంలో జన్మించారని తెలిపారు. భౌతిక శాస్త్రంలో సైంటిస్ట్‌గా మారి అంతరిక్ష యానానికి ప్రధాన భూమికను నిర్మించి ఇస్రో ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. నేడు అంతరిక్షంలో ఒకేసారి వందల సంఖ్యలో ఉపగ్రహాలను పంపించ గలిగే స్థితికి చేరామంటే ఆనాడు ఆయన చేసిన కృషి ఫలితమేనన్నారు. హెూమీ జే బాబా సారథ్యంలో దేశ స్వావలంబన కొరకు ఏర్పాటు చేసిన కమిటీలో విక్రమ్ సారాబాయి ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. హెూమి జే బాబా మరణానంతరం ఆ కమిటీకి నాయకత్వం వహించి దేశ పునర్ నిర్మాణానికి అనేక ప్రతిపాదనలు ఏర్పాటు చేసి దేశ పురోభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ప్రముఖ నృత్యకారిణి మృణాళిని వివాహం చేసుకున్నారని తెలిపారు. దేశ సమగ్రతకు, లౌకిక తత్వానికి కట్టుబడి ఆయన పిల్లలు కూడా ఎంతో కృషి చేశారని చెప్పారు. చిన్న వయసులో చనిపోవడం దేశానికి ఎంతో నష్టం జరిగిందని చెప్పారు. అనంతరం సభికులందరూ విక్రమ్ సారాభాయ్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోమటి రవి, జయరాజ్, బసవ పున్నయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్, శోభ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ప్రజలకు మేలు



- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు ఎంతో మేలని, నిజమైన లబ్దిదారుల ఎంపిక కోసమే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టినట్టు టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజల సౌలభ్యం కోసమేనన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమంపై ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతి నిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, 28 డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక, నాయకులు కళ్లేపల్లి సదానందం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

పేద ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకం ద్వారా ఆరు గ్యారంటీలను అమలుచేయబోతుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రష్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల సందర్శనలో భాగంగా శనివారం మేడ్చల్ మున్సిపాలిటీలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ మాజీ అధ్యక్షుడు సింగరేణి పోచయ్య, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్, గార్దస్ నరేందర్,యూత్ మాజీ అధ్యక్షుడు రేగు రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో..

ఆకర్షించే దుస్తులతో సెలబ్రిటీ స్టోర్ ప్రారంభం



- ఉప్పల్ డీఎస్ఎల్ వర్చువల్ మాల్‌లో గ్రాండ్ ఓపెనింగ్
- హాజరైన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మగవారిని ఆకర్షించే దుస్తులతో మంచి నాణ్యతతో కూడిన స్మార్ట్, క్యాజువల్ వేర్‌లకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్ సెలబ్రిటీ శనివారం ఉప్పల్ డీఎస్-ఎల్ వర్చువల్ మాల్‌లో తన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించింది. సౌత్ ఇండియా షిప్పింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, ఫ్యామిలీ షాపింగ్ మాల్ ఎండీఎస్. రాజమౌళి సహా పలువురు ప్రముఖులు మనోజ్ అగర్వాల్ డీఎస్ఎల్ వర్చ్యు మాల్ ఎండీ బి.మహేష్, జీఎండబ్ల్యూఏ అధ్యక్షుడు నవీన్ పోలెపల్లి, మేనేజింగ్ డైరెక్టర్ సెలబ్రిటీ స్టోర్ ప్రవీణ్ పోలెపల్లి, కిరణ్ పోలెపల్లితోపాటు డైరెక్టర్లు, ప్రముఖ వ్యక్తులు, బ్రెటొఫెలీన్ డైలాన్ జాసన్ (మోడల్/నటుడు), సుశీల్ బొకాడియా, నమిత్ ప్రసాద్, షానియా మిశ్రా, పుర్‌హంగ్ సింగ్, నజీమ్ షేక్ హాజరయ్యారు. సెలబ్రిటీ స్టోర్ సామాజికవేత్తలు, నటీనటులు, సోషల్ మీడియా ప్రభావశీలులు అనేక మందిని ఆకర్షిస్తోంది. ప్రీమియం క్యాజువల్ షర్టులు, డెనిమ్, కాటన్ ట్రౌజర్‌లను సరసమైన ధరలకు అందించనుంది. డీఎస్ఎల్ వర్చ్యు మాల్‌లోని ఫ్లాగ్‌షిప్ స్టోర్ వినియోగదారులకు ఫ్యాషన్, సౌకర్యవంతమైన దుస్తులను అందిస్తుంది. విస్తృత శ్రేణి ఎంపికలతో, కస్టమర్‌లు స్మార్ట్, క్యాజువల్ వేర్‌లలో తాజా ట్రెండ్‌లను ఎంచుకునే అవకాశం ఉంటుంది. సెలబ్రిటీ స్టోర్స్ నాణ్యత, ఆకర్షించే స్టైలుతో మంచి గుర్తింపు పొందింది. ఫ్యాషన్ ఔత్సాహికులకు ఇష్టమైన ఎంపికగా ఖ్యాతి గడించింది. బ్రాండ్ కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్ మార్కెట్‌లో మరింత బలోపేతం చేస్తుందని, వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చగలదని భావిస్తున్నారు.

ప్రజాపాలనకు ... (see above)

బాలుడి అదృశ్యం.. కేసు నమోదు



విక్రాంత్ (ఫైల్)

నవతెలంగాణ-జవహర్ నగర్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూర్ ప్రాంతంలో విక్రాంత్(12) కుటుంబ సభ్యులతో కలిసి నివాసముం టూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 29న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో విక్రాంత్ ఆచూకి కోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా సమచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జనవరి 30 వరకు దరఖాస్తు గడువు పెంపు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి.వినోద్‌కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్సీ, ఎస్టీ విద్యార్థి, విద్యార్థులకు ఉపకార వేతనాలు 2023-24 విద్యా సంవత్సరంలో జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) విద్యార్థులు, ఫ్రెషర్స్, రెన్యూవల్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి జనవరి 30వ తేదీ వరకు గడువును పొడిగించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల విద్యార్థులు tsepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ప్రయివేటు కాలేజీల యాజమాన్యం తమ కాలేజీలోని (ఎస్సీ) విద్యార్థులందరినీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

శబరిమల యాత్రకు వెళ్లిన అయ్యప్పలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామ అయ్యప్ప స్వాములు శనివారం గ్రామంలోని శివాలయం నుంచి పెద్ద ఎత్తున శబరిమల యాత్రకు వెళ్లారు. అంతకుముందు శివాలయంలోని సన్నిదానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడిలు కట్టుకున్నారు. యాత్రకు వెళ్లిన వారిలో గురుస్వామి గాడ్ల రాజు, గోపని దేవేందర్, రాజబోయిన యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, ఆకుల రవి, చుక్క బాబు, కృష్ణ గౌడ్, సీహెచ్ వెంకటేష్, మామిడ్ల రాహుల్ యాదవ్, నర్సింగ్ రావు, బంటీ, చింటు, చందు, లడ్డు, మల్లేష్, ప్రశాంత్, శ్రీను ఉన్నారు.

బాధిత మహిళలకు సఖీ తోడ్పాటు



- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సఖీ ఇన్‌చార్జి సలోమి

నవతెలంగాణ-మేడ్చల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా ఏర్పాటు చేసిన సఖీ కేంద్రాలతో బాధిత మహిళలకు తోడ్పాటు అందిస్తున్నట్లు సఖీ కేంద్రం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి సలోమి అన్నారు. శనివారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు సఖీ కేంద్రాలతో బాధిత మహిళలకు, బాలికలకు అందిస్తున్న తోడ్పాటు వివరాలను తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖతో పాటు పలు స్వచ్ఛంద సంఘాలు సంయుక్తంగా సఖీ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు, వారికి సహాయం అందించేందుకు సఖీ కేంద్రం కృషి చేస్తుందన్నారు. బాలికలపై గాని, మహిళలపై కానీ ఎలాంటి ఆకృత్యాలకు పాల్పడిన 1098కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. బాధిత మహిళలకు సఖీ కేంద్రం ద్వారా ఆశ్రయాన్ని కల్పిస్తూ వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను నిర్భయంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురా లు సౌజన్య, కళాశాల కరస్పాండెట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజు, కళాశాల యాజమాన్య సభ్యులు గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్కు పనులను పరిశీలించిన శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ శక్తి నగర్‌లో రూ.50 లక్షల వ్యయంతో చేపడుతున్న పార్క్ సుందరీకరణ, ఓపెన్ జిమ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేసినప్పటికీ ఎన్నికల వల్ల పనులు మంద కొడిగా సాగాయని తెలిపారు. త్వరలోనే పార్క్ సుందరీకరణ, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ పనులు పూర్తై, ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లయితే శక్తి నగర్ వాసులకు ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి రెడ్డి, పాండురంగ రెడ్డి, నర్సింగ్, సాయి కృష్ణ, ప్రసాద్, అప్పారావు, సుభాష్ సునీల్ పాల్గొన్నారు.

లబ్దిదారులకు దరఖాస్తు ఫారాలు అందజేత



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆరు గ్యారంటీల లబ్దిదారులకు డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్, అంబేద్కర్ భవన్‌లో ప్రజా పాలన కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, పరిశీలించారు. అనంతరం లబ్దిదారులకు దరఖాస్తు ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, సతిష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, సంతోష్ రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని, సూరారం కాలనీ, ఎస్ఆర్.నాయక్ నగర్, అపురూప కాలనీలలో ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల, దరఖాస్తు కేంద్రాలను యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ పరిశీలించారు. సూరారం కాలనీలో లూయిస్ బ్రెయిలీ భవనంలో నెలకొల్పిన కేంద్రాన్ని సందర్శించి, డి.ఇ.పాపమ్మను కలిసి, ప్రజల నుంచి స్వీకరిస్తున్న 6 గ్యారంటీల దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు దారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అపురూప టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్లో, నెలకొల్పిన కేంద్రాన్ని సందర్శించి ఎ.ఇ.సురేందర్ నాయక్‌తో కలిసి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భం గా విశాల్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళారుల ద్వారా అమ్ముకున్నారన్నారు. దళిత బంధు సంపన్న వర్గాలకు ఇచ్చి కమిషన్లు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పేదల నివసిస్తున్న రాజీవ్ గృహ కల్ప, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేన న్నారు.పేద ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలను అందించాలన్న, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ వుతుందని తెలిపారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల రమేష్, చందు, ఎన్నారెడ్డి, సుభాష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోటారు వాహన చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- రాత్రి 8 గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- మొదటి సారి పట్టుబడితే రూ.10,000, జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష
- రెండు అంత కంటే ఎక్కువసార్లు పట్టు బడితే రూ.15,000 జరిమానా, రెండేండ్ల జైలు శిక్షతో పాటు లైసెన్స్ రద్దు
- మేడ్చల్ జిల్లా ట్రాఫిక్ డీసీపీ వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజా ప్రయోజనాల కోసం కొన్ని పరిమితులు, మార్గదర్శకాలను వివరిస్తూ, కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ వేణుగోపాల్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ప్రజా శ్రేయస్సు కోరి ప్రజా క్షేమం కోరుతూ, కొన్ని రోడ్డు మార్గాలను మూసివేయడం జరుగుతుందని, ప్రజలు అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుని పోలీసులకు సహకరించాల ని కోరారు. అందులో భాగంగా, నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు, పీవీఎస్ ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై 31 డిసెంబర్ రాత్రి పది గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు విమానాశ్రయం వెళ్లే వాహనాల కు తప్ప ఇతర లైట్ మోటార్ వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. అదేవిధంగా రాత్రి పదకొండు గంటల నుంచి ఉదయం ఐదు గంటల వరకు వరకు శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, బయో డైవర్సిటీ ఫ్లైఓవర్లు, షేక్ పేట్ ఫ్లైఓవర్, మైండ్ స్పేస్ ఫ్లైఓవర్, రోడ్ నెం. 45 ఫ్లైఓవర్, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్, సైబర్ టవర్ ఫ్లైఓవర్, కూకట్‌పల్లి ఫోరమ్ మాల్- జేఎన్‌టియు ఫ్లై ఓవర్, కైత్లాపూర్ ఫ్లై ఓవర్, బాబు జగ్జీవన్ రామ్ (బాలానగేర్) ఫ్లై ఓవర్ లు మూసివేయబడతాయని అందుకు ప్రజలు తమ ప్రయాణ ప్రణాళికలు దానికనుగుణంగా రూపొందించుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే క్యాబ్, ఆటో డ్రైవర్లు కచ్చితంగా యూనిఫారం ధరించి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వద్దకు వచ్చిన రైడ్‌లను నిరాకరించొద్దని ఒక వేళ ఎవరైనా ఉల్లంఘిస్తే మోటార్ వాహనాల చట్ట ప్రకారం వారికి జరిమానా విధించవబడుతుందని పేర్కొన్నారు. అలా ఉల్లంఘించిన వారి వెహికల్ నంబర్, ఏరియా, టైమ్ వివరాలతో 9490617346 మొబైల్ నంబర్ కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. బార్‌లు, పబ్‌లు, క్లబ్‌లలో మద్యం సేవించిన కస్టమర్‌లని వాహనాలు నడపడానికి అనుమతిస్తే నేరాన్ని ప్రోత్సహించినందుకు సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి పై మోటార్ వెహికల్ చట్ట ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తాం అన్నారు. మొదటి నేరానికి రూ.10,000 లేదా ఆరు నెలల జైలు శిక్ష, రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు నేరానికి పాల్పడితే రూ.15,000 జరిమానా, రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని, డ్రైవింగ్ లైసెన్స్ స్వాధీన పరచుకుని ఆర్‌టిఓకు పంపుతామని పేర్కొన్నారు. సైబరాబాద్‌లోని రహదారులపై రాత్రి 8 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవింగ్ పై విస్తృత తనిఖీలు చేపడతామని,సరైన పాత్రలు లేని వాహనాలు స్వాధీనం చేసుకోవడం,సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ లు డ్రైవింగ్ చేస్తే వాహనాన్ని సీజ్ చేసి వాహన యజమాని డ్రైవర్ పై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వాహనాలలో ఎక్కువ సౌండ్, మ్యూజిక్ సిస్టంలను ఉపయోగించడం నిషేధమని ఇలాంటి మోటార్ వెహికిల్ యాక్ట్ ఉల్లంఘించి 31 డిసెంబర్ నూతన సంవత్సరం సందర్భంగా ఎవ్వరు పట్టుబడ్డ వారి పై కఠిన చర్యలు తీసుకోబడుతుందన్నారు. కాబట్టి ప్రజలందరు నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి సమస్యల్ని కోరి తెచ్చుకోకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐలు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి వసతి మెరుగుపర్చాలి



- ఐద్వా మండల అధ్యక్షురాలు మంగ

నవతెలంగాణ-మల్కాజిగిరి

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం AIDWA మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా మౌలాలీ డివిజన్‌లోని పిల్లి నర్సింగ్ రావ్ నగర్ కాలనీలో మంచినీటి సప్లయి 2,3, రోజుల గ్యాప్‌తో వదులుతున్నరని ఐద్వా మండల అధ్యక్షురాలు మంగ అన్నారు. ఆమె మట్లాడుతూ.. మంచి నీటి సప్లయి కొద్ది సేపే వదలడం, ప్రెషర్ లేక పోవడం వల్ల ఎత్తు మీద ఉన్న ఇండ్లకు, అసలే సప్లయి లేదన్నారు. ఫలితంగా కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం రెండు చోట్ల గేటు వాల్స్ కూడా ఏర్పాటు చేయాలి. పేదల బస్తీల పట్ల అధికారుల నిర్లక్ష్యం సరయినది కాదని జలమండలి అధికారికి, మంగ నాయకత్వంలో కాలనీ వాసులు వినతిపత్రం సమర్పించారు. జలమండలి అధికారి సానుకూలంగా స్పందించారు. కానీ ఇప్పటి వరకు పలుమార్లు ఇదే సమస్య మీద లెటర్‌లు ఇచ్చాము, కానీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్య గుర్తించి, వెంటనే పరిష్కరించాలని AIDWA మల్కాజిగిరి మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కాలనీ వాసుల సహాయంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి లక్ష్మి నర్సమ్మ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేకానంద్‌కు సత్కారం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ వెన్నెల గడ్డ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల తెలంగాణ రాష్టంలో జరిగిన ఎన్నికల చరిత్రలో అత్యధిక మెజారిటీతో అఖండ విజయాన్ని సాధించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులు, అభిమానంతో ఇంతటి అపూర్వ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం దేవాలయంలో ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎల్ కె నరసింహ, సభ్యులు శంకర్, సంతోష్, రాము, తోకల నాగేష్ రెడ్డి, నగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-దుండిగల్

అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తుల పంపిణీ, స్వీకరణల పై శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ అండ్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) డైరెక్టర్ దాసరి హరిచందన, ఐఏఎస్ అడిషనల్ డైరెక్టర్ జాన్ శాంసన్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కమిషనర్ రామకృష్ణా రావుతో కలిసి బాచుపల్లి 15,17,19వ డివిజన్ల పరిధిలో ప్రజా పాలన అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను సందర్శించి, దరఖాస్తు దారులతో ముచ్చటించి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు లబ్ది చేకూరేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, గాజుల సుజాత, ఆగం రాజు ముదిరాజ్, ఎన్ఎంసి అధికారులు మేనేజర్ చంద్ర ప్రకాష్, సుకృత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఒరిస్సా నుంచి ధూల్‌పేట్ గంజాయి సప్లై



- నిందితుల అరెస్టు, గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి డి.అరుణ్ కుమార్ అదేశాల మేరకు, AP&ES బి.ముకుందరెడ్డి పర్యవేక్షణలో DTF మల్కాజిగిరి, STF హైదరాబాద్‌లతో కూడిన బృందం జరిపిన తనిఖీలలో 2 వేర్వేరు కేసులలో 8కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం ఆర్కేపురం రైల్వే బ్రిడ్జి వద్ద జరిపిన తనిఖీలో పేర్ల గణేష్, ఉమేష్ సింగ్ అను వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా, వారు ప్రయాయనిస్తున్న కార్‌లో తనిఖీ చేయగా 6 కిలోల గంజాయి పట్టుకోవడం జరిగింది. విచారణలో ఇట్టి గంజాయిని ఒడిస్సా నుంచి తీసుకువచ్చా నని తెలిపారు. మరొక కేసులో అను టెక్స్ సమీపంలో తనిఖీలు నిర్వహించగా దూల్ పేట్‌కి చెందిన అనిష్ సింగ్ వద్ద 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ధన్ రాజ్ సింగ్ అనే వ్యక్తి పరారయ్యాడు. ప్రధాననిందితుడిని, గంజాయిని ధూల్‌పేట్ కు సరపరా చేస్తున్నట్టు తెలిపారు. నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని అరుణ్ కుమార్ శనివారం తెలిపారు. ఇట్టి తనిఖీలలో STF ఇన్‌స్పెక్టర్ మోహన్ బాబు, DTF ఇన్‌స్పెక్టర్ భరత్ భూషన్, ఎస్.ఐలు బి.వెంకటేశ్వర్లు, ధన్ రాజ్ గౌడ్ పాల్గొన్నారు.

హైదర్ నగర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నా వంతు శాయ శక్తుల కృషి చేస్తానని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువులో డ్రయినేజీ, నీరు చేరుతుందని కాలనీ వారి సమాచారం మేరకు జీహెచ్ఎంసీ, ఏఈతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ కిందికుంట చెరువులో డ్రయినేజీ నీరు చేరుతుండ ని దాని వలన వచ్చే దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లా డి, కాలనీ వారు ఇబ్బంది పడకుండా యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్ వారి సిబ్బంది, కాలనీ వాసులు, రావూరి శ్రీనివాస్, పెండ్యాల శ్రీను, గుంటుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీతో జీవితాలను మారుద్దాం



- డాక్టర్ రావూస్ ఈఎన్టీ హస్పటల్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

చెవిటి, మూగ పిల్లలకు ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీతో జీవితాలను మారుద్దామని డాక్టర్ రావూస్ ఈఎన్టీ హస్పటల్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినికిడి లేని, మాటలు రాని పిల్లలకు పది లక్షల ఖరీదైన కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీని ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. దురదృష్టావశాత్తు కొంత మంది చిన్నారులు పుట్టుకతో వినలేరు, మాట్లాడలేరు అటువంటి పిల్లలకు ఇకపై డాక్టర్ రావూస్ ఇఎన్టీ ఆసుపత్రిలో కొన్ని ప్రత్యేకమైన పథకాల ద్వారా ఉచిత కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరిస్‌ని చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు డాక్టర్ రావూస్ ఇఎన్టీ హస్పటల్స్ 9406778899 కు సంప్రదించాలని కోరారు.

ఖాదర్ మృతి పార్టీకి తీరని లోటు



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీపీఐ పార్టీ నాయకులు ఖాదర్ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ విచారం వ్యక్తం చేశారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గుబురుగుట్ట ప్రాంతానికి చెందిన స్థానిక సీపీఐ సీనియర్ నాయకులు జాఫర్ బాయ్ కుమారుడు ఖాదర్ అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందా డు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు ఖాదర్ పార్థివమృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సీపీఐ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న ఖాదర్ అకాల మృతి బాధాకరమని వారి కుటుంబానికి సీపీఐ పార్టీ అన్ని వేళల సహాయ సహకారాలు అందజేస్తామని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఖర్చుల కోసం సీపీఐ పార్టీ తరపున కొంత ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్ రావు, మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, ఏఐటీయూసీ కార్యదర్శి వంగాల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి నాయకులు చర్లపల్లి రాములు, శాఖ కార్యదర్శి యాదగిరి, మల్లేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దలను గౌరవిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- సీఐ క్రాంతి కుమార్
- రాజధాని పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫన్ ఫెస్ట్ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుండే పెద్దలను గౌరవిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా జీవించాలని జగద్గిరిగుట్ట సీఐ. క్రాంతి కుమార్ విద్యార్థులకు సూచించారు. శనివారం జగద్గిరిగుట్ట సమీపంలోని పాపిరెడ్డి నగర్ లో రాజధాని పాఠశాల లో నిర్వహించిన ఫుడ్ ఫన్ ఫెస్టివల్ (2023)వేడుకలను పాఠశాల కరస్పాండెంట్, చైర్మెన్ యాద నరేంద్రతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల గ్రౌండ్స్ లో రాజధాని పాఠశాల నూతన సంవత్సర (2024) క్యాలెండర్ ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ. మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించుకోవాలని ఆ దిశగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాల నిర్వహిస్తారని తెలిపారు. ఇటువంటి వేడుకల వల్ల విద్యార్థుల్లో మానసిక ఎదుగుదల పెంపొందుతుందన్నారు. పాఠశా ల కరస్పాండెంట్, చైర్మెన్ యాద నరేంద్ర మాట్లాడుతూ తమ పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ విద్యతో, పాటు క్రీడలు, సాంస్కృతిక, రంగాలలో శిక్షణనిస్తూ వారి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నామన్నారు. తమ విద్యార్థులకు ప్రతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ వారు భావితరాలకు వివరించేలా తయారు చేస్తున్నా మన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాల (జ్యూస్, చాట్, స్వీట్స్) స్టాల్స్‌ను తిలకించి వారు ప్రత్యేకంగా అభినందించారు. 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. సత్యం, పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు యాద రేణుక, యాద కార్తీక్, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలన పై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న 6 గ్యారంటీలు ప్రజలకు చేరువయ్యేలాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహంచారు. ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తులు అందేలా అధికారులతో సహకారాలు అందజేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలను శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ప్రగతి నగర్ లోని 2 వ డివిజన్ , 23 వ డివిజన్‌లో సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు విజ్ఞప్తి మేరకు అక్కడ అభయ హస్త దరఖాస్తుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.

ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ డీసీపీ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్‌మేట్ డివిజన్ జెజెనగర్ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల కేంద్రాన్ని శనివారం అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరిస్తున్న ప్రజాపాలన దరఖాస్తు దారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంక్షేమ పథకాలు కోసం ఆధార్ కార్డు జిరాక్స్‌ను తప్పని సరిగా జత చేసి, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారు సహితం, కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసిన అనంతరం తప్పని సరిగా రసీద్ తీసుకుని భద్రంగా దాచుకోవాలని ఆయన సూచించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | డిసెంబర్ 31 2023 | www.navatelangana.com

స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తిదాయకం

కౌన్సిలర్ ముప్ప శ్రీలత రామారావు

నవతెలంగాణ-కీసర

స్వచ్ఛత, పరిశుభ్రత కోసం తొమ్మిదేండ్లుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ చల్లపల్లి సేవా కార్యక్రమం స్ఫూర్తిదాయకమని కౌన్సిలర్ ముప్పా రామారావు పేర్కొన్నారు. స్వచ్ఛత చల్లపల్లి నిర్వాహణలో ప్రధాన్'భూమిక నిర్వహిస్తున్న డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్, డాక్టర్ పద్మావతిలతో 50 మందితో కూడిన "స్వచ్ఛ చల్లపల్లి" సేవా ప్రతినిధిల బృందం దమ్మాయిగూడలోని ఈశ్వరయ్య కాలనీ కలిశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ శ్రీలత రామారావు స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డీఆర్కే ప్రసాద్, డాక్టర్ పద్మావతిని కలిసి చల్లపల్లిలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముప్ప రామారావు మాట్లాడుతూ చల్లపల్లిలో వేలాది మొక్కలను నాటి పెంచటం, రోడ్లపక్కన మినీ గార్డెన్లను ఏర్పాటు చేయటం, డంపింగ్ యార్డు, స్మశానవాటికను అభివృద్ధి చేసి, ఉద్యానవనాన్ని గ్రామాన్ని స్వచ్ఛంగా, సుందరంగా ఉంచేందుకు కృషిచేస్తున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తల శ్రమ వెలకట్టలేనిదన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందముల్ల పరమేశ్వరరెడ్డి తదితరులు. నవతెలంగాణ-ఉప్పల్

జోరుగా పెరిగిన దరఖాస్తులు





నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు పరిచేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని జీహెచ్ ఎంసీ ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్ వెంకటేష్ ధోత్రే ఐఏఎస్ సూచించారు. ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేం దుకు ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్ర మాని ఏర్పాటు చేసిందన్నారు. జోన్ పరిధిలో ని మెహదీపట్నం ,కారవాన్, గోషామాహల్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లలో గుర్తించిన ప్రాంతాల్లో సుమారు 108 కేవలం సర్కిల్ 18లో ప్రజా పాలన కార్యక్రమం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన దరఖాస్తు పత్రాలను అన్ని కేంద్రాల్లో అందు బాటులో ఉంచామన్నారు. 28వ తేదీ నుంచి ప్రారం భమైన దరఖా స్తుల స్వీకరణ ప్రక్రియ జనవరి 6వ తేదీ వరకు ఉ॥8 గంటల నుంచి సాయంత్రం 6 గం॥వరకు కొనసాగుతుందన్నారు. దరఖాస్తుదారులకు ఎలా ంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమం అధికారుల పర్య వేక్షణలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. రెండవ రోజు 48,774 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి



ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో శనివారం ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ, ఆవిర్భావ దినో త్సవాన్ని ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి ఎస్ఎఫ్ఐ "స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం" లక్ష్యం కలిగిన పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న అతిపెద్ద సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. అధ్యయనం పోరాటం, చదువుతూ పోరాడు చదువు కోసం పోరాడు అనే నినాదాలతో శాస్త్రీయ విద్య, అందరికీ ఉపాధి అవకాశాల కోసం విద్యార్థుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు ఉద్యమాలు ఈ సంఘంగా నిర్వహించిందన్నారు. విద్యార్థి అమరులు, స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సమాజంలో జరు గుతున్న అనేక సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడుతు ందన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగి క్షేత్రస్థాయి నిర్మాణంతో విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు, కార్యదర్శి ఆంజనేయులు, రవినాయక్ మాట్లాడుతూ దేశ,రాష్ట్ర పాలకులు ప్రభుత్వ యూని వర్సి టీలను నిర్వీర్యం చేసి ప్రయివేటు యూనివర్సిటీలను స్థాపించి విద్యను వ్యాపారం చేస్తున్నారని, ఇది సిగ్గుచేటన్నారు. అందరికీ సమానమైన విద్య అలానే కులం, ప్రాంతం, మతం వర్ణ భేదం లేని నూతన సమాజం కావాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ఆశాస్త్రీయంగా ఉందని, విద్యార్థులకు ఇది పెనుశాపంగా మారే ప్రమాదం ఉందన్నారు. దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్యక్షులు సాయి కిరణ్, కృష్ణ ఆర్ట్స్ కాలేజీ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, శ్రీకాంత్ నాయకులు ప్రశాంత్, శిరీష, నిహారిక, హుస్సేన్, వెంకటేష్, లావణ్య, పాల్గొన్నారు.

తాళాలు వేసిన ఇండ్లల్లో దొంగతనాలు.. దొంగ అరెస్ట్


నవతెలంగాణ- జూబ్లీహిల్స్



ఆన్‌లైన్‌లో గేమ్‌లు ఆడుతూ అప్పులు చేసి అప్పులు తీర్చటానికి తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలు చేస్తున్న దొంగను పోలీసులు పట్టుకొని అరెస్టు చేసిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఎస్సార్‌నగర్ ఏసీపీ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం రాజ్‌భవన్ దగ్గరలో గల ఎమ్మెస్ మక్తలో నివసిస్తున్న కొలిపాక మణికంఠ (21)తండ్రి నాగేశ్వరరావు, గండే పల్లి మండలం ఈస్ట్ గోదావరి జిల్లా నుండి వచ్చి ఇంటర్మీడియట్ వరకు చదువుకొని ఎస్సార్ నగర్ లోని పీవీఆర్ సినిమా హాల్లో టికెట్ అమ్ముతూ, ఆన్‌లైన్ గేమ్ ఆడి ఎక్కువగా అప్పులు చేశాడు. బోరబండ పరిసర ప్రాంతాలలోని పగలు తాళాలు డ్యూటీకి వెళ్ళిన ఇండ్లను ఎంచుకొని, బంగారం, నగదు దొంగతనం చేశాడు. మొత్తం 207 గ్రాముల బంగారం దొంగిలించి కొంత బం గారాన్ని తాకట్టు పెట్టి కొంత బంగారాన్ని బంగారం కరిగించే దుకాణాలలో అమ్మినట్లు తెలిపారు. అతనిని అరెస్టు చేసి 54 గ్రాముల బంగారం వస్తువులు, ఐదువేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. బంగారం ఎవరికి అమ్మింది తెలుసుకొని దానిని కూ డా రికవరీ చేస్తామని ఏసీపీ వెంకటేశ్వరరావు తెలిపారు. అతనిపై నాలుగు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దొంగను అరెస్ట్ చేయటంలో బోరబండ క్రైమ్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూ పాల్ గౌడ్, సిబ్బంది అదేవిధంగా సీసీఎస్ క్రైమ్ టీం, అధికారులను అభినందించారు. అనంతరం వారికి అవా ర్డు ఇవ్వాలనిపై అధికారులను సిఫారసు చేస్తున్నామని తెలిపారు.

31న బార్లు, పబ్బులు రాత్రి ఒంటిగంటలోపు మూసేయాలి

లేనియెడల కఠిన చర్యలు : జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ పి.రవీంద్ర ప్రసాద్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, డిసెంబర్ 31 రాత్రి ఒంటిగంట వరకు మాత్రమే బార్లు, పబ్‌లు తెరిచి ఉంచాలని, ఆ తరువాత పూర్తిగా క్లోజ్ చేయాలని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లు, పబ్బుల యజమానులను జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర ప్రసాద్ హెచ్చరిం చారు. ఒంటి గంట తర్వాత బార్లు, పబ్బులు తెరిచి ఉంచిన యెడల కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. అదేవిధంగా మద్యం ఎక్కువగా సేవించిన వారికి ఇంటికి చేరటానికి పబ్బుల యజమానులు కార్లు అం దుబాటులో ఉంచాలని, అందుకు కావలసిన క్యాబుల కిరా యిలు మద్యం సేవించిన వారు చెల్లిస్తారని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో మద్యం సేవించి వాహనాలు నడపకూ డదని, రాత్రి 12 గం॥తర్వాత రోడ్లపై కేకులు కట్ చేయ డం, మద్యం సేవించి తిరగటం, న్యూ ఇయర్ విషెస్ చెప్పుకుంటూ బహిరంగగా అల్లరి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్య తగా పోలీస్ అధికారులకు సహకరించాలని కోరుతున్నారు.

ప్రమాణాలు దిగజారుస్తున్న బుర్ర వెంకటేశం



నవతెలంగాణ-ఓయూ

ఉన్నత విద్యామండలి ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్‌లు వెంటనే దిగిపోవాలని భీమ్ పూలే స్టూడెంట్స్ పరివార్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.హరిలాల్, ప్రవీణ్‌లు కోరారు. శనివారం ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం గత ప్రభుత్వం నియమించిన 54 కార్పొరేషన్ల ఛైర్మెన్‌లను జారీ చేసి వారిని విధుల నుండి తొలగించారు. అ జీవో నాటినుండి అమలవుతుందని, ప్రభుత్వానికి స్పష్టంగా తెలియ జేశారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ ఆర్.లింబాద్రి వైస్ ఛైర్మెన్ వి.వెంకటరమణను కూడా తొలగించారన్నారు. కానీ ప్రస్తుత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రె టరీగా ఉన్న బుర్ర వెంకటేశం గత ప్రభుత్వంలో తెలంగాణ ఉన్నత విద్యను నీరుగార్చి ఉన్నత విద్య ప్రమాణాలను దిగజార్చి విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలను అమలు చేసిన ఈ ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌లతో లోపాయికారు ఒప్పందం ఏర్పరచుకొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వారిని పదవులలో తిరిగి కొనసాగాలని ఆదేశాలు ఇవ్వడం హాస్యా స్పదంగా ఉం దన్నారు. ఎలాంటి పరిశోధనలు అనుభవం లేని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పరిశోధన పత్రాలు పబ్లిష్ చేయని ప్రొఫెసర్లను, వారి సర్వీస్‌లను ఎలాంటి గైడ్‌షిప్ లేని ప్రొఫె సర్లను ఛైర్మన్లుగా వైస్ ఛైర్మన్‌గా కొనసాగించుటకు అనుమతిస్తున్నారని అసం తృప్తి వ్యక్తం చేశారు. బుర్ర వెంకటేశంని ప్రిన్సిపల్ సెక్ర టరీగా తొలగించి నూతన ప్రిన్సిపల్ సెక్రెటరీ నియమించాలని కోరినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా భీం పూలే స్టూడెంట్స్ పరివార్ నేతలు ప్రవీణ్, శేఖర్, శ్రీధర్,ప్రేమ్ సాగర్, శరత్ పాల్గొన్నారు.

సవాళ్ళను పరిష్కరించే దిశగా పరిశోధన జరగాలి

నవతెలంగాణ-ఓయూ



చంద్రుడిపై చేస్తున్న పరిశోధనల్లో ఇంజినీరింగ్‌లో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించే ఆవిష్కరణల దిశగా పరిశోధనలు జరగాలని హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ కేంద్రం సంచాలకులు డాక్టర్ ప్రకాశ్ చౌహన్ పిలుపునిచ్చారు. చంద్రయానం సందర్భంగా ఇంజినీరింగ్ లో ఇస్రో చేసిన కృషి, పురోగతులను ఆయన వివరించారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో "చంద్రుడిపై ఇంజినీరింగ్ సవాళ్లు, దృక్కోణాలు" అనే అంశంపై ఏర్పాటు చేసిన 2వ, అంతర్జాతీయ సింపోజియానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్లీనరీ స్పీకర్, సతీష్ ధావన్ అంతరిక్షకేంద్రం విశిష్ట శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావు వెల్లంకి మాట్లాడుతూ. చంద్రుడిపై ఇంజినీరింగ్‌లో సమగ్ర అవలోకనాన్ని అందించారు. విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య జ్ఞాన మార్పిడి సహకారానికి ఇలాంటి కార్యక్రమాలు వేదికగా నిలు స్తాయని వక్తలు అన్నారు. డాక్టర్ ప్రకాష్ చౌహాన్, శేషగిరిరావు వెల్లంకితో సహా ముఖ్య వ్యక్తుల నుండి ఉల్లేఖనాలు,చంద్రుని అన్వేషణ పట్ల ఉత్సాహం, నిబద్ధతను పెంపొందించడంలో సింపోజియం ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.ఈ కార్యక్రమానికి ఇంజనీరింగ్ రంగంలోని నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అంతరిక్షం, అనుబంధ పరిశ్రమల నుండి పదిహేను మంది (15) ప్రముఖ వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుత చంద్ర మిషన్ల అన్వేషణ, భవిష్యత్తు పరిశోధనలపై విలువైన చర్చను చేపట్టారు. ఐఎస్ఆర్‌సీఈ-2023 అభివృద్ధి చెందు తున్న ఇంజనీరింగ్ రంగంలో ఆవిష్కరణలు విజ్ఞానాన్ని పెంపొందించడానికి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈ కార్యక్రమం ద్వారా తమ నిబద్ధతను ప్రదర్శించింది. ఈ కార్యక్ర మానికి ఓయూ వీసీ ప్రొ. రవిందర్ యాదవ్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాం వెంకటేష్, ఐఎస్ఆర్‌డీ చైర్‌పర్సన్‌లు, డాక్టర్ డి.విజయ్‌కుమార్, ప్రొ.ఎ. కృష్ణయ్య, ఐఎస్ఆర్‌సీఈ కన్వీనర్‌లు డా. కుమారి, వెంకట రామయ్య, ప్రొ.శశికాంత్, ఐఎస్ఆర్‌సీఈ కన్వీనర్‌లు పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, తదితవరులు పాల్గొన్నారు.

అర్హులందరి దరఖాస్తులు స్వీకరించాలి

- పేదలకు సహాయకారిగా నిలవాలి
- ప్రజలకు సహకరించాలి
- ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ గ్యారెంటీల పథకాలకు దరఖాస్తు చేసేందుకు అర్హులైన వారికి అవకాశం కల్పించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ సూచించారు. ప్రజలు ఈ దరఖాస్తు పత్రాలను దాఖలు చేసేందుకు ఇబ్బంది పడకుండా తమ కార్యాలయం ద్వారా ఉచితంగా ప్రజలకు దరఖాస్తులను సమకుర్చుతామని ఆయన శనివారం తెలిపారు. గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పై పద్మారావు గౌడ్ శనివారం సితాఫల మండీలోని తన కార్యాల యంలో సమీక్షిం చారు. మాట్లాడుతూ పేదలకు ఉపక రించే దరఖాస్తు పత్రాలను కూడా కొందరు డబ్బులకు విక్రయించడం దారుణ మనిఆగ్రహంవ్యక్తం చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదుమునిసిపల్ డివిజన్లకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడకుండా అధికారులు సహకరించాలని పద్మారావుగౌడ్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్, ఇతర అధికా రులను ఆదే శించారు. తమ కార్యాలయం ద్వారా ఉచితంగా ప్రజలకు దరఖాస్తులు అందిస్తామని తెలిపారు. అర్హులైన పేదలు ఈ దరఖాస్తులను తీసుకొని, వాటిని పూర్తి చేసే ందుకు సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని డివిజన్ల నేతలు తమ వంతు తోడ్పాటును అందించాలని పద్మారావు గౌడ్ సూచించారు.

కాలేజీ, ఆసుపత్రి భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

సీతాఫలమండీలో తాము ప్రారంభించిన ప్రభుత్వ స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజి భవనాలతో పాటు కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని సికింద్రాబాద్ ఎంఎల్‌ఏ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం పనుల్లో నాణ్యతను పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడరాదని ఆయన ఆదేశించారు. శనివారం సితాఫలమండీ ప్రభుత్వ కాలేజి భవనాల నిర్మాణం పనులను, కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు.



శనివారం జూబ్లీహిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బసవతారకం ఇండొ అమెరికన్ క్యాన్సర్, రీసర్చ్ ఇనిస్టూట్ చైర్మెన్ నందమూరి బాలకృష్ణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎం.భారత్, జేఎస్ఆర్ ప్రసాద్, సీఈఓ డాక్టర్ కుర్రపాటి కృష్ణయ్య, వీరితోపాటు మంత్రి కోమటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా పాలన కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జీహెచ్ఎంసీ సర్కిల్- 19 పరిధిలోని అన్ని ప్రజా పాలన కేంద్రాలను అధికారులతో కలిసి డిప్యూటీ కమిష నర్ సేవా ఇస్లావత్ పరిశీ లించారు. దాదాపుగా శనివా రం వరకు 32,792 దరఖాస్తులు వచ్చాయని ఎఎంసీ కమల్ తెలియజేశారు.

ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సెమినార్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళశాల ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో శనివారం జాతీయ సెమినార్ నిర్వహించారు. గోల్డెన్ జూబ్లీ సందర్భంగా ఇండియన్ వరల్డ్ రికార్డ్స్ " మోడ్రన్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ " అనే అంశంపై జాతీయ సెమినార్ ఓయూ ప్రిన్సిపాల్స్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్,హెడ్ ప్రొ.డి.శ్రీరాములు, డీన్ ప్రొ.వెంకటయ్య,ప్రొ.స్మిత సాంబ్రాణి, ప్రొ.వి.సుధ, ప్రొ.వై.జహంగీర్, ప్రొ.విద్యా సాగర్, ప్రొ.సమున్నత, ప్రొ.అర్చనతో పాటుగా వివిధ కళాశాలాల విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయానికి, కుటుంబ సమేతంగా వెల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకుని హెూమం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్



అనాథ 2020 నాలుగవ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయి బాబా ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్ పి.బాలరాజు గౌడ్, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.నగేష్, ఎబీఆర్ మోహన్, శ్యావమ్, ప్రకాశ్, కిరణ్, భానుప్రకాశ్, వెంకటేశ్, చౌదరి, పరుశురామ్, భిక్షపతి తదితరులు. నవతెలంగాణ-సిటీబ్యూరో

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పి.విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గంలో స్థానిక కార్పొరేటర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన సెంటర్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరిన ఆమె పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలలో భాగం గా ప్రజాపాలన ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి దోహదం చేస్తుంది. అయితే కొంత మంది దరఖాస్తు పత్రాలను అమ్ముకుంటూ ప్రజలను దోచుకునే దళారులు రోజురోజుకు పెరిగిపోయి ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని చూస్తున్నరని, వారి ఆగడాలు కొనసాగవని విజయ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బేగంపేట్



అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ తన వార్షిక క్రీడా దినోత్సవాన్ని విజయ వంతంగా పూర్తి చేసుకుందని అత్తాపూర్ పల్లవి ఇంటర్నేషనల్ స్కూలు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి మండలి సభ్యులు గార్డ్‌ఆఫ్ హానర్ ద్వారా అతిథులకు ఘనస్వాగతం పలికి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. మాజీ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు , క్రికెట్ అండ్ ఫిట్నెస్ నేషనల్ అకాడెమీ వ్యవస్థాపకుడు శ్రీ కిరణ్‌రెడ్డి, అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డా. సిహెచ్. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు బ్రెజిల్ డ్యాన్స్, కరాటే, బటర్‌ఫ్లై రేస్, డంబ్ బెల్ డ్రిల్, మషాల్ రన్, పార్టనర్ అప్ రిలే, మరెన్నో ప్రదర్శనల ద్వారా తమ నైపుణ్యాలను, స్ఫూర్తిని ప్రదర్శిం చారు. ప్రిన్సిపాల్ శ్రీమతి అన్నపూర్ణ కోడూరు మరియు డైరెక్టర్ శ్రీమతి అనురాధ సూరపరాజు వార్షిక నివేదికను అందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థులు, పాఠశాల సాధించిన అనేక అవార్డుల గురించి తెలియజేస్తూ తల్లిదండ్రులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్లు శ్రీనారాయణమూర్తి ఎఫ్‌సీఏ హైకోర్టు న్యాయవాది ఎస్‌వీఎస్ కిషోర్ కుమార్ కూడా పాల్గొ న్నారు. వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిథి డాక్టర్ సీహెచ్. శ్రీనివాసరావు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, విద్యార్థులు తమ లక్ష్యాలను ఎప్పటికీ వదులుకో వద్దని, విద్య, క్రీడలు రెండింటినీ సమతూకం చేస్తూ తమ అత్యుత్తమ సామర్థ్యాలతో వాటిని సాధించేందుకు ప్రయ త్నించాలని చైతన్యపరిచారు.గౌరవ అతిథి మాజీ నేషనల్ వాలీబాల్ ప్లేయర్, క్రికెట్ అండ్ ఫిట్‌నెస్ అకాడమీ వ్యవస్థాపకుడు అయిన శ్రీ కిరణ్‌రెడ్డి జాతీయ వాలీబాల్ ప్లేయర్ నుంచి క్రికెట్ అండ్ ఫిట్‌నెస్ అకాడమీ వ్యవస్థాపకుడిగా తన ప్రయాణాన్ని పంచుకుంటూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఈవెంట్ సమిష్టి కృషికి నిదర్శనం అని స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడారు. అందులో పాల్గొన్న ఉపా ధ్యాయులకు, వాలంటీర్లకు సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

కులగణనపై రాహుల్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ

కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా కులగణను చేపడతామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. జనగణనలో కులగణన నిర్వహిస్తేనే ఓబీసీలకు నిజమైన సామాజిక న్యాయం దక్కుతుందని ఆయన తెలిపారు. ఓబీసీలు అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్న తెలిసి కులగణన కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందిం చడం లేదని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల గడు స్తున్న దేశంలో కులగణన జరగక పోవడం వలన ఓబీసీలు వారి జనాభాకు అనుగుణంగా ప్రయో జనాలు పొందలేకపోతున్నారని దీనివలన బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీల కులగణనకు తక్షణమే చర్యలు చేపట్టాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.



అన్ని గ్రామాలలో జన సంపర్క్ అభియాన్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అయోధ్యలో జనవరి 22వ తేదీన శ్రీరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో 'జన సంపర్క్ అభియాన్' నిర్వహించడం జరుగుతుందని శ్రీరామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ బాధ్యులు, వీహెచ్ పీ ప్రతినిధులు తెలిపారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీహెచ్‌పీ ప్రతినిధులు పండరినాథ్, రాజేశ్వర్ రెడ్డి, నర్సింహా మూర్తి, జగదీశ్వర్ తదితరులు మాట్లాడుతూ ఈ అభియాన్ కార్యక్రమంలో ప్రతీ ఇంటికి అయోధ్యలో పూజించిన అక్షింతలు, అయోధ్య మందిర చిత్రపటం, మందిర్ నమూనా కరపత్రం చేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో జనవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 12 వేల గ్రామాల్లో అక్షింతలు పంపిణీ చేస్తున్నామన్నారు. 22న మధ్యాహ్నం 12:30 అయోధ్యలో జరిగే విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని టీవీల్లో ప్రతి ఒక్కరూ వీక్షించాలని చెప్పారు.



జనవరి 4 నుంచి టీఎన్జీవో ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

- డాక్టర్ ముజీబ్
- ప్రారంభోత్సవానికి రావాలని మంత్రి, కలెక్టర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మానితో కలిసి శనివారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వచ్చేనెల 4 నుంచి జింఖానా మైదానంలో నిర్వహిస్తున్న 9వ క్రికెట్ ఆట పోటీలు ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రావాలని కోరారు. దీనిపై మంత్రి, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పని ఒత్తిడి అధిగమించడానికి ఉద్యోగుల మధ్య ఆట పోటీలు నిర్వహించాలని, జిల్లా ప్రతి సంవత్సరం చేస్తున్న ఈ మహోత్సవ కార్యక్రమానికి తప్పకుండా వస్తామని వారు హామీఇచ్చినట్టు డాక్టర్ ముజీబ్ తెలిపారు.

ఇజ్రాయిల్ మారణ కాండను ప్రతిఘటించేందుకు

ప్రపంచ మానవ సమాజం అండగా నిలవాలి



- 'పాలస్తీనా స్వేచ్ఛ కోసం గళమెత్తుదాం'
- పుస్తకావిష్కరణ సభలో పలువురి వక్తల పిలుపు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దుర్మార్గమైన మారణ కాండను ప్రతిఘటించేందుకు మానవ సమాజం బాసటగా నిలవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణలను, దమనకాండను ఖండిస్తూ పాలస్తీనాకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆల్ ఇండియా ప్రొగ్రేసివ్ ఫోరం (ఎఐపీఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం, సత్యనారాయణ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సభలో పాలస్తీనా స్వేచ్ఛకోసం గళమెత్తుదాం, వ్యాసాల సంకలనం పుస్తకాన్ని ఏఐటీయూసీ మాజీ జాతీయ కార్యదర్శి బి.వి.విజయలక్ష్మి, విక్షణం సంపాదకులు వేణుగోపాల్, మర్ల సోమసుందర్, కవి రచయిత స్కైబాబు, అన్వర్‌పాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేణుగోపాల్ మాట్లాడుతూ పాలస్తీనాపై దుర్మార్గంగా మారణకాండ జరుపుతున్నా ప్రపంచమంతా మౌనంగా ఉండటం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు.పాలస్తీనాపై ఒక జాతి చేస్తున్న హింస కాదని, న్యాయ, న్యాయాల మధ్య పోరాటమని పేర్కొన్నారు.చరిత్రను తెలుసుకోవటానికి పాలస్తీనా పుస్తకంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.అమెరికా లాంటి పెద్దన్నల అండతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులకు, యుద్ధానికి తెగబడుతుందని ఆరోపించారు. 1948కి ముందు ఇజ్రాయిల్ లేదని, పాలస్తీనాకు ఆశ్రాయానికి వచ్చి ఇజ్రాయిల్ దేశంగా ఏర్పరుచుకున్నారని స్పష్టం చేశారు. అమెరికాను యూదులు నడుపుతున్నారని స్పష్టం చేశారు. జీయోనిస్టు మాఫీయా భూ కబ్జా దాడులకు ఒడిగడుతుందన్నారు.అణిచివేస్తే ప్రతిఘటన ఎదురవుతుందని హమాస్ సంస్థ అదే చేస్తుందని, దౌర్జన్యాలకు, హత్యాకాండలకు వ్యతిరేకంగా మేమున్నామంటూ 'పాలస్తీనా స్వేచ్ఛకోసం గళమెత్తుదాం' అనే పుస్తకం దోహదపడుతుందన్నారు.అనంతరం కవి, రచయిత స్కైబాబు మాట్లాడుతూ సోషలిజం, కమ్యూనిజం సమాజం కోసం కలలుగంటున్న క్రమంలో 21వ శతాబ్దంలో ఇజ్రాయిల్ వేటాడుతూ, వెంటాడుతూ పాలస్తీనా ప్రజలను చంపుతుందన్నారు.పాలస్తీనా గాజా ప్రజలు నిద్రాహారాలు లేకుండా జీవనం సాగిస్తున్నారని స్పష్టం చేశారు. సంచార జాతులుగా యూదులు ఏ దేశం లేక పాలస్తీనాకు వచ్చి ఇజ్రాయిల్ దేశం ఏర్పాటు చేసుకొని మారణకాండకు ఒడిగడుతున్నారని ఆరోపించారు. గాజా దేశాన్ని స్వాధీనం చేసుకోవాలని ఇజ్రాయిల్ ఉవ్విలూరుతుందని అందులో భాగంగానే యుద్ధానికి పూనుకుందన్నారు.మోడీ వంటి నరహంతకులు పాలస్తీనాపై జరిగిన దాడిని ఖండించకుండా గోడ మీది పిల్లిలా వ్యవహరించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మర్ల సోమసుందర్ మాట్లాడుతూ పాలస్తీనా ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని కనీసం నూతన సంవత్సరం జరుపుకునే పరిస్థితి లేదన్నారు.యూరప్‌లో ఎక్కువ ఉండే యూదులు కాందీశీకులుగా వచ్చి ఇజ్రాయిల్ దేశాన్ని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు.అమెరికా, బ్రిటన్ దేశాల ధైర్యంతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడికి పూనుకుందన్నారు. అమెరికా నుంచి సైనిక శక్తి ఇజ్రాయిల్‌కు అందిస్తుందన్నారు. ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తూ గాజాపై దాడులకు పూనుకుంటుందని చెప్పారు.పాలస్తీనాలో సార్వభౌమత్వ ప్రభుత్వం ఏర్పాటు కావల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.అన్వర్‌పాషా మాట్లా డుతూ పాలస్తీనా పేరు వినగానే ఒల్లు గగురుపొడుస్తుందని పాలస్తీనాలో యుద్ధం వల్ల చాలా మంది అసువులు బాసారని తెలిపారు.వర్కింగ్ ఉమెన్ ఫోరం కన్వీనర్ పి.ప్రేంపావని మాట్లాడుతూ ఇజ్రాయిల్‌కు భారత ప్రభుత్వం మద్దతు ఇవ్వటాన్ని తప్పు బట్టారు.ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను ఖండించవలసిన ప్రధాన మోడీ ఇజ్రాయిల్‌కు అండగా ఉండటం ఎంత వరకు సమంజసమన్నారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ప్రొగ్రేసివ్ ఫోరం నాయకులు వి.యస్.బోస్, స్టాలిన్ సమన్వయ కర్తలు గా వ్యవహరించగా, విశ్రాంత ఉపాధ్యాయులు రశీద్, సాయి పాలస్తీనా పోరాటంపై పాటలు పాడగా, ప్రొగ్రేసివ్ ఫోరం కో-కన్వీనర్ సత్యప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు.సభకు అన్వర్‌పాషా అధ్యక్షత వహించారు.

సెయింట్ జోసెఫ్ కళాశాలలో 'జోసెఫెస్టా'

- ఆకట్టుకున్న విద్యార్థుల సైంటిఫిక్ పరిశోధనలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



విద్యార్థులు చదువుతో పాటు సైంటిఫిక్ పరిశోధనలు చేసి వారి ప్రతిభను బయట తీశారు. శనివారం నారాయణ గూడలోని సెయింట్ జోసెఫ్ కళాశా లలో జోసెఫెస్టా-2023 పేరుతో ఎడ్యుకేషనల్ ఫెస్ట్‌ను కళాశాల ఆవరణలో నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వాణిజ్య ప్రపంచంలో ఉపయోగపడే పరికరాలు సైంటిఫిక్ పరిశోధనలు ఆవిష్కరణలు, ప్రాజెక్టులను మేధాశక్తిని ఉపయోగించి వాటిని తయారు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం సెయింట్ జోసెఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ ఎండీ సీరాజుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతీ సంవత్సరం ఎడ్యుకేషనల్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు రకరకాల పరిశోధనలు ఆవిష్కరణలు చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను చైతన్య పరచడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘుమోహన్ గౌడ్, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

వివిధ హెూదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన పలువురు జీహెచ్‌ఎంసీ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. శనివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో అడిషనల్ కమిషనర్ సరోజ, లేబర్ సెక్షన్ పర్సనల్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, సీ.పీ.ఆర్.ఓ మహమ్మద్ ముర్తుజా పదవీ విరమణ పొందిన 12 మంది సిబ్బందిని సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో ముషీ రాబాద్ సర్కిల్ లో కమాటన్‌గా పనిచేసిన ఎల్. లక్ష్మి, మలక్ పేట్ సర్కిల్ లో కమాటిగా పనిచేసిన అబ్దుల్ హమీద్, మల్కాజ్గిరి సర్కిల్‌లో శానిటరి జవాన్ గా పనిచేసిన ఎం.భిక్షపతి, గోషామహల్ సర్కిల్ లో కమాటిగా పనిచేసిన బుచ్చయ్య, కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పి.హెచ్ వర్కర్ గా పనిచేసిన ఎ.ఎల్లమ్మ, అంబర్‌పేట్ సర్కిల్ కమాటిగా పనిచేసిన జంగయ్య, గోషామహల్ సర్కిల్‌లో కమాటిగా పనిచేసిన గులాం అహ్మద్, మూసాపేట్ సర్కిల్ లో పి.హెచ్ వర్కర్‌గా పనిచేసిన ఈ.యాదయ్య, అంబర్ పేట్ సర్కిల్ కమాటన్‌గా పనిచేసిన కొమరమ్మ, మలక్ పేట్ సర్కిల్‌లో మాలన్‌గా పనిచేసిన ఉమాదేవి, సత్తమ్మ చార్మినార్ సర్కిల్ లో స్వీపర్ గా పనిచేసిన కమలమ్మ లు ఉన్నారు.



దరఖాస్తు ఫారంను కొనుగోలు చేయొద్దు : జీహెచ్‌ఎంసీ కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎవరూ దరఖాస్తు ఫారంను కొనుగోలు చేయొద్దని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం జీహెచ్‌ఎంసీ పరిధిలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను కమిషనర్ రోనాల్డ్ రోస్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో నగరవాసులు అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 150 వార్డులు, కంటోన్మెంట్‌తో కలిపి నగరంలో మొత్తం 650 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వార్డుల వారీగా నిర్దేశించిన నాలుగు దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో ప్రజల కోసం షామియానా, కుర్చీలు ఏర్పాటు చేశామని, మెట్రో వాటర్ బోర్డు ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్క కేంద్రంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. అభయహస్తం పథకం కింద 5 లక్షల 69 వేల 753 దరఖాస్తులు అందగా ఇతర దరఖాస్తులు 71,326 వచ్చాయన్నారు. అందరికీ దరఖాస్తు ఫామ్‌లు అందేలా 40 లక్షల దరఖాస్తులు ప్రింట్ చేశామని, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో హైదరాబాద్ లో దరఖాస్తు లు అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రతీ కౌంటర్ వద్ద ఈ ఫారం లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎవరు దరఖాస్తు ఫారం ను కొనుగోలు చేయవద్దని, దరఖాస్తులు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 31, జనవరి 1వ తేదిన సెలవు కారణంగా రెండు రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించబడదని, తిరిగి జనవరి 2 నుండి 6వ తేదీ వరకు నిర్దేశించిన కౌంటర్‌లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

దరఖాస్తుల్లో వివరాలన్నీ పొందుపర్చాలి : కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజా పాలనలో భాగంగా లబ్దిదారులు అందించే దరఖాస్తుల్లో అన్ని కాలమ్స్ నింపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివా రం కలెక్టర్ బహదూర్ పూరలోని కిషన్‌బాగ్ పార్కు, చాంద్రాయణగుట్టలోని ఎస్ఏసీ, చార్మి నార్ నియోజకవర్గంలోని పేట్ల బురుజులలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. దరఖాస్తులు సమర్పిం చేందుకు వచ్చిన లబ్దిదారులతో ముఖాముఖిగా మాట్లాడటమే కాకుండా దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. దరఖాస్తుదారులు ఆయా గ్యారెంటీల కింద లబ్ది పొందేందుకు నింపిన పారాలను పరిశీలిస్తూ.. అన్ని కాలమ్స్ పూర్తిగా నింపే విధంగా అధికారులు అర్జీదారులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. అవస రమైతే దరఖాస్తు నింపి ఇవ్వాలని చెప్పారు. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు మాత్రమే సమర్పిం చాలన్నారు. దరఖాస్తు ఫారాలు ప్రభుత్వం ఇచ్చినవైనా లేదా జిరాక్స్ ఫారాలైన అనుమతించా లన్నారు. దరఖాస్తులను నింపడంలో ఏ రంగు పెన్ను ఉపయోగించి పూర్తిచేసిన అనుమతిం చాలన్నారు. దరఖాస్తులు తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో ఏ భాషలో నింపి సమర్పించిన అనుమతించాలని కలెక్టర్ సూచించారు.

రేషన్ కార్డుల కోసం ప్రత్యేకంగా నమోదు చేసుకోవాలని, దరఖాస్తు ఫారంలో ఉన్న ఐదు గ్యారంటీలు కాకుండా ఇతర సమస్యలపై వచ్చే దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దాని ద్వారా స్వీకరించి.. రసీదు ఇవ్వాలని చెప్పారు. అన్ని దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, పూర్తి వివరాలు ఫోన్ నెంబర్‌తో సహా నమోదు చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రేషన్ కార్డులు, పెన్షన్, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను నింపడంలో సమస్యలుంటే అధికారులను అడిగి సరైన రీతిలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, బహదూర్‌పురా ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్లు వెంకన్న, సంధ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కథ నవల వ్యాసం జీవిత చరిత్ర తదితర భిన్న ప్రక్రియలలో బహుముఖ సాహిత్య ప్రతిభా శీలి చిల్లర భవానీ దేవి అని ప్రముఖ కవి తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య గోపి అన్నారు. వంశీ కల్చరల్ అండ్ ఏడుకేషనల్ ట్రస్ట్ లేఖిని రచయిత్రుల వేదిక నిర్వహణలో విఖ్యాత రచయిత్రి డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి జాతీయ పురస్కారం ప్రముఖ రచయిత్రి డాక్టర్ చిల్లర భవానీ దేవి కి ప్రదాన సభ శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ గోపి పురస్కారం బహూకరించి మాట్లాడారు. వాసిరెడ్డి సీతా దేవి సత్యవాది హిందీ భాషలో నూ ప్రావీణ్యం గల ఆమె నవల మరీచిక అప్పటి ప్రభుత్వం బ్యాన్ చేసిందని తెలిపారు పలు కథలు నవలలు రాసిన సీతదేవి బాల భవన్ డైరెక్టర్ గా పని చేశారు అని తెలిపారు ప్రభుత్వ అవార్డ్ రాకున్నా ప్రజలు మన్నన పొందటమే గొప్ప రికార్డ్ ఆమెకు అన్నారు. సీతా దేవి పేరిట మరో హిందీ తెలుగు భాషల్లో ప్రావీణ్యం గల రచయిత్రి భవానీ దేవికి బహూకరించటం సముచితం గా ఉందన్నారు. రాష్ట్ర సచివాలయం లో ఉన్నత అధికారిగా ఉన్న సమయం లోనే పనుల ఒత్తిడి ఉన్న రచనా వ్యాసగాన్ని వీడక పీ.హెచ్‌డి పొందారని అభినందించారు. వంశీ రామ రాజు అధ్యక్షత వహించిన సభలో వాసిరెడ్డి రచనల గురించి గంటి భానుమతి, నళిని, మాంగల గౌరీ సుందరీ నాగమణి, కామేశ్వరి ప్రసంగించారు రచయిత్రి అత్తలూరి విజయ లక్ష్మి సభను నిర్వహించగా శైలజ సుంకరపల్లి పాల్గొన్నారు. నవతెలంగాణ-కల్చరల్

CHANGE OF NAME

I,Manjula thummanapally W/O T.Rangarao R/o.plot.15, bahadurpally,Mdl dundigal gandimaisamma, dist medchal,TS,500043. **changed my name as Raani rao thummanapally w/o T.Rangarao**

IN THE COURT OF HON' BLE THE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 5528 OF 2023

Between:
Sri Girish B.Sulakhe,S/o Late Bhim Rao Sulakhe, Age 76 years, Occ : Retired Employee,R/o.H.No.3-4-1 005/4, Flat.no.404, Sarojini Devi Residency, Near Barkatpura Bus Depot, Barkatpura , Hyd-27, TS ...Plaintiff

AND

1.The Tahasildar, Himayathnagar Mandal, Hyderabad
2.All Concerned ...Defendants

To,
Whomsoever it may concern.
This is inform to general Public that the above named Plaintiff filed the above suit for Declaration that Plaintiff is the only legal heir of late **Anuradha G. Sulakhe** wife of Plaintiff died **on 22.02.2022.** Any person or persons having any objection in the matter he/she/they may appear before the above court **on 10.01.2024 at 10.30 AM** and put forth his/their claims/objections. Failing which the matter will be proceeded as per law.

//By order of the court//
Sampada Gajre
Advocate,
Hyderabad

కోర్టు వారి నోటీస్

IN THE COURT OF THE HON"BLE I ADDL.JUNIOR CIVIL COURT AT:WANAPARTHY OS.No, 74 OF 2021

Between:
B.Ramesh ...Plaintiff
And
The Chief Editor,Eenadu Daily, and others ...Defendants

To,
The Chief Editor,Eenadu Daily Enadu Corporate office,Ramoji filim clup Anajipur Village of Abdulpurment Mandal,Rangareddy District.

ఇందు మూలముగా పై సంస్థ చీఫ్ ఎడిటర్‌కు తెలియజేయడం ఏమనగా మా క్లయింట్ బి. రమేష్ గారు నష్టపరిహారం కొరకు పై కోర్టు లో దావా వేసియున్నారు.ఇట్టి దావాలో మీ సంస్థకు చాలా సార్లు సమన్లు పంపియున్నారు కానీ మీరు మరియు మీ సంస్థ చీఫ్ ఎడిటర్ ఉద్దేశ పూర్వకంగా తిరస్కరిస్తున్నారు. కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయవలిసివచ్చింది.
ఇట్టి దావా తేది;09-01-2024 నాడు వాయిదా వేయబడి ఉన్నది.ఇట్టి తేదీ నాడు మీరు గాని మీ అనుమతి పొందిన వ్యక్తి గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరుకగలరు.మరియు మీ జవాబు దాకాలు చేయగలరు.లేనిచో తమరి గైర్హాజరిలో తీర్పు ఇవ్వడం జరుగునతుంది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
B.Chandra Sekhar Rao
MD.Mahamood
L.Shankar Lingam
M.Karunaker
L.Ramulu
Advocate

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE' RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR O.S.No.11 OF 2O2O

Between:
State Bank of India RACPC-L.8. Nagar Branch, Hyderabad ... Plaintiff

And

Darapalee Narasimhulu ... Defendants

To,
Darpalee Narasimhulu, S/o.Darpalle Mahendra, H.No.44-4, Kanuman Nagar, Near Pochamma Temple, Moulali, Hyderabad - 500 040'

Please take notice that you are evading to receive summons sent by this Hon'ble court. The above mentioned Hon'ble court was pleased to order notice to you by way of publication in this daily. You are hereby directed to appear either in person or through duly instructed Advocate **at 10-30 am on 12-01-2024** in the above mentioned court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the court'

SMT.RAPAKA ARUNA,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyd-60'
Cell: 9030617991

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR I.A.No.1383 OF 2023 IN F.C.O.P. No.1305 OF 2019

Between:
Smt.Kokkonda Preethi ....Petitioner/Petitioner

AND

Sri.Kokkonda Chandrashekar ....Respondent/Respondent

NOTICE

To,
Sri.Kokkonda Chandrashekar S/o. LateK.Malla Reddy, Aged about 34 yrs, Occ: Business,R/o.Flat No. 401, Sai Surya Marvel Apartments, Snehapuri Colony, L.B.Nagar, Hyderabad – 500074.

Please take notice that the above named petitioner has filed the above petition seeking for condone delay for filing the set-aside petition for restoration of the above OP which was filed earlier seeking for-divorce and the same is posted on **24.01.2024** for your appearance, therefore, you are hereby requested to make it appear on **24.01.2024 at10.30 am** either by yourself or through your counsel before the Hon'ble Family Court Judge, Ranga Reddy District at L.B.Nagar. If you fail to appear on the said date the matter will be heard and decided in accordance with law.

(BY THE ORDER OF THE COURT)
M/s.A.VENUGOPAL REDDY
HIMA VARSHINI
ADVOCATES
Counsel for the Petitioner
Office at. No.8-7/215/32, Street No.1,Thirumala Meadows Colony, Boduppal:500039.(M).8686519404

IN THE COURT OF ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT: HAYATHNAGAR O.S.NO. 291 of 2020

Between:-
Ale Madhusudhan ...Petitioner /Plaintiff

And

K.Vaman Rao and another ...Respondents/Defendants

To,
1.Kalse Vaman Rao S/o. Kalse Namdev Rao, Aged about 60 years,Occ: Pvt Service, R/o.3-3-6 02, Kuthbiguda, Kachiguda, Hyd
2.K.Manoj Reddy S/o.K.Sai Reddy, Aged about 58yrs,Occ: Business, R/o.Dwarakapuram Colony, Near High CourtColony, Vanasthalipuram Hyd ...Respondents/Defendants

Please take Notice that in O.S.No.291 of 2020, filed by the Petitioner/Plaintiff was posted to **04.01.2024,** for your appearance before the Hon'ble Court at **10:30Am**, either by you or through Advocate to defend the matter. If you failed to appear either personal or through an Advocate before the Hon'ble Court **on 04.01.2024 at 10:30Am** the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT //
D.Y.N.L.N.CHARYULU
ADVOCATE
COUNSEL FOR THE PETITONER/ PLAINTIFF
Cell:9381441259.

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD O.P.No.134 OF 2023

Between:
G.Kavitha and another ...Petitioners

AND

P.Srikar & Others ...Respondents

To,
R2:Y.Rakesh, S/o.Simhaiah, Aged: 23 years,Occ: Owner, R/o.P.No.55, Chowdariguda, Hyderabad, Telangana State-500088.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and Respondent No.1 & 3. Several times notices was issued to you through court and R.P.but you have failed to receive the same. The case is posted on the day of **08-01-2024** for your appearance, on that day you have to appear either personally or through your counsel **at 10.30 a.m.** otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
Sd/-
L.R.PRAKASH,
C.D.ARUNA,
SAMREEN BEGUM,
Advocates,
H.No.10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.
Cell: 9866611022

BEFORE HON'BLE DISTRICT CONSUMER COMMISSION, R.R. DISTRICT AT: L.B.NAGAR. C.C. No 474 of 2023.

Between:
Sri Manchikantu APARNA, ...Complamant

AND

M/s.Bhavithasri Chit Funds, Pvt. Ltd & Ors. ....Opposite Parties.

To,
The Branch Manager, M/s BHAVITHASRI CHIT FUNDS, Pvt. Ltd. H.No.3-4/1, Near Khajana Jewellers, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad-500035 .....O.P. No.4.

Please take notice that ahove C.C. No.474/2023 is posted on **24-01-2024** for your appearance.
Hence you are hereby summoned to appear in the said Forum either in person or by an Advocate on **24-01-2024 at 10.30 AM.**, failing which the matter will be decided in your absence as per law.

"By order of the Hon'ble Consumer Forum"
sd/
Pabba RAMESH &
K.VENKATA CHARY
Advocates,
Flat No.101, Aditya Mansion Apts, Kamala Nagar, ECIL Post, Hyderabad-062, Cell:9885000754

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR O.S.No.1541 OF 2021

Between:
State Bank of India. RACPC-L.B. Nagar Branch, Hyderabad ...Plaintiff

And

Kasula Venkatesh and others ...Defendants

To,
01.Kasula Venkatesh, S/o. K.Lingaiah, R/o.11-10-106/2, Vijayapuri Colony, Saroornagar, Hyderabad-500 061.
02.M.Venkateswarlu, S/o. M.Laxminarayana, R/o.1-23/3, Plot No.26, Sai Land Mark, Prabhath Apartments, Prabhath Nagar, Hyderabad-500 060.

Please take notice that you are evading to receive summons sent by this Hon'ble Court. The above mentioned Hon'ble Court was pleased to order notice to you by way of publication in this daily. You are hereby directed to appear either in person or through duly instructed Advocate **at 10-30.A.M on 12-01-2024** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT.RAPAKA ARUNA,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram. Hyd-60.
Cell:9030617991

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUNGE, CITY CIVIL COURT:: HYDERABAD O.S.No.2068OF 2020

BETWEEN:
BANK OF BARODA,MOTINAGAR BRANCH.REP. BY IT'S SENIOR MANAGER. HYDERABAD. ...PLAINTIFF

AND

1)Mallepally Savitri
W/o.Venkat Reddy. Aged: 43 Occ: Business R/o.13-1-4/5/2, Plot No. 212, Avanti Nagar, Motinagar, HYDERABAD-18
2)Mallepally Satyanarayana
S/o.Saram Mallepally, Aged: 49 Occ:Business R/o, Flat No.105, Plot No.8-3-165/1/B/1,Suraj Arcade, Erragadda, HYDERABAD-18 ...DEFENDANTS

To,
1)Mallepally Savitri.W/o.Venkat Reddy, Aged: 43 R/o.13-1-4/5/2, Plot No.212, Avanti Nagar, Motinagar, HYDERABAD-18
2)Mallepally Satyanarayana.S/o. Saram Malepally, Aged: 49 Occ :Business R/O.Flat No.105, Plot No.8-3-165/1/B/1, Suraj Arcade, Erragadda, HYDERABAD-18 ...DEFENDANTS

Take notice that plaintiff have filed the above suit being O.S.No.2068 of 2020 on the file of the Hon'ble VIIIth Junior Civil Judge's Court, City Civil Courts, Hyderabad for recovery of **Rs.84,574/-** against the defendants. The Hon'ble Court ordered to serve the notice to defendant No.1 by way of publication and the above suit stands posted **to 19.01.2024 at 10-30 A.M.** for your appearance in the above court, if you failed to appear on the said date, the case will be heard and decided against you in your absence.

(BY ORDER OF THE COURT)
Sravan Kumar Mannava,
Advocate,
"APARAJITHA" 1-8-702/33/7, Padma Colony, Veg. Market Road, Nallakunta, Hyderabad-44.

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR O.S.NO. 594 Of 2023

Between:
1.Katam Giri Babu S/o.Late Katam Gopal Aged about 45 years ,Occ: Business,
2.Katam Shiva Kumar S/o Katam Gopal Aged about 44 years , Occ: Business
3.Katam Kiran Kumar S/o Katam Gopal Aged about 42 years , Occ: Business,
4.Katam Praveen kumar S/oKatam Gopal Aged about 40 years ,Occ: Business, All are same R/o.H.No. 03-01-48/28,SBH Colony, III venture, Near Sai Kirana General Stores, L.B.Nagar, R.R.District .....PLAINTIFFS

AND

The Tahasildar(MRO)Saroornagar Mandal office Sarrornagar,R.R.Dist
All Concerned ....DEFENDANTS

To,
All Concerned

NOTICE

Please take notice that the above plaintiffs filed above case for declare them as legal heirs Late **Katam Gopal** S/o late **K.Sailu**, and the said case is posted to **24-01-2024** for your appearance and filing counter before the Hon'ble I Addl **SENIOR Civil Judge : R.R.District at L.B.Nagar,** Hyderabad, Date **24-01-2024 at 10-30.A.M.** either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date and time ,the matter will be heard exparty

SCHEDULE OF PROPERTY

House Bearing No:01-48/28 Part on Plot No:65, in Survey No:33 Part and 34/1, admeasuring **173.33 Sq. Yds.**, Equivalent to **144.90 Sq. Mtrs.**, Situated at Bahardurguda Village, Saroornagar Revenue mandal, Ranga Reddy District,,and bounded by:
NORTH : Portion of H.No:01-48/28;
SOUTH : 30' Wide Road;
EAST : 30'Wide Road;
WEST : Plot No:56;

//BY ORDER OF THE COURT//
By
D.JAGADEESH GOUD
M.YUGANDER REDDY
Advocates
Badangpet (v),Balapur (m) R.R.District-058. Cell:7416500026

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIO CIVIL JUDGE CUM III M.M.COURT R.R.DISTRICT AT L.B.NAGAR O.S.NO. 727 Of 2023

Between:
1.Deekshitula Varalaxmi W/o.Late Deekshitula Ramchander A/a.54 yrs., Occ: House hold
2.Deekshitula Mahender S/o.Late Ramchander, A/a.31 yrs., Occ: Pvt. Employee,
3.Deekshitula Ravinder S/o.Late Ramchander A/a: 28 years Occ: Pvt Employee residents of H.No.9-4-32, Mahankali Thota, Champapet,Saroor nagar,R.R.Dist. ......PLAINTIFFS

AND

1.The Tahasildar(MRO) Saroor nagar mandal office Saroornagar, R.R.Dist
2.All Concerned ....DEFENDANTS

To,
All Concerned

NOTICE

Please take notice that the above plaintiffs filed above case for declare them as legal heirs **LATE DEEKSHITULA RAMCHANDER** and the said case is posted to **02-02-2024** for your appearance and filing counter before the Hon'ble: above said court, Date:**02-02-2024 at 10-30.A.M.** either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date andtime ,the matter will be heard exparty

SCHEDULE OF PROPERTY I

All that the plot bearing plot No.19, admeasuring **128 Sq.Yds.**, in Sy. Nos. 216 and 217, situated at Nadergul (V), Balapur R.R.Dist and bounded by: **NORTH:** plot No.20, **SOUTH**: plot No.18, **EAST**:plot No.16, **WEST :** 30'wide road

SCHEDULE OF PROPERTY II

All that the plot bearing plot No.23 middle part , admeasuring **100 Sq. Yds.**, in Sy.Nos.216 and 217, situated at Nadergul (V) , Balapur R.R.Dist and bounded by:**NORTH:** plot.No.23 Northern part (northsaid), **SOUTH:** plot No.23 Southern part, **EAST:** 30'wide road, **WEST**: plot.No.30.

SCHEDULE OF PROPERTY III

All that the plot bearing plot No.13 East part , admeasuring **120.Sq. Yds.**, in Sy.No.61/, situated at Nadergul (V), Balapur R.R.Dist and bounded by: **NORTH :** plot No.12, **SOUTH:** plot No.14, **EAST:** 25'wide road, **WEST :** plot No.13 west Part.

SCHEDULE OF PROPERTY IV

All that the plot bearing plot No.6 west part , admeasuring **100.Sq. Yds.**, in Sy.No.873, situated at Nadergul (V), Balapur R.R.Dist and bounded by: **NORTH:** 25'wide road, **SOUTH:** plot.No.7, **EAST :** plot.No.6 East part, **WEST :** 20'wide road.

SCHEDULE OF PROPERTY V

All that the plot bearing plot No.6 East part , admeasuring **88.Sq.Yds** in Sy.No.873, situated at Nadergul (V), Balapur R.R.Dist and bounded by: **NORTH :** 25'wide road ,**SOUTH :** plot No.7 **EAST :** 40'wide road., **WEST :** Plot No.6 West Part

//BY ORDER OF THE COURT//
By
D.JAGADEESH GOUD
M.YUGANDER REDDY
Advocates
Badangpet (v),Balapur (m) R.R.Dist-058. Cell No. 7416500026

మహా పడిపూజలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ- నాగోల్

సికింద్రాబాద్ వారసిగూడలోని బౌద్ధ నగర్‌లో 34వ సారి అయ్యప్ప మాల ధరించిన జి రమేష్ గురు స్వామి, కన్నె స్వామి జి. ఆంజనేయస్వామి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్త హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సికింద్రాబాద్ జోన్ అధ్యక్షులు నర్సింగరావు గుప్తా, నారాయణ గుప్త, టీడీపీ లీడర్ వెంకటేష్, ప్రకాష్, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

శివాని మహిళా కళాశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురంలోని శివాని మహిళా కళాశాల రూపొందించిన 2024 క్యాలెండర్‌ను శనివారం ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ పి. రామ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ కళాశాల ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను రూపొందిస్తామని తెలిపారు. తమ కళాశాలలో చదివే విద్యార్థినులు క్యాంపస్ ప్లేస్మెంట్‌లోనే ఉద్యోగాలు సాధిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ వెదిరే సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్ అనిత పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజా మార్గం

- హైకోర్ట్ జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ సామ్ కోశాయ్



నవతెలంగాణ - చైతన్యపురి

రాజీ మార్గమే రాజా మార్గం అని హైకోర్ట్ జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సామ్ కోశాయ్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామ్ కోశాయ్ మాట్లాడుతూ.. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంట్లో సెటిల్ చేసుకోవడం ద్వారా తాము సివిల్ కేసులలో చెల్లించిన కోర్ట్ ఫీజ్ కూడా తిరిగి పొందొచ్చు అని చెప్పారు. ఆస్తి పరమైన, కుటుంబ సమస్యల కేసులను పరిష్కరించుకోవడానికి ఈ లోక్ అదాలత్ ఒక మంచి వేదిక అని అన్నారు. అనంతరం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు, బ్యాంకు రికవరీ, ప్రీలిటిగేషన్ కేసులు అన్ని కలిపి సుమారు 7,00,000 పైచిలుకు కేసులు పరిష్కరించబడ్డాయన్నారు. అలాగే అన్ని కేసులలో కలిపి 7,60,51,581 రూపాయల వరకు నష్ట పరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా, రంగారెడ్డి జిల్లా మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభి రామ రావు, ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, జిల్లా జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీలు, పాల్గొన్నారు.

'హయత్ నగర్ కోర్టులో 3570 కేసులు రాజీ'



నవతెలంగాణ-హయత్ నగర్

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా హయత్ నగర్ కోర్టులో శనివారం మొత్తం 3570కేసులు రాజీ అయ్యాయని 14వ అదనపు అదనపు జడ్జి సల్మా ఫాతిమా, ఏడవ అదనపు జడ్జి సంకేత్ మిత్రలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారు. అదే ఇద్దరు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు అని కక్షి దారులకు, ఫిర్యాదు దారులకు సూచించారు. కేసులు రాజీ కావడం వలన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్ జిల్లా జడ్జి వి. రవికుమార్, ఏపీపీ అరుణోదయ కుమారు, నూతన్, హయత్ నగర్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్ మెట్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, జలందర్ రెడ్డి, మన్మోహన్, బార్ ప్రెసిడెంట్ ఈ వేణుగోపాల్, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్స్ ప్రవీణ్ కుమార్, ఈశ్వర్ గౌడ్ శంకరయ్య, యాదయ్య సతీష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ - చైతన్యపురి

ఆంధ్రప్రదేశ్ నుండి గంజాయిని కొనుగోలు చేసి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..నాగార్జున సాగర్ హిల్ కాలనీకి చెందిన ఉదయ్ రెడ్డి.. దిల్‌సుఖ్‌నగర్‌లోని పీఎన్టీ కాలనీలో ఉంటూ నల్లకుంటలోని ఒక కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన యాదరి శివ శంకర్ స్థానిక మల్టీమీడియా కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకుంటున్నాడు. కొత్తపేటలోని హుడా కాంప్లెక్స్‌కు చెందిన చల్లపల్లి భార్గవ్, యల్లవర్తి లోకేష్, దారాబాబులతో కలిసి ఉదయ్ రెడ్డి, శివ శంకర్ వినియోగదారులుగా ఉంటూ నిరుపేదలకు గంజాయిని విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఓటీ మహేశ్వరం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ముగ్గురిని అరెస్టు చేశారు. మిగతా వారు పరారీలో ఉన్నాడు. వారి వద్ద నుండి రెండు కేజీల ఎండు గంజాయి, 400 గ్రాముల వదులు గంజాయి, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టులో లోక్ అదాలత్

నవతెలంగాణ-సిటీబ్యూరో



సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 3 అదనపు సీనియర్ సివిల్ జడ్జి కే స్వప్న రాణి పాల్గొనగా మొత్తం 84 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ మేరకు జడ్జి కే స్వప్న మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించి మొత్తం 84 కేసులు పరిష్కరించబడ్డాయి అని తెలియజేశారు. వివిధ కేసులలో ఉన్నటువంటి వారు లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని వారి వారి కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరిం చుకోవడానికి ఇదొక చక్కటి మార్గమన్నారు. కోర్టు సిబ్బందితోపాటు బ్యాంకులకు సంబంధించినటువంటి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో

బోణీ కొట్టిన బీఆర్ఎస్



- ఎత్తు గడలు వేయడంలో రాజకీయ లక్ష్యం నెరవేర్చుకున్న సుధీర్ రెడ్డి
- జాతీయ స్థాయిలో పేరు ఉన్నా మూడో స్థానానికి పరిమితమైన మధు యాష్కీ
- రాజకీయ ప్రత్యర్థితో చేతులు కలిపి రామ్ మోహన్ గౌడ్ బలి..!
- అధిష్టానం పట్టించుకోకపోవడంతో సామ రంగారెడ్డి ఓటమి..!

నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ తొలి సారి బోణి కొట్టింది. అప్పట్లో కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో అక్కడ పార్టీ బలపడిందని చెప్పవచ్చు. అందుకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచింది.



వాస్తవంగా సుధీర్ రెడ్డి ఓడిపోతారు అని అనుకున్నారు అందరూ.. వ్యక్తిగత వ్యతిరేకత, పార్టీ వ్యతిరేకత ఎల్బీనగర్‌లో ఉండే చైతన్యం అన్ని కలగలిపి ఓటమి ఖాయమని అనుకున్నారు. కానీ 5 సంవత్సరాలు కష్టపడ్డందున తను గెలిచాడు. కొన్ని వర్గాల వారిని అణచివేసిన రాజకీయ లక్ష్యం కోసం రామ్ గౌడ్ తో రాజీపడి గెలిచి వ్యక్తిగత రాజకీయ లక్ష్యం నెరవేర్చుకున్నాడు. **సుధీర్ రెడ్డి..**



మధు యాష్కీ గౌడ్..

అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు ఉన్నా వ్యక్తిగతంగా రాజకీయ పరిపక్వత లేదని విమర్శలు ఉన్నాయి. వ్యక్తిగత వ్యవహార శైలిలో క్యాడర్‌ను సమన్వయం చేసుకోవడం వంటి అంశాల్లో పోల్ మేనేజ్మెంట్ లేకపోవ డం, స్థానిక రాజకీయ నాయకుల, ఒక వర్గానికి రాజకీయ నాయకుల వ్యవహార శైలిపై అంచనలేకపోవడంతో బొక్క బోర్లాపడ్డారు. తనకున్న పేరు ప్రఖ్యాతలే తనను గెలిపిస్తాయని గాలిలో ఊగాడని, కనీసం సొంత సామాజిక వర్గానికి చెందిన రామ్ గౌడ్‌ను సైతం తన వైపు మల్చుకోలేకపోయాడని విమర్శలు వస్తున్నాయి.

సామ రంగారెడ్డి

మంత్రాలకు చింత కాయలు రాలనట్లే సేవలకు ఓట్లు రాలవని రాజకీయ పండితులు చెబుతుంటారు. 2009లో ప్రజారాజ్యంలో చేరి నిరంతరం సేవలు చేస్తూ తన వ్యక్తిగత ఆస్తిని కొవ్వొత్తిల కరిగించుకున్న సామ రంగారెడ్డికి రాజకీయ గ్లామర్ లేకపోవడంతో సేవకులు రాజకీయాల్లో పనికి రారని, కేవలం ఎత్తులు, జిత్తులు వేసే వారే రాజకీయాల్లో గెలుస్తారని తెలుస్తోంది. బీజేపీ ఆలస్యంగా టిక్కెట్ ప్రకటించడం, కొందరు కార్పొరేటర్లు మన స్ఫూర్తిగా పనిచేయకపోవడం, బీజేపీ అధిష్టానం పట్టించుకో కపోవడంతో బలిపీఠ మెక్కి నట్లు అయ్యాడు. 2018లో టీడీపీని కాపాడినపుడు, ఎల్బీనగర్‌లో బీజేపీకి ఏ మాత్రం హవా లేనప్పుడు అన్ని తానై పార్టీని లేపాడు. ఆరోజు టీడీపీ, ఈ రోజు బీజేపీ రాజకీయ కోణంలో సామ రంగారెడ్డిని బలి పశువును చేసిందని చెప్పవచ్చు.





రామ్ మోహన్ గౌడ్..

తన 10సంవత్సరాల రాజకీయ జీవితంలో రామ్ మోహన్ గౌడ్‌కు ఎదురు లేకపోయినప్పటికీ ఈ ఎన్నికల్లో తన శ్రేయాభిలాషులు, సహచరులు, అనుచరులు, మిత్రులు, బంధువులు ఎంత మొత్తుకున్నా వినకుండా లేటుగా కాంగ్రెస్‌లో చేరాడు. చేరిన వ్యక్తి అందులో ఉండకుండా మళ్ళీ బీఆర్ఎస్‌లో చేరి సుధీర్‌రెడ్డి గెలుపునకు సహకరించాడు. తప్పు మీద తప్పు చేశాడు. చిరకాల ప్రత్యర్థితో చేతులు కలిపి ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించి తాను బలై పోయాడు. ఆయన అనుచరులు నట్టేట మునిగారు. రాజకీయ జీవితాన్ని సర్వనాశనం చేసుకున్నాడు. ఇప్పట్లో బీఆర్ఎస్ మాత్రం పుంజుకునే పరిస్థితి కనుచూపు మేరలో కనిపించడం లేదు. రామ్‌గౌడ్ చేసిన తప్పిదం, అటు మధు యాష్కీ చేసిన పొరపాట్లు మొత్తానికి బీసీలు రాజకీయంగా నష్టపోయారని తెలుస్తోంది. అదే రామ్ గౌడ్.. మధు యాష్కీని గెలిపించి ఉంటే ఇద్దరికి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాజకీయంగా హెురు, జోరు కనిపించేది.

స్టీల్ బ్రిడ్జి నిర్మాణ అవకతవకలపై వినతి



నవతెలంగాణ- సంతోష్ నగర్

సైదాబాద్‌లోని ఎస్ఆర్‌డీపీ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ అవకతవకలపై దేవాలయ కమిటీ, స్థానిక నాయకులు శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 9 అంతస్తుల భవనంను కాపాడేందుకు బ్రిడ్జి ప్లాన్‌ను హనుమాన్ దేవాలయం మీదుగా మార్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సైదాబాద్ లో పర్యటించి, పూర్తి నివేదిక ఇవ్వాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజినీర్‌కు ఆదేశాలు జారీ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు సి. సతీష్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సహదేవ్ యాదవ్, న్యాయవాది వినయ్ కిషోర్, జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, శ్రీనాథ్, వెంకట్ రెడ్డి, అరవింద్, వినోద్, క్రాంతి పాల్గొన్నారు.

పేద ప్రజల గొంతుక 'నవతెలంగాణ'



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- మీర్‌పేట్

పేద ప్రజల గొంతుక నవతెలంగాణ దిన పత్రిక అని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నవతెలంగాణ- 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను ఎత్తిచూపుతూ, నిరంతరం ప్రజల పక్షాన వార్తలు ప్రచురిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జటావత్ శ్రీనివాస్ నాయక్, 4వ డివిజన్ ఇంచార్జి బాల్ రాజ్, 14వ డివిజన్ ఇంచార్జి తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, సాజిత్ పాల్గొన్నారు.

'విజ్ఞాన ప్రదర్శనతో నైపుణ్యత పెరుగుతుంది'

నవతెలంగాణ - హయత్‌నగర్



విజ్ఞాన ప్రదర్శనతో విద్యార్థుల్లో మానసిక నైపుణ్యత పెరుగుతుందని ప్రిన్సిపాల్ సుధా అన్నారు. విద్య విజ్ఞాన ప్రదర్శనను హయత్ నగర్‌లోని శాంతినికేతన్ ప్రైమరీ స్కూల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన లో 1వ తరగతి నుండి 6వ తరగతి పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని అన్నారు. మా పాఠశాలలో విద్యతో పాటు అన్ని సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో వైస్ ప్రిన్సిపాల్ లత, సంధ్య, ఇంచార్జిలు, సుకన్య, మాధవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ప్రజా పాలనతోనే సమస్యలు పరిష్కారం'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

ప్రజా పాలనతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 2వ, 14వ, 29వ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు జెనిగ పద్మ ఐలయ్య యాదవ్, భారతమ్మ, పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలకు శనివారం మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ సుమన్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, రాళ్ళ గూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏ.ఈ.రాజు, బడంగ్‌పేట్ మెడికల్ డిపార్ట్మెంట్ డాక్టర్ రజినీ, నర్సింగ్‌రావు, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్‌లోని లక్ష్మీ గణేష్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సెంటర్‌ను శనివారం చంపాపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధూల్ పేట్



పాతబస్తీ లలితా బాగ్ వార్డు -36లోని బయల్లాల్ నగర్ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని శనివారం టీమ్ లీడర్ కె.సందీప్ కుమార్. పర్యవేక్షించారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 30వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజా పాలన సెంటర్‌లో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్ బీమిడి స్వప్న జంగారెడ్డి, హెల్త్, మెడికల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ నర్సింగ్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



మండలంలోని తారమతిపేట, చిన్న రావిరాల, కవాడి పల్లి, లష్కర్ గూడ గ్రామాల్లో అభయ హస్తం కార్యక్రమంలో శనివారం తహసీల్దార్ రవీందర్ దత్తు, ఎంపీడీఓ మమత బాయి, జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, సర్పంచులు ఎసూరి పారిజాత శేఖర్, సూరకంటి వనజ, సుజాతలు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్ వార్డ్ ఆఫీస్‌లో ప్రజా పాలనలో భాగంగా ఏర్పాటు చేసిన సెంటర్‌ను శనివారం ఉపేందర్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాటి రమేష్ నేత, నగేష్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మీ, రేణుక, పాండు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



ప్రజా పాలనలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి శనివారం ప్రజలకు దరఖాస్తులను అందజేశారు.

నవతెలంగాణ- నాగోల్



ప్రజా పాలనలో భాగంగా మన్సూరాబాద్ నాగోలు డివిజన్‌లో ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడీ ప్రభాకర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, విటల్ రెడ్డి, రఘుపతి, శంకరయ్య, గిరి పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్లాలి



- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ - తుర్కయంజాల్

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. తుర్కయంజాల్ పట్టణంలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ హాల్లో చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి అధ్యక్షతన శనివారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. దీంట్లో సుమారు రూ.14కోట్ల పైచిలుకు నిధులతో పురపాలిక పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని లేఔట్‌లలోని పార్కు స్థలాలను స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా ఉపేక్షించేది లేదన్నారు. కోహెడలోని సర్వే నంబరు 167లోని మట్టిని తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమ్మగూడ సర్వే నంబర్ 212 సమగ్ర సర్వే చేయాలని తహసీల్దార్ రవీందర్ దత్తుకు సూచించారు. అనంతరం 58,59 జీఓ ప్రకారం దరఖాస్తు చేసుకున్నవారి పరిస్థితిని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. తర్వాత మున్సిపాలిటీకి నూతనంగా కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, కాకుమాను సునీల్, నక్క శివలింగంగౌడ్, నారని కవితాశేఖర్‌గౌడ్, మేతరి అనురాధ దర్శన్, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, తాళ్లపల్లి సంగీత మోహన్‌గుప్తా, సిద్దాల జ్యోతి జంగయ్య, రేవల్లె హరితాయాదగిరి, కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, కొండ్రు మల్లేష్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, డీఈ సత్యనారాయణ, ఏఈ మల్లికార్జున్ పాల్గొన్నారు.

అసామాన్య జీవితాలు

మానవి శీర్షిక ప్రారంభమైననాటి నుండి స్ఫూర్తిదాయ మహిళల జీవితాల గురించి తెలుసు కుంటూనే ఉన్నాం. నిత్యం బలమైన మహిళల చుట్టూ తిరగుతున్నాం. అసమానతలను అధిగమిస్తున్న వారి దమ్ము, ధైర్యం మనల్ని ఎంతో ప్రభావితం చేస్తూనే ఉంది. 2023 కూడా దీనికి భిన్నంగా లేదు. ఈ ఏడాది కూడా మన హృదయాలను తాకిన అగ్ర కథనాయికలు ఎందరో ఉన్నారు. అలాంటి వారిలో కొందరి గురించి ఈరోజు మళ్ళీ మరోసారి మననం చేసుకుందాం...



మరో కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తున్నాం అంటే పాత ఏడాది గురించి ఆత్మపరిశీలన చేసుకోవడం. మనం ఈ ఏడాదిలో కోల్పోయిన వాటిని రాబోయే ఏడాదిలో సాధించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకోవడం. అలాగే ఇది వేడుకల సమయం కూడా. మనం స్ఫూర్తి పొందాలంటే మానవత్వంతో కూడుకున్న కొన్ని జీవితాలు మన మనసుల్ని కదిలించాలి. ఎందుకంటే ఆ స్త్రీ చేస్తున్న పోరాటం, సాధించిన విజయం గురించి చదువుతుంటే అది మనదేనా అనే భావన తప్పక వస్తుంది. వారి ఎదుర్కొన్న సమస్యలు మనకు మన జీవితం పట్ల కొత్త ఆశను ఇస్తుంది.

పీడితుల గొంతుక...



ప్రముఖ ఆదివాసీ జర్నలిస్ట్ జసింతా కెర్కెట్టా... ఒరాన్ గిరిజనుల సంఘంలో రెండవ తరం గ్రాడ్యుయేట్. తన విద్య తన సమాజానికి, ప్రపంచానికి తిరుగులేని స్వరాన్ని అందించాలని భావిస్తుంది. జార్ఖండ్‌లోని ఒరాన్ ఆదివాసీ వర్గానికి చెందిన కెర్కెట్టా చిన్నతనంలోనే గిరిజనులపై జరుగుతున్న శారీరక హింసకు వ్యతిరేకంగా మాట్లాడడం మొదలుపెట్టింది. ఆమె మామ ఒక మహిళపై లైంగిక దాడి చేసి, హత్య చేసినట్లు తప్పుగా ఆరోపరణకు గురయ్యాడు. ఈ కేసులు తన అమ్మమ్మను కూడా జైలుకు పంపారు. ఈ ఘటన తర్వాత అట్టడుగు వర్గాలను కలవడానికి, వారి అనుభవాలను వినడానికి, రాష్ట్ర గిరిజన ఉద్యమ చరిత్రను అర్థం చేసుకోవడానికి ఆమె గత రెండు దశాబ్దాలుగా జార్ఖండ్ అంతటా ప్రయాణించారు. ఆమె జార్ఖండ్‌లోని గ్రామాలలోని గిరిజన యువతులతో సంభాషిస్తూ వారి సమస్యలు పరిష్కరిసర్తూ, వారి కలలను నిజం చేసుకునేందుకు ప్రోత్సహిస్తుంది.

స్పేస్ గైనకాలజిస్ట్



'స్పేస్ గైనకాలజిస్ట్' అని పిలువబడే డాక్టర్ వర్షా జైన్ మహిళా వ్యోమగాముల ఆరోగ్యంపై విస్తృత అధ్యయనం చేస్తుంది. ముఖ్యంగా మైక్రోగ్రావిటీలో రుతుక్రమ ప్రభావాలను పరిష్కరిండంలో కృషి చేస్తుంది. అంతరిక్షంలో ప్రయాణించే మహిళలు రుతుక్రమాన్ని వాయిదా వేసుకోవడానికి ఆరోగ్యకరమైన పరిష్కారాలను చూపుతుంది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో రెండు టాయిలెట్లు ఉన్నాయని, నీటి వ్యర్థాలను చాలాసార్లు రీసైకిల్ చేసి తాగునీరుగా ఉపయోగిస్తున్నారని ఆమె చెప్పారు. అయితే రక్తాన్ని ఘన పదార్థంగా పరిగణిస్తారు. అందువల్ల రక్తంతో కలిపిన నీటి వ్యర్థాలను డంప్ చేయడం, రీసైకిల్ చేయడం సాధ్యం కాదు. ఇంకా సున్నా గురుత్వాకర్షణ వాతావరణంలో నీరు ప్రవహించనందున మహిళా వ్యోమగాములు అంతరిక్షంలో స్నానం చేసే అవకాశం లేదు. స్పేస్‌వాక్ సమయంలో వారు తమ శానిటరీ ఉత్పత్తులను మార్చకుండా 8 నుండి 10 గంటల పాటు వారి పరికరాలను ధరించాలి. ఇలాంటి సమస్యలకు ఆమె పరిష్కారాలు చూపుతుంది.

కుట్టు పనితో...

1990లో సామాజిక కార్యకర్త బాబా ఆమ్టే మార్గ దర్శకత్వంలో నివేదిత బెనర్జీతో పాటు వారి స్నేహితుల బృందం కలిసి మధ్యప్రదేశ్ గ్రామీణ ప్రాంతంలో భారతదేశంలోని అతిపెద్ద అట్టడుగు కార్యక్రమాలలో ఒకటైన సమాజ్ ప్రగతి సహయోగ్ (ఎస్‌పీఎస్)ని ప్రారంభించారు. ఇదంతా మధ్యప్రదేశ్‌లోని దేవాస్ జిల్లాలోని బాగ్లీ తహసీల్‌లోని నీమ్‌ఖేడా అనే చిన్న గ్రామంలో ప్రారంభమైంది. బాగ్లీలో గిరిజన సంఘాలతో కలిసి పనిచేసే క్రమంలో స్థానిక పాలనలో మహిళలు కనిపించక పోవడం బెనర్జీ గమనించారు. కాలక్రమేణా మహిళలు ఈ బృందం సహకారంతో తమ గురించి ఆలోచించడం ప్రారంభించారు. 'వారు మా ఇళ్లకు వస్తారు. బెడ్‌షీట్లు, దిండు కవర్లు, కుషన్ కవర్లు, కుర్తాలు కుట్టడం మాకు నేర్పించారు' అని శుభ చెప్పారు. ఇలా వీరు జిల్లాలో వందలాది మంది మహిళలను సాధికారత వైపు నడిపించారు.



ఆరోగ్య సంరక్షణలో...

2004లో సునామీ అండమాన్ తీరాన్ని తాకింది. అప్పటికే శాంతి తెరెసా లక్రా అండమాన్‌లోని మారుమూల ప్రాంతమైన డుగోంగ్ క్రీక్‌లోని సబ్ సెంటర్‌లో నర్సుగా మూడు ఏండ్లుగా పని చేస్తున్నారు. ఈ ప్రాంతం భారతదేశంలోని పురాతన తెగలలో ఒకటైన ఒంగే నివాసంగా ఉంది. సునామీ సమయంలో ఒంగేల ఆరోగ్య సంరక్షణకు లక్రా తనను తాను అంకితం చేసుకున్నారు. మొదట్లో వారు బయటి వారి మద్దతును అంగీకరించేవారు కాదు. వారి వైద్య చరిత్ర, భాష కూడా ఆమెకు అడ్డంకిగా ఉండేది. అయినప్పటికి నిరంతరం కలుస్తూ వారితో స్నేహం చేసి, తమ కేంద్రంలోని వైద్య సదుపాయాలను పొందేలా వారిని ఒప్పించారు. కరోనా సమయంలో లక్రా తన బృందంతో కలిసి వివిధ గిరిజన ప్రాంతాలకు వెళ్ళారు. ఎత్తైన అలలను దాటుకుంటూ వెళ్ళిన వారు తిరిగి తమ శిబిరానికి వస్తారో లేదో తెలియదు. 2006 చివరిలో లక్రా పోర్ట్ బ్లెయిర్‌లోని జి.బి పంత్ ఆసుపత్రికి బదిలీ చేయబడ్డారు. అక్కడ పని చేస్తూనే గిరిజన, మారుమూల ప్రాంతాలలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా సేవలందిస్తుంది. ప్రస్తుతం 52 ఏండ్ల ఆమె జీవించి ఉన్నంత కాలం తన వైద్య సేవలను కొనసాగిస్తానంటుంది.



పొలం నుండి ఫ్యాషన్ వరకు



లడఖ్‌లోని సహకార సంస్థ అయిన 'లూమ్స్ ఆఫ్ లడఖ్' 16 గ్రామాలకు చెందిన 450 మందికి పైగా మహిళలు తమ పాష్మినాను ప్రపంచానికి పరి చయం చేసే అవకాశం కల్పించింది. 2015లో జి.ప్రసన్న అనే ఐఏఎస్ అధికారి లేహ్‌లో డిప్యూటీ కమిషనర్‌గా నియమించబడినపుడు ఇది ప్రారంభమైంది. చుమూర్ గ్రామానికి చెందిన మహిళల బృందాన్ని అతను కలుసుకున్నారు. 'లడఖ్ వంటి కష్టతరమైన భూ భాగంలో మహిళల నైపుణ్యాన్ని చూసి స్ఫూర్తితో కదిలిపోయాడు. ఇదే 150 మంది మహిళలతో ఈ ప్రాంతంలో ప్రాజెక్ట్ లక్సల్ అనే నైపుణ్య అభివృద్ధి కార్య క్రమాన్ని ప్రవేశపెట్టడానికి అతన్ని ప్రేరేపించింది. తన భార్య అభిలాష్ బహుగుణా ద్వారా వారి కోసం లూమ్స్ ఆఫ్ లడఖ్ అనే సంస్థను స్థాపించాడు. వారికి అల్లికలో శిక్షణ ఇచ్చారు. ప్రారంభించిన తొమ్మి దేండ్ల తర్వాత లూమ్స్ ఆఫ్ లడఖ్ తన ఫామ్-టు-ఫ్యాషన్ కలెక్టివ్‌లో భాగంగా 450 మంది మహిళలను కలిగి ఉంది. దీని ఉత్పత్తులు ముంబై, సిమ్లా, ఢిల్లీ, బెంగళూరులోని తాజ్ హోటల్లోనూ అందుబాటులో ఉన్నాయి.

తమ ప్రత్యేక స్పర్శతో...

పుట్టినప్పటి నుండి అంధులైన నూరున్నిస్సా, అయేషా బాను రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా పరీక్షించడంలో సహాయం చేయడానికి తమ స్పర్శ శక్తిని ఉపయోగిస్తున్నారు. యువతులు డిస్కవరింగ్ హ్యాండ్స్‌లో భాగంగా ఎనేబుల్ ఇండియా ద్వారా శిక్షణ పొందిన మెడికల్ టాక్టైల్ ఎగ్జామినర్లు (ఎంటీఈలు) వీరిద్దరు. ఈ కార్యక్రమాన్ని జర్మనీలో డాక్టర్ ఫ్రాంక్ హాఫ్‌మన్ ప్రారంభించారు. అంధులు, దృష్టి లోపం ఉన్న మహిళల ద్వారా ప్రారంభ రొమ్ము క్యాన్సర్ కణితులను గుర్తించడానికి ఇది రూపొందించబడింది. ఈ పద్ధతిలో ఎంటీఈలు తమ ప్రత్యేక స్పర్శ నైపుణ్యాలను ఉపయోగించి 0.3 మి.మీ కంటే తక్కువగా ఉండే రొమ్ము క్యాన్సర్/కణితిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తారు. ఎనేబుల్ ఇండియాకు చెందిన నూర్, ఆయేషా బెంగళూరు లోని సైటికేర్ క్యాన్సర్ హాస్పిటల్‌లో ఎంటీఈలుగా పనిచేస్తున్నారు. ఐదుగురు మహిళలతో కూడిన రెండవ బ్యాచ్ ప్రస్తుతం నగరంలోని సైటికేర్ అలాగే అపోలో ఆసుపత్రిలో ఇంటర్‌నింగ్‌లో ఉంది.



వయసు కేవలం ఓ సంఖ్య



ఎనభై తొమ్మిదేండ్ల వీరమ్మాళ్ పాటి (తమిళంలో అమ్మమ్మ) పంచా యతీ అధ్యక్షురాలిగా పని చేస్తుంది. ఆమె నాయకత్వం వహిస్తున్న మదు రైలోని అరిట్టపట్టి గ్రామాన్ని గత ఏడాది తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర మొదటి జీవవైవిధ్య వారసత్వ ప్రదే శంగా ఎంపిక చేసింది. తన మూ డేండ్ల పదవీ కాలంలో వీరమ్మాళ్ నాలుగు నీటి ట్యాంకులు, నీటి వనరులపై దాటడానికి వంతెనల నిర్మాణాన్ని ఏర్పాటు చేసింది. అలాగే జల్ జీవన్ మిషన్ కింద 300 ఇళ్లకు తాగునీటిని అందించడంలో సహాయం చేసింది. ప్రస్తుతం ఆమె అంగన్‌వాడీ పాఠశా లలో పని చేస్తోంది. వీధి దీపాలు అమర్చడం, పాడైపోయిన వాటిని బాగుచేయడం ఆమె నిత్య కృత్యం.

సేకరణ : సలీమ

మరణం తర్వాత గౌరవం

భువనేశ్వర్‌కు చెందిన మధుస్మిత ప్రస్టీ, స్మితా మొహంతి, స్వాగతికా రావు, స్నేహాంజలి సేథీలు కలిసి అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. మరణించిన తర్వాత వారిని గౌరవంగా సాగనంపుతున్నారు. గత ఏడాది చెన్నై-హౌరా కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌ల కింద వేలాది మంది నిర్జీవమైన మృతదేహాలు ఇప్పటికీ అనాథ శవాలుగా పడి ఉన్నాయి. రక్తపు మరకలు, తెగిన శరీరాలు, ఎడతెగని దు:ఖ వాతావరణాన్ని అది మిగిల్చింది. ఈ నలుగురు మహిళలు జూన్ 2న బహనాగా ట్రిపుల్ రైలు ప్రమాదం తర్వాత మృతదేహాలను రక్షించడం, ప్రాణాలతో బయటపడిన వారికి ప్రథమ చికిత్స అందించడం వంటి సహాయం చేసారు. మృతదేహాలను సాగనంపడం ఇప్పుడు వారి రోజువారీ పనిలో ఒక భాగం.



రాముడిని బీజేపీ అభ్యర్థిగా
ప్రకటించడమే మిగిలింది..

(మొదటిపేజి తరువాయి)

ఎద్దేవా చేశారు. శివసేన నేత శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌ను జీరో అనడంపై క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్‌ను తాను ఎప్పుడూ జీరో అనలేదని ఎంపీ చెప్పారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. కాంగ్రెస్ నుంచి సున్నా నుంచి ప్రారంభమవుతుందని నేను చెప్పానని.. కాంగ్రెస్ జీరో అని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఒక్క కాంగ్రెస్ ఎంపీ కూడా లేరని.. తమకు 18 మంది ఎంపీలు ఉన్నారన్నారు. ప్రస్తుతం మాకు ఆరుగురు ఎంపీలు మాత్రమే ఉన్నారన్నారు. మా కూటమి కాంగ్రెస్‌తో ఉందని.. మహా వికాస్ అఘాడి దాదాపు 40 సీట్లు గెలుస్తుందన్నారు.

అప్పు తెచ్చి కరెంటు ఇచ్చాం

(మొదటిపేజి తరువాయి)

వచ్చాకా అదే మాట చెప్తున్నారు. దేశంలోని విద్యుత్ సంస్థలు అన్నీ అప్పుల్లోనే ఉన్నాయి' అని అన్నారు. '2014లో విద్యుత్ రంగంలో కాంగ్రెస్‌ఱ మిగిల్చిన అప్పు రూ.22 వేల కోట్లు. అయినా 3 గంటలు కరెంటు ఇవ్వలేకపోయారు. అదే అప్పు ఇపుడు నాలుగు రెట్లు అయ్యింది. ఊరికే దాని గురించే మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు' అని విమర్శించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు సబ్ క్రిటికల్ టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడుతున్నారు. అలాంటి విద్యుత్ ప్రాజెక్టులు దేశంలో 30కి పైగా నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేని లోటును ప్రజలు అప్పుడే చర్చించుకుంటున్నారనీ, ప్రజా పాలన దరఖాస్తులో బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఇవ్వాలని ఎందుకు అడగ లేదని అని ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. మేడిగడ్డ పర్యటనకు వెళ్లిన మంత్రులు రౌడీల్లాగా మాట్లాడారనీ, అసెంబ్లీలో కూడా వారి తీరు అలాగే ఉందన్నారు. విద్యుత్ రంగాన్ని గొప్పగా తీర్చిదిద్దిన సీఎమ్‌డీ డీ ప్రభాకర్‌రావును అసెంబ్లీలో దుర్భాషలాడారనీ, సభలో లేని వ్యక్తిపై నిందలు వేయడం సరికాదన్నారు. మేం నిజాయితీగా ఉన్నాం కాబట్టే న్యాయ విచారణ కోరామని చెప్పారు. మంత్రులు అప్పుల గురించి మాట్లాడటం మానేసి, తమ శాఖలపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు.

ఆ వార్తలు అవాస్తవం

- రాజీనామాపై గవర్నర్ తమిళ్ సై
- అనురాధ టింబర్ డిపోను సందర్శించిన గవర్నర్

నవ తెలంగాణ-కంటోన్మెంట్

తాను గవర్నర్ పదవికి రాజీనామా చేసి తమిళనాడులోని తూత్తుకుడి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయబోతున్నట్టు వస్తున్న వదంతులలో నిజం లేదని గవర్నర్ తమిళ్ సై స్పష్టం చేశారు. తాను ఇక్కడే ఉంటానని.. ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్మిస్తున్న అయోధ్య రామాలయం కోసం హైదరాబాద్ బోయినపల్లిలోని అనురాధ టింబర్ డిపోలో తయారవుతున్న తలుపులను, శిల్పాలను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. తమిళనాడులోని తూత్తుకుడి ప్రజలు వరదలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిసి పరామర్శించి వచ్చానన్నారు. అంతే కానీ తాను ఎంపీగా పోటీ చేస్తానని ఎక్కడా చెప్పలేదని, ఈ విషయమై చర్చించడానికి తాను ఢిల్లీ వెళ్లలేదన్నారు. అధిష్టానం తనకు ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానన్నారు. ప్రస్తుతం తాను గవర్నర్‌గా పనిచేయడంలో సంతృప్తి ఉందన్నారు. తానెప్పుడూ ప్రజల్లో ఉంటానని తెలిపారు. అయోధ్య రామ మందిరం నిర్మాణంలో దేవతామూర్తి విగ్రహాలు, తలుపులు తయారు చేయడంలో అనురాధ టింబర్స్ ఒక గొప్ప భూమిక పోషించడం గర్వకారణమన్నారు. సాంప్రదాయాలను కళలను కాపాడేందుకు యాజమాన్యం చేస్తున్న కృషి అమోఘమైనదని కొనియాడారు. డిపో ప్రతినిధి చదలవాడ తిరుమలరావు, శరత్ మాట్లాడుతూ ఈ శిల్పాలు చెక్కటానికి పడిన కృషి, శ్రమ గురించి వివరించారు. మరో ప్రతినిధి కిరణ్ మాట్లాడుతూ దేశంలో అనేక టింబర్ డిపోలు ఉండగా ఆ అరుదైన అవకాశం తమకు రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.

హైదరాబాద్ 'షాన్' నుమాయిష్ షురూ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నుమాయిష్ సందడి వచ్చేసింది. జనవరి 1 నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 83వ అఖిల భారత పారిశ్రామిక (నుమాయిష్-2024) ప్రదర్శన ప్రారంభం కానున్నట్టు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. 83వసంతాల అఖిలభారత ఎగ్జిబిషన్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్నట్టు చెప్పారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని గాంధీ సెంటనరీ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎగ్జిబిషన్ కార్యదర్శి బి. హనుమంతరావు, ఉపాధ్యక్షులు వి. సత్యేందం, సంయుక్త కార్యదర్శి చంద్రజీత్ సింగ్, కోశాధికారి ఈ. రాజేందర్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌కు ఐకాన్‌గా నిలిచిన నుమాయిష్‌కు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వ్యాపారులు, సందర్శకులు పెద్దఎత్తున తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. దేశంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఒక వేదికగా నుమాయిష్ నిలిచిందన్నారు. పరిశ్రమలు ఉత్పత్తి చేసే ఉత్పత్తులను ప్రోత్సహించడానికి 1వ ఎగ్జిబిషన్ పబ్లిక్ గార్డెన్స్‌లో 1938లో పారిశ్రామిక ప్రదర్శనలను ప్రారంభించారని, ప్రతి సంవత్సరం మెరుగుపడుతూ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుం దన్నారు. ప్రస్తుత ప్రదర్శనలో సుమారు 2400స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, తొలిసారి శాఖాహారం రెస్టారెంట్‌ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రూ.40లు టికెట్ ధరగా నిర్ణయించారని, ఐదేండ్లలోపు చిన్నారులకు ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. 45 రోజులపాటు కొనసాగే నుమాయిష్‌లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెట్రో, ఆర్టీసీ బస్సులను అదనపు ట్రిప్‌లు నడిపించాలని సంబంధిత శాఖలకు సూచించామన్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోనే మెట్రోకు టికెట్ తీసుకునేలా ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నుమాయిష్ నుంచి వచ్చే ఆదాయంతో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న 20 విద్యా సంస్థలకు స్పాన్సర్ చేస్తున్నామని, దాంతో 2వేలకుపైగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ప్రతీ సంవత్సరం సుమారు 30,000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రతను కట్టుదిట్టం చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. అవసరమైతే మాస్క్‌లను ఉచితంగా అందిస్తామన్నారు. వృద్ధులు, నడవ లేని వారికి ఎగ్జిబిషన్ లోపల ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వాహనాలతో సందర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. నుమాయిష్ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నుమాయిష్ అడ్వైజర్ టివి గోపాలచారి, కన్వీనర్ జివి రంగారెడ్డి, పీఆర్వో రవి యాదవ్‌తోపాటు కమిటీ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

ప్రచారం పైనే మోజు !

(మొదటిపేజి తరువాయి)

కలిగిన విషయంగా మారిపోయింది. రైల్వే ప్రమాదాలు, వాటిలో ప్రాణనష్టం గురించి పెద్దగా ఆలోచించే వారే లేరు. ఈ ఏడాది జూన్ 2వ తేదీన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనగా రైల్వే స్టేషన్ సమీపంలో మూడు వేర్వేరు ట్రాక్‌లపై ప్రయాణిస్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, గూడ్సు రైలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ దుర్ఘటనలో ఎంతమంది చనిపోయిందీ ఇప్పటి వరకూ కచ్చితంగా ఎవరూ చెప్పలేదు. అయితే 300 మందికి మాత్రం తీవ్ర గాయాలయ్యాయి. గత సంవత్సరం జనవరి 13న పశ్చిమ బెంగాల్‌లోని అలీపూర్‌దార్ వద్ద బికనీర్-గౌహతి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో తొమ్మిది మంది చనిపోగా 36 మంది గాయపడ్డారు.

2017 ఆగస్ట్ 23న ఢిల్లీ వెళుతున్న కైఫియత్ ఎక్స్‌ప్రెస్ ఉత్తరప్రదేశ్‌లో పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో కనీసం 70 మంది గాయపడ్డారు. అదే సంవత్సరం ఆగస్ట్ 18న ముజఫర్‌నగర్‌లో పూరీ-హరిద్వార్ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 మందికి గాయాలయ్యాయి. 2016 నవంబర్ 20న కాన్పూర్ సమీపంలో ఇండోర్-పాట్నా ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. ఈ ఘోర ప్రమాదంలో కనీసం 150 మంది అశువులు బాసారు. సుమారు 200 మంది గాయపడ్డారు. ప్రభుత్వానికి ప్రచారాల మీద ఉన్న శ్రద్ధ ప్రమాదాల నివారణ మీద లేదు.

ప్రాధాన్యతలే వేరు

మరోవైపు రైల్వే భద్రత, ప్రయాణికులకు అవసరమైన స్లీపర్ బోగీలు, సీట్ల ఏర్పాటుకు కావాల్సిన నిధుల కేటాయింపునకు బడ్జెట్‌లో చోటే లేకుండా పోతోంది. దాని కంటే స్టేషన్లలో సెల్ఫీ బూత్‌ల ఏర్పాటుకే ప్రాధాన్యత లభిస్తోంది. వాస్తవానికి రైల్వేలో భద్రతా ప్రమాణాలు రానురానూ దిగజారిపోతున్నాయి. దానిని గురించి పట్టించుకునే నాథుడేడి? మరోవైపు నాన్-ఏసీ స్లీపర్ బోగీల సంఖ్యను బాగా తగ్గించి, సంపన్నుల ప్రయోజనాల కోసం ఏసీ బోగీలను పెంచుతున్నారు. ఫలితంగా పేద, మధ్యతరగతి ప్రజలు ప్రయాణించే బోగీలన్నీ కిటకిటలాడుతున్నాయి.

పీకల్లోతు నష్టాల్లో విద్యుత్ రంగం

- పర్యావరణాన్ని కాపాడుకుంటూ నాణ్యమైన విద్యుత్ అందిస్తాం
- ప్రణాళిక బద్ధంగా బీటీపీఎస్ ను నిర్వహిస్తాం...

నవతెలంగాణ-మణుగూరు

"గత ప్రభుత్వం విద్యుత్ శాఖను పీకల లోతు అప్పుల్లో నెట్టింది. అప్పుల్లో ఉన్న పవర్ సెక్టార్‌ను అధిగమించి ముందుకు పోతాం. భవిష్యత్తులో మెరుగైన సమాజం, విద్యుత్ అందించేందుకు ముందుకు సాగుతున్నాం' అనిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో పర్యావరణం కాపాడుతూ నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు ప్రభుత్వ కళాశాలకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. ఆయనకు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్‌కు కాన్వాయ్ ద్వారా చేరుకొని సందర్శించారు. పవర్ ప్లాంట్ మొత్తం పరిశీలించిన అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్లాంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం భట్టి విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులతో ముంచేసిందని ఆందోళన చేశారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి సమాజాన్ని అందించాలనే దానిపై ఆందోళనకరంగా, ఆశ్చర్యకరంగా కూడా ఉందన్నారు. పవర్‌పై అంకెలు, సంఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం జెన్కో తదితర సంస్థలు కలిపి 81,516 కోట్ల రూపాయలు విద్యుత్తు అప్పులు చేసిందన్నారు. ప్రభుత్వం నుండి డిస్కంకు రావాల్సిన రూ.28,802 కోట్లు బకాయి ఉందన్నారు. సింగరేణి సంస్థకు బకాయి రూ.19,431 కోట్ల రూపాయలు ఉందన్నారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేసినప్పటికీ అప్పులు ఎందుకు అయ్యాయని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో అన్ని ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్నారు. అందరితో చర్చించి మంచి సమాజం కోసం అభివృద్ధి కోసం ముందుకుసాగుతామన్నారు.

వేలకోట్ల అప్పుల నుండి బయట పడాలంటే భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను సబ్ క్రిటికల్‌తో 30 సంవత్సరాలపాటు దాని ఖర్చులు భరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి కృష్ణ భాస్కర్, పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్, మాజీ శాసనసభ్యులు పోడెం వీరయ్య డైరెక్టర్లు సచ్చిదానంద, లక్ష్మయ్య, వరుణ్, బీటీపీఎస్ సిఈ బిచ్చన్న, పిల్లి బాలరాజు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి 1050 బస్సులు

(మొదటిపేజి తరువాయి)

చెప్పారు. బస్సులు ఓవర్‌లోడ్ అవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వాటిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పురుష ప్రయాణికుల విషయంలో ప్రత్యేక ఏర్పాట్లకు సంబంధించి ఆలోచిస్తున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణకు పెద్దపీట వేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, సీసీఎస్ బకాయిలను వీలైనంత త్వరగా విడుదల చేస్తామన్నారు. ఆర్టీసీ సిబ్బంది, బస్సులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు.

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ త్వరలోనే అందుబాటులోకి రానున్న వెయ్యి బస్సుల్లో 500 హైదరాబాద్‌కు, మరో 500 బస్సులను జిల్లాలకు కేటాయించామన్నారు. గతంలో 69 శాతం ఉన్న ఓఆర్ ప్రస్తుతం 88 శాతం నమోదు అవుతోందని, కొన్ని డిపోలలో 100 శాతం వస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖేల్ రత్న, అర్జున అవార్డులు వెనక్కి...

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వంపై రెజ్లింగ్ క్రీడాకారులు తమ నిరసనను తీవ్రం చేశారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా నిరసన మరింత బలపడుతున్నది. నిరసనలో భాగంగా రెజ్లర్ వినేష్ ఫోగట్ ఖేల్ రత్న, అర్జున అవార్డులతో ప్రధానమంత్రి కార్యాలయానికి బయలుదేరిన రెజ్లర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు కర్తవ్య పథ్ వద్ద నిరసన తెలిపారు. కొద్ది రోజుల క్రితం ప్రధానికి రాసిన లేఖలో వినేష్ బ్రిజ్ భూషణ్‌పై చర్యను ప్రస్తావించారు. ఖేల్ రత్న అవార్డులను తిరిగి ఇచ్చేస్తానని కూడా లేఖలో రాశారు. ఈ లేఖపై ప్రధాని కార్యాలయం స్పందించకపోవడంతో రెజ్లర్లు తమ నిరసనను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించుకున్నారు.

హెూం మంత్రి అమిత్ షా, క్రీడా మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఇచ్చిన హామీలను ఉల్లంఘించి బ్రిజ్‌భూషణ్ అనుయాయుడు సంజయ్ కుమార్ సింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత రెజ్లర్ సాక్షి మాలిక్ తన రెజ్లింగ్‌కు రాజీనామా చేశారు. మీడియా ముందు కంటతడి పెట్టిన సాక్షి.. దేశం కోసం పోరాడుతున్నప్పుడు తాను వేసుకున్న నీలిరంగు బూట్లను టేబుల్‌పైకి లేపి ప్రకటన చేసింది. రెజ్లర్ల ఆందోళన నేపథ్యంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాను క్రీడా మంత్రిత్వ శాఖ రద్దు చేయాల్సి వచ్చింది. అప్పుడు కూడా బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకునేందుకు క్రీడా మంత్రిత్వ శాఖ సిద్ధంగా లేదు. ఆ తరువాత రెజ్లర్ బజరంగ్ పునియా పద్మశ్రీని, వీరేందర్ సింగ్ యాదవ్ పతకాన్ని తిరిగి ఇస్తారని ప్రకటించగా.. వినేష్ ఫోగట్ కూడా ఈ అవార్డును వెనక్కి ఇచ్చారు.

బడిలేని ఊరుండొద్దు

(మొదటిపేజి తరువాయి)

వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి ఉన్న మార్గాల గురించి పరిశీలించాలని ఆదేశించారు.

కొడంగల్ సహా 9 జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలు

రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యం గల ఉద్యోగాలను సాధించే విధంగా యూనివర్సిటీలుండాలని అన్నారు. వాటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘ కాల కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. ఈ విషయంలో గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న స్కిల్ యూనివర్సిటీలను అధ్యయనం చేయాలని కోరారు. కొడంగల్ నియోజకవర్గంతోపాటు మిగతా ఉమ్మడి తొమ్మిది జిలాల్లో కూడా స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకుగాను విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీని వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎస్‌ను ఆదేశించారు.

ఆరు గ్యారెంటీలకు భారీ స్పందన

- అధికారులు చెప్పినా అనేక అనుమానాలు, సందేహాలు
- ఆశలతో దరఖాస్తుదారుల బారులు
- మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు
- అవగాహన రాహిత్యంతో అవస్థలు
- అనుమానాలను నివృత్తి చేయడంలో సిబ్బంది విఫలం



నిర్దిష్టమైన మార్గదర్శకాలు లేక గందరగోళం

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'ప్రజా పాలన' పేరుతో ఎనిమిది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ప్రభుత్వం... అభయహస్తం కింద ఐదు గ్యారెంటీలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. భారీ ఆశలతో జనం కూడా దరఖాస్తు చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై మూడు రోజులైంది. దరఖాస్తు చేసుకోవడానికి అన్ని వర్గాల నుంచి భారీగానే స్పందన ఉంది. దరఖాస్తు చేసుకోవడానికి ముందు, ఇచ్చిన తర్వాత అందులో వివరాలను భర్తీ చేసే క్రమంలో సందేహాలు జనాన్ని వెంటాడుతున్నాయి. వాటిని ప్రభుత్వ సిబ్బంది సైతం నివృత్తి చేయలేకపోతున్నారు. ఉన్నతాధికారులు చెబుతున్నా అనుమానాలు జనం నుంచి పోవడం లేదు. ఒక్కో అధికారి ఒక్కొక్క తీరుగా సూచనలు చేస్తుండటంతో అయోమయానికి లోనవుతున్నారు. నిర్దిష్టంగా మార్గదర్శకాలు లేకపోవడం, పథకాల గురించి అవగాహన కల్పించకపోవడంతో దరఖాస్తుల్లోని అంశాలు సరికొత్త సందేహాలకు తావిచ్చినట్టయింది. కొత్త గ్యారెంటీలను అందుకోవడానికి దరఖాస్తు చేసుకుంటే గత ప్రభుత్వ హయాం నుంచి పొందుతున్న లబ్ది ఆగిపోతుందేమో... వివరాల ఆధారంగా అనర్హత వేటు పడుతుందేమో.. ఉన్న రేషన్, కార్డుకూ కోత పడుతుందేమో. ఇలాంటి భయాలు మొదలయ్యాయి. దరఖాస్తులో వివరాలను ఇవ్వడం ద్వారా ఈ గ్యారెంటీలకు రూపొందించే మార్గదర్శకాలతో ఇప్పటివరకూ అందిన ఫలాలు కూడా ఆగిపోతాయనేది వారి ఆందోళన. పైగా ఇప్పుడు లబ్ది పొందుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవాలా? లేదా? అనేది కూడా సందేహంగానే ఉంది.

తీరని సందేహాలు..

ఎవరు ఏ గ్యారెంటీ ఫలాలను అందుకోవాలనుకుంటున్నారో వారే దరఖాస్తు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చెప్పారు. ఏ గ్యారెంటీ ఎవరికి ఎంత అవసరమున్నది? వారికున్న అర్హతలేంటి? ఎంతమందికి రేషను కార్డుల్లేవు" ఇలాంటివన్నీ తెలుస్తాయని, ఆ తర్వాత ప్రభుత్వం ఒక అంచనాకు వస్తుందని, నిస్సహాయులకు సాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. కానీ సరైన ప్రచారం కల్పించకపోవడం, మార్గదర్శకాలు విడుదల కాకపోవడంతో ప్రజల అనుమానాలు సమాధానం లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి.

ఊరొక చోట ఉండేది మరో చోటైతే సమస్యే..!

చాలామంది గ్రామాలను వదిలి వేరొక చోట నివాసముంటున్నారు. అటువంటివారు ఎక్కడ అప్లై చేసుకోవాలో తెలియని అయోమయ స్థితి నెలకొంది. ఆధార్ కార్డుపై అడ్రస్ ఒకచోట, రేషన్ కార్డు మరొకచోట ఉంటే ఎక్కడ అప్లై చేసుకోవాలనేది కూడా సమస్యగా ఉంది. రేషన్ కార్డులు లేని వారు కొత్త రేషన్ కార్డు కోసం తెల్ల కాగితంపై దరఖాస్తు ఇస్తున్నారు. అయితే ఇవి ఏ మేరకు పరిగణలోకి తీసుకుంటారనే అనుమానం కూడా ఉంది. దరఖాస్తులను ఎలా పరిశీలిస్తారని, లబ్దిదారులను ఎలా గుర్తిస్తారు. తప్పులతడకలతో పేర్లు ముద్రిస్తే వాటిని ఎలా కరెక్షన్ చేసుకోవాలి, ఎకౌంట్ నెంబర్ ఎప్పుడు తీసుకుంటారు.. ఇలా అనేక సందేహాలు ఉన్నాయి. కౌలు రైతులు, రైతు కూలీల విషయంలోనూ అనుమానాలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యుల వివరాల్లో గతంలోని రేషను కార్డులో ఉమ్మడి కుటుంబంగా ఉన్నా ఇప్పుడు వేరే కుటుంబంగా ఉంటే పొందుపరిచేది ఎలా? అనే సందేహాలున్నాయి. పాతరేషను కార్డులో ఒకే కుటుంబంగా ఉన్నా ఇప్పుడు ఉపాధి కోసం వేరే ప్రాంతానికి వెళ్లి ఆధార్ కార్డు అక్కడి అడ్రస్ ఉంటే గ్యారెంటీల ఫలాలు పొందడానికి అర్హత ఉంటుందా? అనే సందేహాలున్నాయి. ధరణిలో భూముల వివరాలు తప్పుగా పడిన రైతులు రైతు భరోసా కు ఎలా అప్లై చేసుకోవాలనే విషయంలోనూ సందేహాలు ఉన్నాయి. పాతరేషన్ కార్డు ప్రకారం కుటుంబ పెద్ద చనిపోతే సభ్యులుగా ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చా? విడాకులు తీసుకుని దూరంగా ఉంటున్న భార్యాభర్తలకు గతంలో రేషన్‌కార్డు ఉంటే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలా?.. పాత కార్డును మార్పు చేసుకునే వీలుంటుందా?.. కుటుంబ పెద్ద పేరుతోనే విద్యుత్ కనెక్షన్, గ్యాస్ కనెక్షన్ ఉన్నట్లయితే 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ. 500 సిలిండర్ సబ్సిడీ వర్తిస్తుందా? కనెక్షన్లలో మార్పులు చేసేంతవరకూ లబ్ది అందుతుందా? లేదా? కార్డులో అప్పట్లో అవివాహితులుగా ఉండి ఇప్పుడు పెండ్లి చేసుకున్నట్లయితే భార్య/భర్త పేరు చేరకపోతే వారి వివరాలను ఇప్పుడు దరఖాస్తులో ప్రస్తావించవచ్చా? తదితర సందేహాలు దరఖాస్తుదారులను వెంటాడుతున్నాయి. ఆధార్ కార్డులోని అడ్రస్ ప్రకారం దరఖాస్తును ఆ చిరునామా ఉన్న ప్రాంతంలో సమర్పించాల్సి ఉంటుందా? లేక రేషన్ కార్డులోని అడ్రస్ ప్రకారం అందజేయాలా? ఆధార్, రేషను కార్డుల అడ్రస్లు వేర్వేరుగా ఉంటే ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి?... రెండు చోట్లా చేసుకోవాలా?..తదితర సందేహాలు ఉన్నాయి.

మీ సేవల వద్ద పడిగాపులు...

ఆధార్ కార్డుపై అడ్రస్ చేంజ్ చేయించుకోవడం కోసం పలువురు మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొందరు దరఖాస్తులు, ఈకేవైసీ కోసం బారులు తీరుతున్నారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో మీసేవ కేంద్రం వద్ద, నగరంలోని పలు మీ సేవ సెంటర్ల వద్ద ఇలాంటి దశ్యాలే కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఆధార్ లో తెలంగాణ బదులు ఆంధ్రప్రదేశ్ ఉండటంతో పలువురు ఆరు గ్యారెంటీలు వర్తించవేమోనని ఆందోళనతో మార్పిడి కోసం తంటాలు పడుతున్నారు.

ప్రాథమిక స్థాయి పరిశీలన చేసి ప్రజల నుంచి వివరాలను తీసుకోవడానికే సిబ్బందికి సమయం సరిపోవడం లేదు.

మరోవైపు ప్రజలు ప్రస్తావించే సందేహాలకు వారి దగ్గర కూడా సమాధానాలు లేవు. నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందని కారణంగా వాటిని వివరించడం కూడా ఆఫీసర్లకు శక్తికి మించిన పనిగా మారింది.

అనుమానాల నివృత్తికి హెల్ప్ డెస్క్ లు

దరఖాస్తులపై అనుమానాల నివృత్తికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశాం. ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఉన్నది ఉన్నట్టుగా అప్లై చేయొచ్చు. ఒకవేళ రేషన్ కార్డు లేని వారు పాత రేషన్ కార్డు నెంబర్ ఆధారంగా దరఖాస్తు చేయొచ్చు. తల్లిదండ్రులకు రేషన్ కార్డు ఉండి... పెండ్లయిన పిల్లలకు రేషన్ కార్డు లేనట్టయితే తల్లిదండ్రుల రేషన్ కార్డు నెంబర్ ఆధారంగా కొత్త రేషన్ కార్డు కోసం అప్లై చేసుకోవచ్చు. రేషన్ కార్డు తో నిమిత్తం లేకుండానే ఆరు గ్యారంటీల అమలు ఉంటుంది. ఇప్పటికే పింఛన్ పొందుతున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. కౌలు రైతులు, రైతు కూలీలు అప్లికేషన్ ఫామ్ లో నిర్దిష్టమైన చోట తమ వివరాలను పొందుపరచాలి. రైతుబంధు వస్తున్నా రైతు భరోసా కోసం తగిన వివరాలను దరఖాస్తులో పేర్కొనాలి. దరఖాస్తు ఫారాన్ని నింప లేని వారి కోసం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ లు కూడా అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరూ విధిగా రశీదు పొందాలి.

వీపీ గౌతమ్, ఖమ్మం జిల్లా కలెక్టర్


నిషిక అగర్వాల్ పతక జోరు



హైదరాబాద్ : తెలంగాణ యువ జిమ్నాస్ట్ నిషిక అగర్వాల్ నేషనల్స్‌లో పతక వేట సాగించింది. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో జరిగిన జాతీయ జూనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్స్‌లో నిషిక అగర్వాల్ మూడు స్వర్ణాలు, ఓ రజతం, ఓ కాంస్య పతకం సాధించింది. ఆల్‌రౌండ్, టేబుల్ వాల్ట్, అన్‌ఈవెన్ బార్‌లో పసిడి పట్టగా.. ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో సిల్వర్, బ్యాలెన్సింగ్ బీమ్ విభాగంలో బ్రాంజ్ మెడల్ అందుకుంది. నిషిక అగర్వాల్‌ను తను చదువుతున్న ది గాడియం స్కూల్ యాజమాన్యం, ఆమె కోచ్ మనోజ్ రానా అభినందించారు.

ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ

- ప్రపంచ అధునాతన క్రికెట్ గ్రౌండ్లపై అధ్యయనం
- ఈడెన్ గార్డెన్స్‌ను పరిశీలించిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్



కోల్‌కతా: రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్)ను ప్రపంచ మేటి క్రికెట్ మైదానాల్లో ఒకటిగా ఆధునీకరిస్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు అన్నారు. ఉప్పల్ స్టేడియాన్నీ నవీకరించే ముందు ప్రపంచంలోని అధునాతన క్రికెట్ మైదానాలను పరిశీలించి, క్షుణ్ణంగా అధ్యయనం చేస్తామన్నారు. ఇందులో భాగంగా శనివారం కోల్‌కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ స్టేడియంను జగన్ మోహన్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (సీఏబీ) అధ్యక్షుడు స్నేహాశిష్ గంగూలీతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ మధ్య కాలంలో స్టేడియం అభివృద్ధికి తీసుకున్న చర్యలను జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైదానం మొత్తం అక్కడున్న సిబ్బందితో కలిసి పరిశీలించారు. వర్షాల సమయంలో తడిసిన పిచ్, అవుట్ ఫీల్డ్‌ను ఎలా వేగంగా ఆరబెడతారు, ఇందుకోసం ఎలాంటి యంత్రాలు ఉపయోగిస్తున్నారు, ఫ్లడ్ లైట్ల పనితీరు, సీటింగ్ సామర్థ్యం పెంపు వంటి విషయాలను అక్కడి సిబ్బందిని అడిగి సావధానంగా జగన్ మోహన్‌రావు తెలుసుకున్నారు. భవిష్యత్‌లో పలు అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ఆతిథ్యమివనున్న నేపథ్యంలో క్రికెటర్లు, మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చే అభిమానులకు మంచి అనుభూతి కల్గించేందుకు ఈ అధ్యయనం ఉపయోగపడుతుందని జగన్ మోహన్‌రావు చెప్పారు.

నీల్ బ్రాండ్‌కు సఫారీ సారథ్యం

- అన్‌క్యాప్డ్ ప్లేయర్‌కు కెప్టెన్సీ



జొహనెస్‌బర్గ్ : గ్లోబల్ టీ20 లీగ్‌ల ప్రభావం అంతర్జాతీయ క్రికెట్‌పై చూపిస్తోంది. కరీబియన్ క్రికెట్‌ను ఇప్పటికే మింగేసిన గ్లోబల్ టీ20 లీగ్‌లు.. తాజాగా దక్షిణాఫ్రికా క్రికెట్‌ను దెబ్బతీసేందుకు రంగం సిద్ధం సిద్ధమైంది!. జనవరి రెండో వారంలో ఎస్‌ఏ20 లీగ్ ఆరంభం కానుండగా అదే సమయంలో సఫారీ జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. దీంతో అన్‌క్యాప్డ్ ఆటగాళ్లను కివీస్ టూర్‌కు పంపుతున్నారు. అంతర్జాతీయ అరంగ్రేటం కూడా చేయని నీల్ బ్రాండ్‌కు కెప్టెన్సీ అవకాశం కల్పించారు. ప్రథమ ప్రాధాన్య జట్టు పూర్తిగా న్యూజిలాండ్ పర్యటనకు దూరమవగా.. ద్వితీయ, తృతీయ శ్రేణి జట్టును ఎంపిక చేశారు. పేస్ విభాగంలో కీలక బౌలర్లు అందరూ ఎస్‌ఏ20 లీగ్‌లో ఆడనున్నారు. ఎడెన్ మార్క్‌రామ్, తెంబ బవుమా, స్టబ్స్, వెర్రైనె, మార్కో జాన్సెన్, జెరాల్డ్ కొయేట్జి, బర్గర్, ముల్డర్, కగిసో రబాడ, లుంగిసాని ఎంగిడి, కేశవ్ మహరాజ్‌లు టీ20 లీగ్‌లో ఆడనున్నారు. జనవరి 10 నుంచి ఎస్‌ఏ20 ఆరంభం కానుండగా.. ఫిబ్రవరి 4 నుంచి ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో భాగంగా న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తొలి టెస్టు ఆరంభం కానుంది.

దక్షిణాఫ్రికా టెస్టు జట్టు: నీల్ బ్రాండ్ (కెప్టెన్), డెవిడ్ బెడింగ్‌హామ్, రువాన్ డీ, క్లైడ్ ఫోర్టిన్, హమ్జా, మొరేకి, మిహలాయ్, ఒలీవర్, డేన్ పీటర్సన్, కీగన్ పీటర్సన్, డేన్ పీట్, రేనార్డ్, షాన్ వాన్ బర్గ్, జాండో.

శార్దూల్ ఠాకూర్‌కు గాయం

- నెట్స్‌లో భుజానికి గాయం



సెంచూరియన్ : భారత పేస్ ఆల్‌రౌండర్ శార్దుల్ ఠాకూర్ గాయానికి గురయ్యాడు. శనివారం సెంచూరియన్‌లో నెట్స్‌లో సాధన చేస్తుండగా.. ఠాకూర్ భుజం గాయానికి గురయ్యాడు. భారత్, దక్షిణాఫ్రికా తొలి టెస్టు మూడు రోజుల్లోనే ముగియగా.. చివరి రోజు భారత క్రికెటర్లు సెంచూరియన్ ప్రధాన గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేశారు. అందరి కంటే ముందుగా నెట్స్‌లోకి వచ్చిన శార్దుల్ ఠాకూర్ 15 నిమిషాల పాటు బ్యాటింగ్ సాధన చేశాడు. సహాయక సిబ్బంది ఒకరు ఠాకూర్‌కు బంతులు (త్రోడౌన్ స్పెషలిస్ట్) సంధించారు. ఓ లెంగ్త్ బంతి శార్దుల్ ఎడమ భుజానికి బలంగా తగిలింది. బంతి భుజానికి తాకగానే శార్దుల్ ఠాకూర్ నొప్పితో విలవిల్లాడాడు. శార్దుల్ ఠాకూర్‌కు స్కానింగ్ చేయించాల్సి ఉంది. వైద్య నివేదికల అనంతరం గాయం తీవ్రతపై ఓ స్పష్టత రానుంది. ప్రస్తుతానికి శార్దుల్ న్యూఇయర్ టెస్టు మ్యాచ్‌కు అందుబాటులోనే ఉన్నాడని జట్టు మేనేజ్‌మెంట్ తెలిపింది.

నవచిత్రం

కల్కి.. ఓ ప్రత్యేక ప్రపంచంలో జరిగే కథ



నాగ్ అశ్విన్

'ప్రభాస్ 'కల్కి' కోసం కొత్త వరల్డ్‌ని బిల్డ్ చేశాం. ఇండియా ఫ్యూచర్ సిటీలు ఎలా ఉంటాయో ఈ సినిమాలో చూస్తారు. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె ఫ్యాన్స్, ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేసేలా 'కల్కి' ఉంటుంది' అని డైరెక్టర్ నాగ్ అశ్విన్ చెప్పారు.

ప్రభాస్, నాగ్ అశ్విన్, వైజయంతి మూవీస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మైథాలజీ ఇన్స్పైర్డ్ ఫ్యుచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ గ్లోబల్ ఫిల్మ్ 'కల్కి 2898 ఎడి'. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వినీదత్ నిర్మిస్తున్నారు. తాజాగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఐఐటీ బాంబేలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. టెక్ ఫెస్ట్-23లో 'కల్కి' ప్రత్యేక కంటెంట్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు.

"కల్కి' చాలా డిఫరెంట్ ఫిల్మ్. ఒక ప్రత్యేక ప్రపంచంలో జరిగే కథ. ఇందులో ఇండియా ఫ్యూచర్ సిటీలు ఎలా ఉండబోతున్నాయో ప్రేక్షకులు చూస్తారు. ఈ సినిమా కోసం ప్రతి అంశంపై లోతుగా అలోచించి, స్క్రాచ్ నుంచి అన్ని కొత్తగా డిజైన్ చేసి ఒక న్యూ వరల్డ్‌ని బిల్డ్ చేశాం. ప్రేక్షకులకు అది తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను. ఇందులో వాడే టెక్నాలజీ, ఆయుధాలు, ట్రోప్స్, కాస్ట్యూమ్స్ ప్రతీదీ భారతీయ మూలంతో ముడిపడి అది భవిష్యత్‌లో ఎలా మార్పు చెందే అవకాశం ఉందనే అంశంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డిజైన్ చేశాం. ఇందులో ఫ్యూచర్ ప్రభాస్‌ని చూస్తారు. కల్కి ట్రైలర్ విడుదల 93రోజుల తర్వాత ఉండొచ్చు అని నాగ్ అశ్విన్ అన్నారు.

డెవిల్ నాకూ స్పెషలే..



ఎల్నాజ్ నొరౌజీ

'సేక్రెడ్ గేమ్స్'లో నటించి మంచి పేరు తెచ్చుకున్న నటి ఎల్నాజ్ నొరౌజీ. 'కాందహార్' చిత్రంతో హాలీవుడ్‌లో తెరగేంట్రం చేసి, పాపులర్ గెరార్డ్ బట్లర్‌తో స్క్రీన్‌ను షేర్ చేసుకుంది. తాజాగా కళ్యాణ్ రామ్ 'డెవిల్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ సినిమా సూపర్ హిట్ టాక్‌తో బ్లాక్ బస్టర్ దిశగా పయనిస్తోంది.

ఈ సందర్భంగా హీరోయిన్ ఎల్నాజ్ నొరౌజీ మాట్లాడుతూ, 'ఇరాన్‌లో పుట్టి, జర్మనీలో పెరిగిన భారతీయ సినిమాల్లో నటించడం ఆనందంగా ఉంది. 'డెవిల్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయినందుకు చాలా గర్వంగా ఉంది. ఈ సినిమాలో ఓ పాట ద్వారా స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చాను. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో నా లుక్ చాలా స్పెషల్. నేను ఇంతక ముందు అలా ఎప్పుడు కనిపించలేదు. నాకు కూడా ఈ సినిమా ప్రత్యేకమే. నేను సినిమాలతో పాటు వెబ్ షోలు చేశాను. అలాగే పాడతాను కూడా. నేను పాడిన 2 పాటలు రిలీజ్ అయ్యాయి. 3వ పాట కూడా త్వరలో వస్తోంది. ప్రస్తుతం-నవాజుద్దీన్ సిద్దిఖీతో 'సంగీన్', 'రాణీతి' అనే మూవీ జియో సినిమాలో విడుదలయ్యే సిరీస్‌లో నటిస్తున్నాను. నేను చేస్తున్న పాట 'హోహ్' కూడా అదే ప్లాట్‌ఫార్మ్‌లో రిలీజ్ అవుతుంది' అని తెలిపింది.

భిన్న కంటెంట్ సినిమా



దేవ్, ప్రియ చౌహాన్, సరిత ప్రధాన పాత్రలలో 'ప్రేమ పిపాసి' ఫేమ్ మురళి రామస్వామి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'దీనమ్మ జీవితం'. వై.మురళి కృష్ణ, వై.వెంకటలక్ష్మీ, డి.దివ్య సంతోషి, బి సోనియా నిర్మించారు.

జనవరి 5న ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ట్రైలర్‌ని లాంచ్ చేసింది.

దర్శకుడు మురళి రామస్వామి మాట్లాడుతూ,'సందీప్ రెడ్డి వంగా 'యానిమల్' చిత్రం లాంటి రా ఫ్యామిలీ సినిమా 'దీనమ్మ జీవితం'. చాలా డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న చిత్రమిది. మలయాళం, తమిళ పరిశ్రమలే కాదు తెలుగులోనూ కంటెంట్‌తో సినిమా చెప్పగలరని నిరూపించే చిత్రం' అని తెలిపారు. 'ఈ సినిమా మా అందరికీ మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. చాలా మంచి కంటెంట్‌తో వస్తున్న చిత్రమిది. ఖచ్చితంగా పెద్ద విజయాన్ని అందుకుంటుదనే నమ్మకం ఉంది' అని దేవ్ చెప్పారు. సమాజంలో జరిగే కథ అని నాయిక ప్రియ చౌహాన్ అన్నారు.



మధ్య తరగతి జీవితాలకు ప్రతిబింబం

శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రలలో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరీస్ '90". 'ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' అనేది ట్యాగ్ లైన్. ఎంఎన్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజశేఖర్ మేడారం నిర్మించారు. నవీన్ మేడారం సమర్పిస్తున్నారు. శనివారం మేకర్స్ ట్రైలర్‌ని గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. హీరో శివాజీ మాట్లాడుతూ, 'ఇదొక ఎక్స్‌ట్రార్డినరీ వెబ్ సిరీస్. దర్శకుడు ఆదిత్య చాలా అద్భుతంగా తీశారు. నిర్మాత నవీన్ చాలా విజన్ ఉన్న టెక్నీషియన్. వాసుకి చాలా ప్రతిభ ఉన్న నటి. జనవరి 5 నుంచి ఈటీవిన్‌లో ఇది స్ట్రీమింగ్ అవుతుంది' అని తెలిపారు.

'ఇదొక మంచి వెబ్‌సిరీస్. ఇందులో ఓ మంచి పాత్ర పోషించాను. ఇలాంటి సిరీస్‌లో నటించే అవకాశం ఇచ్చిన దర్శక,నిర్మాతలకు కృతజ్ఞతలు' అని వాసుకి చెప్పారు. దర్శకుడు ఆదిత్య హాసన్ మాట్లాడుతూ,'రాజశేఖర్, నవీన్ మేడారం ఇద్దరూ బాగా సపోర్ట్ చేశారు. అద్భుతమైన నటీనటులు, సాంకేతిక నిపుణులు పని చేసిన సిరీస్ ఇది. అందమైన కథతో రూపొందిన ఈ సిరీస్ తప్పకుండా అందర్నీ మెప్పిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

2023.. నా కెరీర్‌కి టర్నింగ్ ఇయర్



శ్రీతేజ్

'వంగవీటి, కథానాయకుడు, మహానాయకుడు, లక్ష్మీస్ ఎన్టీఆర్, అక్షర, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, ధమాకా, పరంపర, 9 అవర్స్, మంగళవారం' తదితర చిత్రాలతో, విభిన్న పాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీతేజ్. ప్రస్తుతం పలు చిత్రాలలో నటిస్తున్నారు. అందులో పుష్ప2 కూడా ఉండటం విశేషం.

తాజాగా తన కెరీర్ గురించి మీడియాతో మాట్లాడుతూ, "మంగళవారం' ఘన విజయం సాధించి నేను చేసిన గురజ పాత్రకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ పాత్ర గురించి విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీలయ్యాను. మరో కొత్త పాత్రను చేసే అవకాశం దొరికింది అని హ్యాపీగా ఫీలయ్యాను. సినిమా సూపర్‌హిట్ కావడంతో ఆ సంతోషం డబుల్ అయ్యింది. ఈ పాత్ర ఇచ్చిన దర్శక,నిర్మాతలు అజయ్ భూపతి, సురేష్, స్వాతికి, రవితేజ 'రావణాసుర'లో దేవరాజ్ వంటి మంచి రోల్ ఇచ్చిన సుధీర్‌వర్మ, నిర్మాత అభిషేక్‌కి, బాగా సపోర్ట్ చేసిన రవితేజకి, 'దళారి'లో నటించే ఛాన్స్ ఇచ్చిన నిర్మాత వెంకట్. దర్శకులు గోపాల్‌కి థ్యాంక్స్. 2023 నాకు చాలా సంతోషాల్ని ఇచ్చింది. 2024లో హీరోగా నేను నటిస్తున్న 'బహిష్కరణ' వెబ్‌సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కాబోతుంది. అలాగే మరో చిత్రం 'ర్యాంబో' కూడా రెడీ అవుతోంది' అని చెప్పారు.

ఘనంగా వి.బి.ఎంటర్‌టైన్‌మెంట్స్ అవార్డులు



వి.బి.ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు 2023 వేడుక ఆద్యంతం అద్భుతంగా జరిగింది.

ఈ వేడుకలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, 'నటుడిగా మురళీమోహన్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉంది. సినీ యాక్టర్‌గా, రాజకీయ నాయకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు' అని చెప్పారు. 'నా 50 సంవత్సరాల నట జీవితాన్ని పురస్కరించుకుని 'నటసింహ చక్రవర్తి' బిరుదునివ్వడం చాలా ఆనందాన్ని కలిగిస్తోంది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుంచి నంది అవార్డులకున్న విశిష్టత మనకు తెలుసు. కానీ తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయిన తర్వాత ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డుల గురించి పట్టించుకోవడమే మానేశారు. ఇన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న అవార్డులను ఇవ్వడంతోపాటు ఇకనుంచి ప్రతి సంవత్సరం అవార్డ్స్ ఫంక్షన్ ఘనంగా జరిగేలా ఈ ప్రభుత్వం చూడాలని కోరుకుంటున్నాను' అని మురళీమోహన్ చెప్పారు.

వి బి ఎంటర్టైన్మెంట్స్ అధినేత విష్ణు బొప్పన మాట్లాడుతూ, 'ఈసారి వికలాంగులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులు మీదుగా చెక్కులు అందజేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సంవత్సరంతో పదో వార్షికోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నాం' అని అన్నారు.

అవార్డుల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి మా గవర్నమెంట్ కచ్చితంగా ఇస్తుంది. తెలుగు రాష్ట్రాలు వేరైనా తెలుగు వాళ్ళు అందరం ఒకటే. గత కొన్ని సంవత్సరాలుగా ఇవ్వాల్సి ఉన్న అవార్డులు అన్నింటినీ కూడా కచ్చితంగా ఇస్తాం.

\- సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వినోదం + సందేశం



సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా పరిచయమవుతున్న సినిమా 'సర్కారు నౌకరి'. భావన హీరోయిన్. ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా న్యూఇయర్ సందర్భంగా జనవరి 1న థియేటర్స్‌లో విడుదలవుతోంది.

ఈ నేపథ్యంలో సినిమాను శనివారం పాత్రికేయుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శించారు. దర్శకుడు గంగనమోని శేఖర్ మాట్లాడుతూ, 'కంటెంట్ ఓరియెంటెడ్‌గా సాగే సినిమా. యదార్థ ఘటనల స్ఫూర్తితో 90వ దశకం నేపథ్యంలో ఈ మూవీని రూపొందించాను. సందేశం, వినోదం రెండు కలిసి సినిమా ఇది. అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అని అన్నారు.

'ఈ మూవీ మా కెరీర్‌కు ఫస్ట్ స్టెప్. కొత్త ఏడాదిలో మొదటి రోజున మీ ముందుకు వస్తోంది. ఈ మొదటి అడుగులోనే ప్రేక్షకులు విజయాన్ని అందించి బ్లెస్ చేస్తారని ఆశిస్తున్నాం. ఇందులో ప్రభుత్వ ఉద్యోగి పాత్రలో కనిపిస్తాను. సొసైటీకి మంచి చేయాలనే తాపత్రయం ఒకవైపు, కుటుంబం, స్నేహితుల నుంచి ఎదుర్కొనే సంఘర్షణ మరోవైపు నా క్యారెక్టర్‌కు అన్ని ఎమోషన్స్ తీసుకొస్తాయి' అని హీరో ఆకాష్ చెప్పారు. హీరోయిన్ భావన మాట్లాడుతూ,'మనసును తాకే ఎమోషన్, ఎంటర్‌టైన్ మెంట్ కథలో ఉన్నాయి' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.